ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY



తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను

సీనియర్లకు ప్రాధాన్యం — కొత్తవారికీ మీడియా అవకాశం

సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

గురువారం, 12 నవంబర్ 2026 | Thursday 12 November 2026 | హైదరాబాద్ Hyderabad | పేజీలు: 12+12 | వెల: రూ.1.00

సంపుటి: 28 సంచిక: 202 | Vol.No 28 Issue No .202 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA | www.visionandhra.in

తెలంగాణలో
విద్యా విప్లవానికి శ్రీకారం..

ఇక ఒక్క విద్యార్థి కూడా చదువుకు దూరం కాడు!

- నర్సరీ నుంచి 12వ తరగతి వరకు ఒకే గొడుగు కింద విద్య
- సీఎం రేవంత్ రెడ్డి చారిత్రక నిర్ణయం

తెలంగాణ విద్యా వ్యవస్థలో చారిత్రక మార్పుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. విద్యార్థుల ప్రయోజనాలే లక్ష్యంగా సంస్కరణలు చేపడుతున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. నర్సరీ నుంచి యూనివర్సిటీ వరకు నాణ్యమైన విద్యా బోధన ద్వారా, ఆధునిక ప్రపంచ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. విద్యా శాఖపై ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు.

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్,
నవంబర్ 11 (విజన్ ఆంధ్ర):

ఇటీవల పలు కాలేజీల్లో సినిమా ప్రమోషన్ కార్యక్రమాలు, దాండియా కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థులకు గాయాలవడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. విద్యాసంస్థల్లో ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలనే అంశంపై నివేదిక





విద్యా, క్రీడా కార్యక్రమాలు నిర్వహించాల్సిన విద్యాసంస్థల ప్రాంగణాల్లో సినిమా, వాణిజ్య కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడటంపై నిషేధం విధించే ఆలోచనలో తెలంగాణ ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం త్వరలో ప్రత్యేక చట్టం రూపొందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.

తయారు చేయాలని విద్యాశాఖ అధికారులను ప్రభుత్వం ఆదేశించినట్లు సమాచారం. కాలేజీలు సినిమా వేదికలుగా మారాయా..? గత కొంతకాలంగా పలు ప్రైవేట్ కాలేజీలు,

కాలేజీల్లో సినిమా షోలకు చెక..

నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలు..

గుర్తింపురద్దు చేసేలా ప్రతిపాదనలు?

ప్రత్యేక చట్టానికి తెలంగాణ సర్కార్ కసరత్తు!

యూనివర్సిటీలు సినిమా ప్రమోషన్లకు వేదికలుగా మారుతున్నాయి. సినిమా హీరోలు, హీరోయిన్లు వస్తున్నారంటే వేలాది మంది విద్యార్థులు తరలివస్తున్నారు. దీంతో తొక్కిసలాట, గాయాలు వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. కొన్నిచోట్ల స్టేజ్ కూలిపోవడం, కరెంట్ షాక్ వంటి ప్రమాదాలు కూడా జరిగినట్లు సమాచారం. హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, నల్గొండ వంటి నగరాల్లోని ప్రముఖ కాలేజీల్లో ఈ తరహా కార్యక్రమాలు ఎక్కువగా జరుగుతున్నట్లు తెలుస్తోంది. సినిమా రిలీజ్ ముందు ప్రమోషన్ కోసం నిర్మాతలు కాలేజీ యాజమాన్యాలను సంప్రదిస్తున్నారని, భారీ మొత్తంలో డబ్బులు ఇచ్చి అనుమతులు తీసుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఒక్కో కార్యక్రమానికి లక్షల రూపాయలు వసూలు

11



మళ్లీ కరోనా కలకలం..!

కొత్త వేరియంట్ PJ.2.1, పలు దేశాల్లో గుర్తింపు

- మనిషి శరీరంలోకి మరింత వేగంగా చొచ్చుకుపోయే శక్తి..!
- శాస్త్రవేత్తలు అలర్ట్
- ఇది COVID-2 కాదు, కొత్త మహమ్మారి అంతకంటే కాదు
- కానీ నిర్లక్ష్యం వద్దంటున్న నిపుణులు

తెలంగాణ స్టేట్ బ్యూరో,
నవంబర్ 11 (విజన్ ఆంధ్ర):

మళ్లీ కరోనా పేరు వినిపిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల్లో కొత్త కోవిడ్ వేరియంట్ PJ.2.1 గుర్తించబడటంతో ప్రజల్లో కలకలం మొదలైంది. కెనడాలోని అంటారియోలో 2026 మే నెలలో తొలిసారిగా గుర్తించిన ఈ వేరియంట్ ప్రస్తుతం అమెరికా, యూరప్, సింగపూర్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ సహా పలు దేశాలకు వేగంగా వ్యాపించినట్లు సమాచారం.

02

హైదరాబాద్ రూపురేఖలు మార్చే మూసీ మహా యజ్ఞం..!

- ఓల్డ్ సిటీ కాదు, ఒరిజినల్ సిటీ..
- మూసీ ఒడ్డున నైట్ లైఫ్, మెట్రో, లక్ష ఇందిరమ్మ ఇండ్లు!
- సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటనలు





తెలంగాణ స్టేట్ బ్యూరో,
నవంబర్ 11 (విజన్ ఆంధ్ర):

హైదరాబాద్ చరిత్రలో మరో సువర్ణ అధ్యాయానికి తెర లేవబోతోంది. మూసీ రివర్ ఫ్రంట్ పనులు త్వరలోనే ప్రారంభం కాబోతున్నాయని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వెల్లడించారు. మూసీ రివర్ ఫ్రంట్ పరిసరాల్లో నైట్ ఎకానమీని అభివృద్ధి చేయడం ద్వారా స్థానిక యువతకు

02



హైదరాబాద్‌కు జాతీయ గౌరవం..

GHMCకి స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డు!

- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డు అందుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్,
నవంబర్ 11 (విజన్ ఆంధ్ర):

స్వచ్ఛ సర్వేక్షణ్ 2025-26 జాతీయ అవార్డుల ప్రదానోత్సవంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (GHMC) జాతీయ అవార్డును అందుకుంది. న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా హైదరాబాద్ ఇన్‌ఛార్జ్ మంత్రి, రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, GHMC కమిషనర్ ఆర్వీ కర్ణన్, ఎవీఅనూ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ అవార్డును స్వీకరించారు. హైదరాబాద్‌కు దక్కిన జాతీయ గుర్తింపు




స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా కేంద్ర పట్టణాభివృద్ధి, గృహనిర్మాణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షణ్‌లో

02

భూ రీసర్వేను కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలి

- రైతులకు అవగాహన కల్పించి, భూ సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో చొరవ చూపాలి
- సర్వే అనంతరం అభ్యంతరాల స్వీకరణపై రైతులకు స్పష్టతనివ్వాలి
- నోటీసుల జారీ తర్వాత ప్రతి 15 రోజులకు గ్రామాల్లో చాటింపు నిర్వహించాలి
- వారం రోజుల్లో మరో 400 రోవర్ల ఏర్పాటు
- రీసర్వే ఎస్ఓపీలో అవసరమైన మార్పులు, చేర్పులు చేసి స్పష్టమైన మార్గదర్శకాలు
- 22ఎ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి
- ఐదు కార్పొరేషన్లలో ఇందిరమ్మ టవర్స్
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



మహబూబ్‌నగర్,
నవంబర్ 11 (విజన్ ఆంధ్ర):

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర భూ రీసర్వేను జిల్లా కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని, క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. రీసర్వే ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో, పారదర్శకంగా పనిచేయాలని స్పష్టం చేశారు.

02

సంపాదన వాళ్ళది.. ఖర్చు మాదా..?

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల వేళ అధికార పార్టీలో అంతర్గత విభేదాలు పార్టీ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారినట్లు తెలుస్తోంది. సంపాదించే మంత్రులే ఎమ్మెల్సీలను గెలిపించే బాధ్యత తీసుకోవాలంటూ ఎమ్మెల్యేలు డిమాండ్ చేస్తున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. మమ్మల్ని మంత్రులు దమ్మీలుగా మార్చారని, తాము మాత్రం జీరుగా సంపాదిస్తున్నారంటూ ఎమ్మెల్యేలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.


గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల వేళ మంత్రులకు ఎమ్మెల్యేల షాక్ - పార్టీ వర్గాల్లో హాట్ హాట్ చర్చ

తెలంగాణ స్టేట్ బ్యూరో,
నవంబర్ 11 (విజన్ ఆంధ్ర):

సొంత నియోజకవర్గంలో తమ మాట చెల్లట్లేదని ఎమ్మెల్యేలు అనేకసార్లు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. తాము ఎమ్మెల్యేలుగా గెలిచినా నియోజకవర్గంలో మంత్రుల మనుషులదే పెత్తనమని, తమకు ఎలాంటి విలువ లేకుండా పోయిందని వాపోతున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటే మంత్రుల చుట్టూ తిరగాల్సి వస్తోందని, అయినా ఫలితం ఉండటం లేదని ఎమ్మెల్యేలు చెబుతున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

అభివృద్ధి నిధులకు అపాయింట్‌మెంట్ కూడా లేదట..!

అభివృద్ధి నిధులు అడిగితే అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వలేదని మరికొందరు ఎమ్మెల్యేలు



ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక విషయంలోనూ మంత్రులు తమ అభిప్రాయాలు

02

తీసుకోలేదని, తమను పూర్తిగా పక్కన పెట్టారని ఎమ్మెల్యేలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ

ఎత్తిపోతల పునరుద్ధరణకు రూ.632 కోట్లు..

- ఖరీఫ్ నాటికి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు సిద్ధం కావాలి
- రూ.632 కోట్లతో 789 ఎత్తిపోతల పథకాలకు మరమ్మతులు
- ఖరీఫ్ నాటికి సాగునీరు అందించేలా పనులు పూర్తి చేయాలన్న చంద్రబాబు
- జలహారతి కార్పొరేషన్ ఆధ్వర్యంలో పథకాల పర్యవేక్షణ
- ఇరిగేషన్ భూముల్లో 903 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రణాళిక
- 36 ప్రాధాన్యతా ప్రాజెక్టులను రెండున్నరేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యం



అమరావతి, నవంబర్ 11 :

గత ప్రభుత్వ హయాంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురై నిర్వీర్యమైన ఎత్తిపోతల పథకాలను (లిఫ్ట్ ఇరిగేషన్) తక్షణమే పునరుద్ధరించాలని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. రాబోయే ఖరీఫ్ సీజన్ నాటికి ఈ పథకాల ద్వారా రైతులకు సాగునీరు అందించేలా యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సాగునీటి ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాల నిర్వహణ, సౌర విద్యుత్ ఉత్పత్తి తదితర అంశాలపై నేడు ఆయన తన క్యాంపు కార్యాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

రాష్ట్రవ్యాప్తంగా మరమ్మతుల దశలో ఉన్న 789 ఎత్తిపోతల పథకాల పునరుద్ధరణకు రూ.632.07 కోట్లు అవసరమవుతాయని అధికారులు ముఖ్యమంత్రికి నివేదించారు. ఈ పనులు పూర్తి చేయడం ద్వారా సుమారు 7.49 లక్షల ఎకరాల

02



రూ.3,230 కోట్లతో 'యుగే యుగీ భారత్' మ్యూజియం..

కేంద్ర కేబినెట్ ఆమోదం

- రూ. 3,230 కోట్ల ప్రాజెక్టుకు కేంద్ర కేబినెట్ ఆమోదం
- నార్త్, సౌత్ బ్లాక్ భవనాల్లో భారీ మ్యూజియం నిర్మాణం
- ప్రపంచంలోనే అతిపెద్ద ప్రదర్శనా స్థలంగా రికార్డు
- 2027 ద్వితీయార్థంలో తొలి గ్యాలరీ ప్రారంభం
- ఏడాదికి కోటి మంది సందర్శకుల రాక అంచనా

ఢిల్లీ, నవంబర్ 11 :

భారతదేశ ఘనమైన చరిత్ర, నాగరికత, సంస్కృతీ సంప్రదాయాలను భావితరాలకు సజీవంగా

02

ఎత్తిపోతల పునరుద్ధరణకు రూ.632 కోట్లు..

ఆయకట్టుకు స్థిరంగా సాగునీరు అందించవచ్చని వివరించారు. దీనిపై స్పందించిన సీఎం, క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను అంచనా వేసి, వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని ఆదేశించారు.
వచ్చే జూన్ నాటికి ఈ పథకాలన్నీ వినియోగంలోకి రావాలని గడువు విధించారు. ఈ పథకాల పర్యవేక్షణ, నిర్వహణ బాధ్యతలను 'జలహారతి కార్పొరేషన్' ద్వారా చేపట్టాలని, ఇందుకోసం ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. అవసరమైతే ప్రతి జిల్లాకు ఒక చీఫ్ ఇంజినీర్ లేదా సూపరింటెండింగ్ ఇంజినీర్‌ను నియమించి పర్యవేక్షణను పటిష్టం చేయాలని తెలిపారు.

ఇరిగేషన్ భూముల్లో 903 మెగావాట్ల సౌర విద్యుత్

సమీక్షలో భాగంగా జలవనరుల శాఖ పరిధిలోని భూముల్లో సౌర విద్యుత్ ఉత్పత్తి అవకాశాలపై కూడా చర్చించారు. జలవనరుల శాఖ, ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పరిధిలో మొత్తం 4,171 ఎకరాల భూమిలో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం ద్వారా 903.1 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయవచ్చని అధికారులు సీఎంకు వివరించారు. కేవలం భూములే కాకుండా కాలువలపై కూడా సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని సీఎం సూచించారు. సాగు సీజన్‌లో ఎత్తిపోతల పథకాలకు నిరంతరాయంగా విద్యుత్ అందించి, మిగులు విద్యుత్‌ను గ్రిడ్‌కు విక్రయించడం ద్వారా ఆదాయం పొందే మార్గాలను అన్వేషించాలని తెలిపారు.

వాటర్ రెగ్యులేటరీ కమిషన్ ఏర్పాటుపై అధ్యయనం

విద్యుత్ రంగానికి ఉన్నట్లుగానే జలవనరుల శాఖకు కూడా 'వాటర్ రెగ్యులేటరీ కమిషన్' ఏర్పాటు చేసే అంశాన్ని అధ్యయనం చేయాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. పోర్టులు, విద్యుత్ రంగాల తరహాలోనే సాగునీటి రంగంలోనూ ఒక నియంత్రణ వ్యవస్థ అవసరమని అభిప్రాయపడ్డారు. రవాణా, పరిశ్రమలు, వ్యవసాయం వంటి వివిధ రంగాలకు నీటి కేటాయింపులపై ఈ కమిషన్ నిర్ణయాలు తీసుకునేలా వ్యవస్థను తీర్చిదిద్దవచ్చన్నారు.

ప్రాజెక్టులకు నిధుల కొరత లేదు

ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతగా గుర్తించిన 36 సాగునీటి ప్రాజెక్టులను రాబోయే రెండున్నరేళ్లలో పూర్తి చేయాలని సీఎం లక్ష్యం నిర్దేశించారు. ఈ ప్రాజెక్టులకు నిధుల కొరత రానివ్వబోమని హామీ ఇచ్చారు. నిర్దేశిత గడువులోగా పనులన్నీ పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.

రూ.3,230 కోట్లతో 'యుగే యుగీ భారత్' మ్యూజియం..

అందించే లక్ష్యంతో ప్రతిపాదించిన బృహత్తర ప్రాజెక్టు 'యుగే యుగీ భారత్ నేషనల్ మ్యూజియం' నిర్మాణానికి మార్గం సుగమమైంది. న్యూఢిల్లీలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించనున్న ఈ ప్రాజెక్టుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ (జజజూా) అధికారికంగా ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు మొత్తం అంచనా వ్యయం రూ.3,230 కోట్లుగా నిర్ణయించారు. న్యూఢిల్లీలోని రైసినా హిల్స్‌పై రాష్ట్రపతి భవన్‌కు ఇరువైపులా ఉన్న చారిత్రక నార్త్, సౌత్ బ్లాకుల్లో ఈ సరికొత్త జాతీయ మ్యూజియాన్ని ఏర్పాటు చేయనున్నారు. 1912 నుంచి 1931 మధ్య కాలంలో నిర్మించిన ఈ కట్టడాల్లో ప్రస్తుతం కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయాలు ఇతర నూతన భవనాల్లోకి మారిన తర్వాత, వాటిని ప్రజా సాంస్కృతిక కేంద్రంగా తీర్చిదిద్దుతారు. ఈ క్రమంలో భవనాల అసలు శైలి, చారిత్రక నిర్మాణ వారసత్వానికి ఎలాంటి విఘాతం కలగకుండా పునరుద్ధరించనున్నారు. ఈ మ్యూజియం ద్వారా భారతదేశ అనాది నాగరికతా ప్రయాణం, వైవిధ్యం, భౌతిక మరియు అభౌతిక వారసత్వాన్ని సమగ్రంగా ప్రదర్శించనున్నారు. అత్యాధునిక ఇమ్మర్సివ్ సాంకేతికత, సందర్శకులను ఆకట్టుకునే ప్రత్యేక థీమాటిక్ గ్యాలరీలతో అంతర్జాతీయ స్థాయి మ్యూజియాలకు దీటుగా దీనిని రూపొందిస్తున్నారు. పూర్తయిన తర్వాత సుమారు 1,78,509 చదరపు మీటర్ల విస్తీర్ణంతో ప్రపంచంలోనే అతిపెద్ద ప్రదర్శనా స్థలం (డిస్‌ప్లే ఏరియా) కలిగిన మ్యూజియంగా ఇది రికార్డు సృష్టించనుంది. ఈ ప్రాజెక్టును 2026-27 ఆర్థిక సంవత్సరం నుంచి 2030-31 వరకు దశలవారీగా పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా మొదటి పబ్లిక్ గ్యాలరీ అయిన 'అడోర్న్‌మెంట్'ను నార్త్ బ్లాక్‌లో 2027 ద్వితీయార్థంలో సందర్శకులకు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ మ్యూజియాన్ని ఏటా దాదాపు ఒక కోటి మందికి పైగా సందర్శిస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. కేబినెట్ ఆమోదించిన రూ.3,230 కోట్ల నిధులను గ్యాలరీల అభివృద్ధి, ప్రాచీన వస్తువుల భద్రత, పరిరక్షణ, సందర్శకుల సౌకర్యాలు, ల్యాండ్‌స్కేపింగ్, ఇంటెలిజెంట్ బిల్డింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్, అధునాతన మౌలిక వసతుల కల్పన కోసం వినియోగిస్తారు. భవిష్యత్తులో టికెట్ల విక్రయాలు, ఆహార మరియు పానీయాల విభాగాలు, ప్రత్యేక కార్యక్రమాల వేదికల అద్దెలు, డిజిటల్ అనుభవాలు, గైడెడ్ టూర్లు మరియు ప్రత్యేక రిటైల్ ఔట్‌లెట్ల ద్వారా మ్యూజియానికి అవసరమైన ఆదాయాన్ని సమకూర్చుకోనున్నారు. ఈ ప్రాజెక్టును ప్రధాని నరేంద్ర మోదీ 2023 మే 18న తొలిసారిగా ప్రకటించగా, 2026 జూలై 27న పబ్లిక్ ఇన్వెస్ట్‌మెంట్ బోర్డు దీనికి ప్రాథమిక అనుమతులు మంజూరు చేసింది. తాజా కేబినెట్ ఆమోదంతో పనులు మరింత వేగవంతం కానున్నాయి.

మళ్లీ కరోనా కలకలం..!

SARS-CoV-2 వైరస్‌కు చెందిన ఈ కొత్త లినేజ్‌పై ప్రపంచవ్యాప్తంగా శాస్త్రవేత్తలు నిఘా పెట్టారు. దీని వ్యాప్తి తీరును, ప్రవర్తనను నిశితంగా పరిశీలిస్తున్నారు.

Journal of Infection లో సంచలన పరిశోధన..

ప్రతిష్ఠాత్మక Journal of Infection జర్నల్‌లో ప్రచురితమైన పరిశోధన ప్రకారం ఈ వేరియంట్ మానవ శరీరంలోని ACE2 రిసెప్టర్లకు మరింత సమర్థవంతంగా అతుక్కునే అవకాశం ఉన్నట్లు వెల్లడైంది.
అంటే ఏంటి? ACE2 రిసెప్టర్ అనేది కరోనా వైరస్ మన శరీరంలోకి ప్రవేశించడానికి ఉపయోగించే ప్రధాన ద్వారం లాంటిది. PJ.2.1 వేరియంట్ ఆ ద్వారానికి మరింత గట్టిగా, మరింత వేగంగా అతుక్కుంటుందని పరిశోధన చెబుతోంది. దీని వల్ల వైరస్ ఒకరి నుంచి మరొకరికి వేగంగా వ్యాపించే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.
అయితే ఇది మరింత ప్రమాదకరమైనదని, మరింత తీవ్రమైన వ్యాధిని, ఆసుపత్రిలో చేరాల్సిన పరిస్థితిని కలిగిస్తుందని ఇప్పటివరకు ఎలాంటి ఆధారాలు లేవని పరిశోధకులు స్పష్టం చేస్తున్నారు. కేవలం వ్యాప్తి సామర్థ్యం పెరిగిందే తప్ప, తీవ్రత పెరిగినట్లు నిరూపణ కాలేదని తెలిపారు.

ఇది "COVID-2" కాదు.. దయచేసి భయపడకండి..!

సోషల్ మీడియాలో వస్తున్నట్లు ఇది కొత్తగా వచ్చిన "COVID-2" కాదని, మరో కొత్త మహమ్మారి కూడా కాదని శాస్త్రవేత్తలు గట్టిగా స్పష్టం చేస్తున్నారు. ఇప్పటికే ఉన్న కోవిడ్ వైరస్‌లో పరిణామం చెందుతున్న మరో వేరియంట్ మాత్రమేనని చెబుతున్నారు.
కోవిడ్ వైరస్ కాలక్రమేణా మారుతూనే ఉంటుందని, ప్రతి కొన్ని నెలలకు కొత్త వేరియంట్లు వస్తూనే ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. వాటిలో చాలా వరకు త్వరగా కనుమరుగైపోతాయని, కొన్ని మాత్రమే నిలబడతాయని వివరిస్తున్నారు. PJ.2.1 కూడా అలాంటి వేరియంట్లలో ఒకటని, ప్రస్తుతానికి దీనిని కేవలం పర్యవేక్షిస్తున్నామని, అప్రమత్తంగా ఉన్నామని తెలిపారు.

ప్రజలు ఏం చేయాలి? నిపుణుల సూచనలు..

ప్రస్తుతానికి ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, కానీ జాగ్రత్తలు మాత్రం తప్పనిసరని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.
- జలుబు, దగ్గు, జ్వరం, గొంతు నొప్పి వంటి లక్షణాలు ఉంటే నిర్లక్ష్యం చేయవద్దు
- రద్దీ ప్రదేశాల్లో మాస్క్ వాడండి
- చేతులు తరచూ శుభ్రంగా కడుక్కోండి
- రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు, వృద్ధులు, షుగర్, బీపీ, గుండె, ఊపిరితిత్తుల వ్యాధులు ఉన్నవారు మరింత అప్రమత్తంగా ఉండాలి
- సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మవద్దు, అధికారిక సమాచారాన్నే నమ్మండి

భారతదేశంలో ఇప్పటివరకు ఈ వేరియంట్ గుర్తించబడినట్లు అధికారిక సమాచారం లేదని, అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఆరోగ్య శాఖ అప్రమత్తంగా ఉన్నాయని ఆరోగ్య శాఖ వర్గాలు చెబుతున్నాయి. విమానాశ్రయాలు, నౌకాశ్రయాల్లో నిఘా కొనసాగుతోందని తెలిపారు.

భూ రీసర్వేను కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలి

రీసర్వే పూర్తయిన తర్వాత భూ యజమానులకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే వాటిని తెలియజేసేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలపై రైతులకు స్పష్టమైన అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. నోటీసులు జారీ చేసిన అనంతరం ప్రతి 15 రోజులకు ఒకసారి సంబంధిత గ్రామాల్లో చాటింపు నిర్వహించాలని అలాగే కలెక్టర్లు తప్పనిసరిగా ఆయా గ్రామాల్లో పర్యటించి రైతుల సందేహాలను నివృత్తి చేయాలని, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడే సమస్యల పరిష్కారానికి మార్గం సుగమమవుతుందని పేర్కొన్నారు.
రెవెన్యూ రికార్డుల్లో నమోదైన భూమి విస్తీర్ణం ఎంత? రీసర్వే అనంతరం గుర్తించిన విస్తీర్ణం ఎంత? అనే వివరాలను భూ యజమానులకు తక్షణమే తెలియజేయాలని ఆదేశించారు.
ద భూ యజమానులకు ఎలాంటి సందేహాలు, అపోహాలు లేకుండా సర్వే ప్రక్రియపై పూర్తి సమాచారాన్ని అందించాలన్నారు.
రాష్ట్రంలో ప్రస్తుతం నిర్వహిస్తున్న సర్వేకు ప్రతి మండలానికి రెండు సర్వే బృందాలు, రెండు రోవర్లను సమకూర్చినట్లు తెలిపారు. ప్రస్తుతం 708 రోవర్లతో సర్వే కొనసాగుతోందని, మరో వారం రోజుల్లో అదనంగా 400 రోవర్లను అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. బుధవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, గృహనిర్మాణ శాఖ కార్యదర్శి వి.పి.గౌతమ్ లతో కలిసి జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీఓలు, సర్వే శాఖ అధికారులతో రీసర్వే, హౌసింగ్ అంశాలపై మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.
క్షేత్రస్థాయి అధికారుల సూచనలతో ఎస్ఓపీలో మార్పులు
రీసర్వే నిర్వహణకు ప్రభుత్వం ఇప్పటికే స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్ఓపీ) జారీ చేసిందని మంత్రి తెలిపారు. అయితే కొన్ని ప్రాంతాల్లో ఎస్ఓపీని సక్రమంగా అమలు చేస్తుండగా, మరికొన్ని ప్రాంతాల్లో స్థానిక పరిస్థితులకు అనుగుణంగా భిన్నమైన పద్ధతులు అనుసరిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు.క్షేత్రస్థాయి అధికారుల అనుభవాలు, సూచనలను పరిగణనలోకి తీసుకొని ఎస్ఓపీలో అవసరమైన మార్పులు, చేర్పులు చేసి మరింత స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేస్తామని తెలిపారు. స్థానిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని సర్వే ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలకు ఆచరణాత్మక పరిష్కారాలు చూపేలా మార్గదర్శకాలను రూపొందిస్తామన్నారు.
రీసర్వే సమస్యలపై తొమ్మిది ఉమ్మడి జిల్లాల్లో సుదీర్ఘ సమీక్షలు
రీసర్వే అమలు తీరుపై ఇప్పటికే పలుమార్లు ఉన్నతాధికారులతో పాటు జిల్లాల వారీగా కలెక్టర్లు, సబ్ కలెక్టర్లు, ఆర్డీఓలు, మండల స్థాయి రెవెన్యూ, సర్వే అధికారులతో సుదీర్ఘంగా సమీక్షలు నిర్వహించినట్లు మంత్రి తెలిపారు.
తొమ్మిది ఉమ్మడి జిల్లాల పరిధిలో క్షేత్రస్థాయి అధికారులతో స్వయంగా సమావేశమై, ఒక్కో సమావేశంలో ఐదు నుంచి ఆరు గంటల పాటు రీసర్వేలో ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై సమగ్రంగా చర్చించినట్లు వెల్లడించారు.
. భూముల విస్తీర్ణంలో తేడాలు, ప్రభుత్వ భూములు, ఇతర భూ వివాదాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో అధికారులు అనుసరిస్తున్న విధానాలను పరిశీలించినట్లు పేర్కొన్నారు.
రెవెన్యూఫారెస్ట్ భూ సరిహద్దుల నిర్ధారణపై ప్రత్యేక దృష్టి
రెవెన్యూ, ఫారెస్ట్ భూముల సరిహద్దుల విషయంలో ఎలాంటి గందరగోళానికి తావులేకుండా ఫారెస్ట్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్లకు మంత్రి సూచించారు. ఇరు శాఖల అధికారులు కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి సరిహద్దులను నిర్ధారించాలని, ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.
సర్వేలో నల్గొండ, ఖమ్మం జిల్లాలకు అభినందనలు.. నిజామాబాద్‌పై అసంతృప్తి
రీసర్వే నిర్వహణలో వెనుకబడిన జిల్లాలు పనితీరును మెరుగుపరుచుకొని నిర్దేశిత లక్ష్యాల మేరకు సర్వేను వేగవంతం చేయాలని సూచించారు.
ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి
ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో అర్హులైన పేదలకు త్వరితగతిన లబ్ధి చేకూర్చాలని మంత్రి ఆదేశించారు. వివిధ దశల్లో పెండింగ్‌లో ఉన్న గృహ నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయడానికి కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.
వరంగల్, నిజామాబాద్, నల్గొండ, మహబూబ్‌నగర్, హనుమకొండ జిల్లాల్లో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి అవసరమైన భూములను తక్షణమే గుర్తించి, సంబంధిత ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించాలని ఆదేశించారు.

2బీహెచ్‌కే ఇళ్ల నిర్మాణం ఏ దశలో ఉన్నా లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలి

రెండు పడక గదుల (2బీహెచ్‌కే) ఇళ్ల నిర్మాణ పనులు ఏ దశలో ఉన్నప్పటికీ, ఆయా ఇళ్లకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ఎంపికైన లబ్ధిదారులకు ఇళ్లను తక్షణమే కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు.
22ఎ భూముల సమస్యల పరిష్కారానికి కలెక్టర్లు ప్రత్యేక చొరవ చూపాలి
22ఎ భూములకు సంబంధించి ప్రభుత్వం ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని మంత్రి తెలిపారు. అయినప్పటికీ కొన్ని జిల్లాల్లో ఇంకా సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ఆయా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆదేశించారు.
రీసర్వే, గృహ నిర్మాణం, 22ఎ భూముల సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో వేగం, పారదర్శకత, జవాబుదారీతనానికి ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.
జిల్లా కలెక్టర్ కార్యాలయం వి సి.కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె ఎల్ బి హరిప్రియ,ఆర్.డి.ఓ నవీన్,సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏ.డి. అశోక్,తదితరులు పాల్గొన్నారు

హైదరాబాద్ రూపురేఖలు మార్చే మూసీ మహా యజ్ఞం..!

ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. భారతదేశ తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర మైనారిటీ శాఖ హైదరాబాద్ బంజారా భవన్‌లో నిర్వహించిన జాతీయ విద్యా దినోత్సవం, మైనారిటీ సంక్షేమ దినోత్సవంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. బంజారా భవన్‌లో ఆ రోజు సీఎం మాటలు విన్న ప్రతి ఒక్కరికీ హైదరాబాద్ భవిష్యత్తు కళ్ల ముందు కనిపించినట్లు అయిందని అక్కడున్నవారు చెబుతున్నారు.

మూసీని అత్యంత సుందరమైన రివర్ ఫ్రంట్‌గా తీర్చిదిద్దుతాం

మూసీని అత్యంత సుందరమైన రివర్ ఫ్రంట్‌గా అభివృద్ధి చేయడమే కాకుండా నైట్ ఎకానమీ కార్యకలాపాలను విస్తరించడం ద్వారా రాష్ట్ర ఆర్థిక పురోభివృద్ధికి, తద్వారా దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుందని వివరించారు.
ఒకప్పుడు మురికి కూపంగా మారిన మూసీ, ఇకపై హైదరాబాద్‌కు తలమానికంగా మారబోతోందని సీఎం అన్నారు. మూసీ చుట్టూ కేవలం అందమైన కట్టడాలే కాదని, రాత్రి వేళల్లో కూడా జనం సందడిగా ఉండేలా కాఫీ షాపులు, ఫుడ్ స్ట్రీట్స్, సాంస్కృతిక కార్యక్రమాలు, బోటింగ్, వాకింగ్ ట్రాక్‌లు, సైక్లింగ్ ట్రాక్‌లు ఉంటాయని సీఎం చెప్పినట్లు తెలుస్తోంది.
రాత్రి 10 గంటలు దాటితే హైదరాబాద్‌లో ఏముంటుందని అడిగితే ఏమీ చెప్పలేని పరిస్థితి నుంచి, రాత్రంతా సందడిగా ఉండే నగరంగా హైదరాబాద్‌ను మార్చాలన్నదే తమ లక్ష్యమని సీఎం అన్నారు. దీనివల్ల వేలాది మంది యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు వస్తాయని ఆయన అన్నారు. చిన్న వ్యాపారులు, ఆటో డ్రైవర్లు, ఫుడ్ స్టాల్స్ పెట్టుకునే వారికి కూడా రాత్రి వేళల్లో ఆదాయం వస్తుందని, నైట్ ఎకానమీ అంటేనే అదని సీఎం వివరించినట్లు తెలుస్తోంది.

ఓల్డ్ సిటీ కాదు.. ఒరిజినల్ సిటీ!

హైదరాబాద్ నగర గత వైభవాన్ని ముఖ్యమంత్రి వివరిస్తూ ఓల్డ్ సిటీ కాదు... ఒరిజినల్ సిటీని తిరిగి పునరుద్ధరించడం కోసం అడుగులు వేశామని చెప్పారు. దేశ విదేశాల నుంచి సందర్శకులు వచ్చేలా రివర్ ఫ్రంట్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీర్చిదిద్దుతామని చెప్పారు.
ఈ ఒక్క మాటతో సభలో చప్పట్లు మోగాయని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. హైదరాబాద్ అంటే కేవలం హైటెక్ సిటీ, సైబర్ టవర్స్ మాత్రమే కాదని, చార్మినార్, గోల్కొండ, మూసీ నది, పాతబస్తీ వీధులు, లాడ్ బజార్ గాజులు, నిమ్రా బిర్యానీ ఇవే అసలైన హైదరాబాద్ ఆత్మ అని సీఎం అన్నారు. ఆ వైభవాన్ని మళ్లీ తీసుకురావడమే తమ లక్ష్యమని ఆయన చెప్పినట్లు తెలుస్తోంది.
ఒకప్పుడు మూసీ నది ఒడ్డున నిజాంలు విహరించేవారని, ఆ అందాన్ని మళ్లీ చూడాలని హైదరాబాదీలు ఎన్నో ఏళ్లుగా కోరుకుంటున్నారని సీఎం అన్నారు. ఇప్పుడు ఆ కల నిజం కాబోతోందని ఆయన భరోసా ఇచ్చారు.

విద్యకు ప్రాధాన్యత ఇచ్చిన నెహ్రూ, ఆజాద్

ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత పండిత్ నెహ్రూ విద్యకు అత్యంత ప్రాధాన్యతనిచ్చారని గుర్తుచేశారు. విద్యా మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ కాలంలోనే దేశంలో ఐఐటీల స్థాపనకు శ్రీకారం చుట్టబడిందని గుర్తుచేశారు.
మౌలానా అబుల్ కలాం ఆజాద్ హయాంలోనే దేశంలో విద్యా విధానానికి రూపకల్పన చేసి, ప్రముఖ విద్యా సంస్థల స్థాపనకు పునాదులు వేశారని, తద్వారా దేశ కీర్తి ప్రతిష్ఠలను పెంపొందించారని తెలిపారు. ఆజాద్ లేకపోతే ఈ రోజు భారతదేశంలో ఐఐటీలు, యూజీసీ, ఐఐఎం లాంటి సంస్థలు ఉండేవి కావని సీఎం అన్నట్లు తెలుస్తోంది. ఆయన వేసిన పునాదులపైనే ఈ రోజు భారతదేశం ప్రపంచంలోనే ఐటీ శక్తిగా ఎదిగిందని ఆయన చెప్పారు.

చదువు ఒక్కటే సరిపోదు.. స్కిల్స్ కావాలి

మారుతున్న పరిస్థితుల్లో విద్య ఒక్కటే సరిపోదని, ప్రపంచ వ్యాప్తంగా స్కిల్స్ ఉన్నవారికే ప్రాధాన్యత దక్కుతోందని వివరిస్తూ మారుతున్న కాలానికి అనుగుణంగా యువత స్కిల్స్‌ను అందిపుచ్చుకోవాలన్న లక్ష్యంతో ఐటీఐలను ప్రభుత్వం ఏటీసీలుగా తీర్చిదిద్దినట్టు తెలిపారు.
నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యకు, ఆ తర్వాత స్కిల్స్ అనంతరం ఆవిష్కరణలకు ప్రాధాన్యతనిచ్చేలా విద్యా రంగంలో సంస్కరణలు చేపట్టామని తెలిపారు. చదువు, స్కిల్స్, ఆవిష్కరణ ఈ మూడూ కలిస్తేనే యువత భవిష్యత్తు బాగుంటుందని సీఎం అన్నారు.
మైనారిటీ యువకుల్లో స్కిల్స్ ఉన్నవారు చాలా మంది ఉన్నారని చెప్పారు. పిల్లలను బాగా చదివించాలని, చదువుల పట్ల మక్కువ లేని వారికి స్కిల్స్ నేర్పించాలని లేదా వారిని క్రీడల్లో ప్రోత్సహించాలని సూచించారు. బ్లూకాలర్ జాబ్స్‌కు పెరుగుతున్న ప్రాధాన్యతను గుర్తించి రాష్ట్రంలో స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ స్థాపించామని ముఖ్యమంత్రి తెలిపారు.
"చదువు రాకపోతే జీవితం అయిపోయిందని అనుకోవద్దు. చేతిలో పని ఉంటే ప్రపంచంలో ఎక్కడైనా బతకొచ్చు" అని సీఎం యువతకు సందేశం ఇచ్చినట్లు తెలుస్తోంది.

మైనారిటీల ప్రగతే దేశ ప్రగతి

దేశ జనాభాలో 15 శాతం ఉన్న మైనారిటీ వర్గాలు కూడా ప్రగతి సాధించినప్పుడే దేశం ముందడుగు వేస్తుందని వివరించారు. మైనారిటీల్లో పేదరికం తొలగించాలన్న ఉద్దేశంతో సచార్ కమిటీ సిఫారసులకు అనుగుణంగా 4 శాతం రిజర్వేషన్లు కల్పించినట్టు చెప్పారు.
చదువు విషయంలో ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుంది. నిరుపేదల కోసం హైదరాబాద్‌లో ఒక లక్ష ఇందిరమ్మ ఇండ్లు నిర్మించబోతున్నాం. శాంతి భద్రతలు, అభివృద్ధి, విద్య, ఆరోగ్యం వంటి రంగాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు.
ఇందిరమ్మ ఇండ్ల ప్రకటనతో సభలో హర్షం వ్యక్తమైంది. సొంత ఇల్లు లేని పేదలకు హైదరాబాద్‌లోనే ఇల్లు కట్టిస్తామని సీఎం చెప్పడం పట్ల మైనారిటీ నేతలు సంతోషం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.

మెట్రో విస్తరణ, మీరాలం ట్యాంక్ అభివృద్ధి

గౌలిగూడ నుంచి చాంద్రాయణగుట్ట వరకు మెట్రో విస్తరణ పనులు వచ్చే రెండు నెలల్లో ప్రారంభం కానున్నాయని తెలిపారు. మీరాలం ట్యాంక్ మరో ఏడాది కాలంలో అత్యంత సుందరమైన ప్రదేశంగా రూపుదిద్దుకోబోతోందని చెప్పారు.
ఈ ప్రకటనతో పాతబస్తీ ప్రజల్లో హర్షం వ్యక్తమైంది. చాలా ఏళ్లుగా ఎదురుచూస్తున్న మెట్రో ఇప్పుడు వస్తుందని, దీనివల్ల ప్రయాణం సులభం అవుతుందని, వ్యాపారాలు పెరుగుతాయని స్థానికులు అంటున్నారు. మీరాలం ట్యాంక్ కూడా ట్యాంక్ బండ్‌లా మారితే పాతబస్తీకి కొత్త అందం వస్తుందని వారు చెబుతున్నారు.
ఈ కార్యక్రమంలో మంత్రులు మహమ్మద్ అజారుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్, వి హనుమంతరావు, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, ౹+వీ-=జు×ూ వైస్ చైర్మన్ & ప్రెసిడెంట్ ఫహీం ఖురేషీతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, మైనారిటీ నేతలు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు జాతీయ గౌరవం..

హైదరాబాద్‌కు ఈ జాతీయ గుర్తింపు లభించింది. నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ, చెత్త సేకరణ, ఘన వ్యర్థాల శుద్ధి, మురుగునీటి నిర్వహణ, పరిశుభ్రత, ప్రజల భాగస్వామ్యం వంటి పది ప్రధాన అంశాల ఆధారంగా నిర్వహించిన మూల్యాంకనంలో GHMC తన పనితీరును ప్రదర్శించింది.
ఈ అవార్డు కేవలం GHMCకే కాదని, హైదరాబాద్ నగర ప్రజలందరికీ దక్కిన గౌరవం అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నట్లు తెలుస్తోంది. ప్రజలు చెత్తను వేరు చేసి ఇవ్వడం, పారిశుద్ధ్య కార్మికులు రాత్రి పగలు శ్రమించడం వల్లే ఈ గుర్తింపు సాధ్యమైందని ఆయన చెప్పినట్లు సమాచారం.

స్వచ్ఛతలో హైదరాబాద్ ప్రస్థానం

- 2017లో హైదరాబాద్‌కు ఓడీఎఫ్ హోదా లభించింది.
- 2019లో ఓడీఎఫ్GG హోదా సాధించింది.
- 2021లో తెలంగాణలోనే తొలిసారిగా వాటర్ ప్లస్ సర్టిఫికేషన్ పొందిన స్థానిక సంస్థగా GHMC గుర్తింపు పొందింది.
- 2023, 2024 సంవత్సరాల్లోనూ వాటర్ ప్లస్ హోదాను కొనసాగించింది.
- 2024 స్వచ్ఛ సర్వేక్షణ్‌లో 10 లక్షలకు పైగా జనాభా కలిగిన నగరాల విభాగంలో హైదరాబాద్ 6వ ర్యాంకు సాధించింది.
- 2023లో 5 స్టార్, 2024లో 7 స్టార్ గార్బేజ్ ఫ్రీ సిటీ గుర్తింపు పొందింది.

ఈ ప్రస్థానం హైదరాబాద్ పారిశుద్ధ్యంలో ఎంత ముందుందో చెబుతోందని అధికారులు అంటున్నారు. ఒకప్పుడు చెత్త కుప్పలతో ఇబ్బంది పడిన హైదరాబాద్, ఇప్పుడు దేశంలోనే పరిశుభ్ర నగరాల్లో ఒకటిగా నిలవడం గర్వకారణమని వారు చెబుతున్నారు.
10,500 మార్కులతో మూల్యాంకనం
స్వచ్ఛ సర్వేక్షణ్ 2025-26లో భాగంగా మొత్తం 10,500 మార్కులతో పది ప్రధాన విభాగాల్లో నగరాలను అంచనా వేశారు. కనిపించే పారిశుద్ధ్యం, చెత్త వేరు చేయడం, సేకరణ, రవాణా, ఘన వ్యర్థాల నిర్వహణ, పారిశుద్ధ్య సదుపాయాలు, వినియోగించిన నీటి నిర్వహణ, పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం, పౌరుల అభిప్రాయాలు వంటి అంశాలకు ప్రాధాన్యత ఇచ్చారు. 2026 ఏప్రిల్, మే నెలల్లో హైదరాబాద్ జంట నగరాల్లో మూడో పక్షం ద్వారా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించి, పారిశుద్ధ్య మౌలిక సదుపాయాలు, చెత్త నిర్వహణ, మురుగునీటి శుద్ధి, ఇంటింటి చెత్త సేకరణతో పాటు ప్రజల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకున్నారు.
మంథని, చేర్యాల మున్సిపాలిటీలకు మెంటార్‌గా +ఎవీజ
స్వచ్ఛ షెహర్ జోడీ కార్యక్రమంలో భాగంగా GHMC మెంటార్ సిటీగా మంథని, చేర్యాల మున్సిపాలిటీలతో అవగాహన ఒప్పందాలు చేసుకుంది. ఆయా మున్సిపాలిటీల్లో పారిశుద్ధ్య ప్రమాణాలు మెరుగుపరిచేందుకు శిక్షణ కార్యక్రమాలు, సామర్థ్య పెంపు వర్క్‌షాప్‌లు నిర్వహించింది.
తాను సాధించిన అనుభవాన్ని ఇతర మున్సిపాలిటీలకు కూడా పంచుతూ GHMC మెంటార్‌గా వ్యవహరిస్తోందని అధికారులు చెబుతున్నారు. ఇది తెలంగాణలోని చిన్న పట్టణాల పారిశుద్ధ్యం మెరుగుపడటానికి ఎంతో ఉపయోగపడుతుందని వారు అంటున్నారు.

నగరాన్ని మరింత పరిశుభ్రంగా తీర్చిదిద్దుతాం

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో GHMCకి జాతీయ అవార్డు లభించడం హైదరాబాద్ నగర ప్రజలకు, అధికారులకు, పారిశుద్ధ్య కార్మికులకు గర్వకారణమని మంత్రి పేర్కొన్నట్లు తెలుస్తోంది. నగరాన్ని మరింత పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దేందుకు ఈ గుర్తింపు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తుందని ఆయన తెలిపినట్లు సమాచారం.
ఈ అవార్డుతో ఆగిపోకుండా, వచ్చే ఏడాది మరింత మెరుగైన ర్యాంకు సాధించాలని GHMC లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది.

సంపాదన వాళ్ళది.. ఖర్చు మాదా..?

జరుగుతోంది. "మేము ఎమ్మెల్యేలమా.. లేక నామినేటెడ్ పదవుల్లో ఉన్నామా అర్థం కావడం లేదు. నియోజకవర్గంలో చిన్న పని చేయాలన్నా మంత్రి అనుమతి కావాల్సి వస్తోంది. మా మాటకు విలువ లేకుండా పోయింది" అని ఓ ఎమ్మెల్యే తన సన్నిహితుల వద్ద వాపోయినట్లు సమాచారం. మరో ఎమ్మెల్యే అయితే "మంత్రి దగ్గరకు వెళ్తే కనీసం కూర్చోమని కూడా అనడం లేదు. మా నియోజకవర్గ అభివృద్ధి గురించి మాట్లాడితే పట్టించుకోవడం లేదు" అని ఆవేదన వ్యక్తం చేసినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.
ఇంకో ఎమ్మెల్యే "మా నియోజకవర్గంలో రోడ్లు వేయాలన్నా, డ్రైనేజీ పని చేయాలన్నా మంత్రి అనుచరులకే టెండర్లు వెళ్తున్నాయి. మా వాళ్లకు ఏమీ దక్కడం లేదు. దీంతో కార్యకర్తలు మమ్మల్ని నిలదీస్తున్నారు. మేం ఏం సమాధానం చెప్పాలి?" అని ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది.
యోజకవర్గంలో పనులు కాకపోవడంతో ప్రజల్లో తమపై వ్యతిరేకత పెరుగుతోందని, దీనికి మంత్రులే కారణమని ఎమ్మెల్యేలు భావిస్తున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అంతేకాకుండా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో కూడా తమ అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోలేదని ఎమ్మెల్యేలు మండిపడుతున్నట్లు సమాచారం. "అభ్యర్థి ఎవరో మాకు చివరి నిమిషంలో తెలుస్తుంది. మా జిల్లా నుంచి ఎవరు పోటీ చేస్తున్నారో కూడా మాకు ముందుగా చెప్పరు. మరి మేం ఎలా పని చేయాలి? ఎలా గెలిపించాలి?" అని ఎమ్మెల్యేలు ప్రశ్నిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అభ్యర్థి ఎంపికలో తమకు భాగస్వామ్యం లేకపోతే, ఎన్నికల బాధ్యత కూడా తమది కాదని ఎమ్మెల్యేలు తెగేసి చెబుతున్నట్లు తెలుస్తోంది.
గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదును లైట్ తీసుకున్నారట..
ఎమ్మెల్యేల నిరాసక్తతతో గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు కార్యక్రమం కూడా నీరుగారిపోయినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమాన్ని లైట్ తీసుకోవడంతో అభ్యర్థులు నిరాశలో ఉన్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. గతంలో ఎన్నికలంటే ఎమ్మెల్యేలు ఉత్సాహంగా పనిచేసేవారని, ఇప్పుడు మాత్రం ఎవరూ ముందుకు రావడం లేదని అభ్యర్థుల వర్గాలు చెబుతున్నట్లు సమాచారం.
గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు అనేది ఎన్నికల్లో గెలుపుకు కీలకమని తెలిసినా ఎమ్మెల్యేలు పట్టించుకోవడం లేదని అభ్యర్థులు వాపోతున్నట్లు తెలుస్తోంది. "మేం ఫోన్ చేస్తే ఫోన్ ఎత్తడం లేదు. కలవమంటే టైం లేదంటున్నారు. ఓటర్ల నమోదు కోసం కార్యకర్తలను పంపమంటే పంపడం లేదు. ఇలా అయితే ఎలా గెలవాలి?" అని ఓ అభ్యర్థి తన సన్నిహితుల వద్ద ఆవేదన వ్యక్తం చేసినట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.
ఎన్నికలకు డబ్బు ఖర్చు చేయాల్సి వస్తే మంత్రులే చేయాలని, తాము భరించలేమని ఎమ్మెల్యేలు తెగేసి చెబుతున్నట్లు సమాచారం. "సంపాదన వాళ్ళది.. ఖర్చు మాదా? మాకు ఏమీ మిగలడం లేదు. ఎన్నికల ఖర్చు కూడా మేమే భరించాలా?" అని ఎమ్మెల్యేలు ప్రశ్నిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఖర్చు పెట్టినా తమకు ఎలాంటి గుర్తింపు రాదని, పేరు మాత్రం మంత్రులకే వస్తుందని ఎమ్మెల్యేలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. "గత ఎన్నికల్లో కూడా మేమే ఖర్చు పెట్టాం. కానీ గెలిచాక మంత్రులు మమ్మల్ని పట్టించుకోలేదు. ఈసారి అలా జరగనివ్వం. ఖర్చు పెట్టే వాళ్లే గెలిపించుకునే బాధ్యత తీసుకోవాలి" అని ఎమ్మెల్యేలు చెబుతున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. కొందరు ఎమ్మెల్యేలు అయితే ఎన్నికల ప్రచారానికి కూడా దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం.
అక్రమ ఇసుక, కాంట్రాక్టులతో భారీగా సంపాదన..?
అక్రమ ఇసుక, కాంట్రాక్టులతో మంత్రులు భారీగా ఆస్తులు కూడబెట్టుకున్నారని ఎమ్మెల్యేల్లో చర్చ జరుగుతున్నట్లు తెలుస్తోంది. మంత్రుల అనుచరులకే కాంట్రాక్టులు, ఇసుక వ్యాపారం దక్కుతోందని, ఎమ్మెల్యేల అనుచరులకు ఏమీ దక్కడం లేదని ఎమ్మెల్యేలు వాపోతున్నట్లు సమాచారం. దీంతో కింది స్థాయిలో కార్యకర్తలు కూడా అసంతృప్తితో ఉన్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.
"జిల్లాలో ఇసుక రీచ్ లు అన్నీ మంత్రి మనుషుల చేతుల్లోనే ఉన్నాయి. కాంట్రాక్టు పనులు కూడా వాళ్లకే. మా కార్యకర్తలు పని లేక ఖాళీగా ఉంటున్నారు. వాళ్లను మేం ఎలా కాపాడుకోవాలి?" అని ఎమ్మెల్యేలు ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే వచ్చే ఎన్నికల్లో కార్యకర్తలు కూడా తమ వెంట ఉండరని ఎమ్మెల్యేలు భయపడుతున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.
మరోవైపు ప్రతి జిల్లాలో మంత్రులతో విభేదాలు పెట్టుకొని కీలక ఎమ్మెల్యేలు గ్రూపులుగా విడిపోయినట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. దీంతో పార్టీలో అంతర్గత కుమ్ములాటలు మరింత పెరిగినట్లు తెలుస్తోంది. జిల్లా స్థాయిలో మంత్రికి వ్యతిరేకంగా ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా సమావేశాలు పెట్టుకుంటున్నట్లు కూడా ప్రచారం జరుగుతోంది. ఒకే జిల్లాలో రెండు మూడు గ్రూపులు ఏర్పడి, ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకుంటున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.
నల్గొండ, ఖమ్మం, వరంగల్ లో సర్వోత్తమ్ రెడ్డికి షాక్..
నల్గొండ, ఖమ్మం, వరంగల్ గ్రాడ్యుయేట్ స్థానానికి అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డికి సహకరించడానికి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సిద్ధంగా లేరని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. రాజగోపాల్ రెడ్డికి, మంత్రులకు మధ్య ఉన్న విభేదాలే ఇందుకు కారణమని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. నల్గొండ జిల్లాలో తన మాటకు విలువ లేదని, తన అనుచరులను పక్కన పెడుతున్నారని రాజగోపాల్ రెడ్డి అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. అందుకే ఆయన ఎన్నికలకు దూరంగా ఉంటున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.
వరంగల్ జిల్లాలో సొంత పార్టీకి వ్యతిరేకంగా మాజీ మంత్రి కొండా సురేఖ కుటుంబం పని చేస్తున్నట్లు సమాచారం. కొండా కుటుంబానికి పార్టీలో తగిన ప్రాధాన్యం దక్కడం లేదనే అసంతృప్తితోనే వారు దూరంగా ఉంటున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. వరంగల్ లో కొండా కుటుంబానికి ఉన్న పట్టు, అనుచర గణం దృష్ట్యా వారు సహకరించకపోతే పార్టీ అభ్యర్థికి నష్టం తప్పదని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.
ఖమ్మంలో సర్వోత్తమ్ రెడ్డికి వ్యతిరేకంగా ఇండిపెండెంట్ అభ్యర్థి ఆర్సీ కిరణ్ కు మంత్రి పొంగులేటి మద్దతు ఇస్తున్నారని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. దీంతో పార్టీలో గందరగోళం నెలకొన్నట్లు తెలుస్తోంది. ఒకే పార్టీలో ఉంటూ వేర్వేరు అభ్యర్థులకు మద్దతు ఇవ్వడం పార్టీకి నష్టం చేస్తుందని సీనియర్ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఖమ్మంలో పొంగులేటి, సర్వోత్తమ్ రెడ్డి వర్గాల మధ్య ఆధిపత్య పోరు ఎన్నికలను ప్రభావితం చేస్తుందని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.
ఇదే పరిస్థితి ఇతర జిల్లాల్లో కూడా కనిపిస్తోందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ప్రతి జిల్లాలో ఏదో ఒక విభేదం, ఏదో ఒక గ్రూప్ తగాదా ఉందని, దీంతో అభ్యర్థులు ఎవరిని నమ్మాలో అర్థం కాక ఇబ్బంది పడుతున్నట్లు తెలుస్తోంది.
అధిష్టానం జోక్యం చేసుకుంటుందా..?
మంత్రుల తీరుపై ఎమ్మెల్యేల అసంతృప్తి ఇలాగే కొనసాగితే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పార్టీకి ఇబ్బందులు తప్పవని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అధిష్టానం వెంటనే జోక్యం చేసుకుని ఎమ్మెల్యేలు, మంత్రుల మధ్య సయోధ్య కుదర్చకపోతే పరిస్థితి మరింత చేయిదాటిపోతుందని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యేలను కూర్చోబెట్టి మాట్లాడి, వారి సమస్యలను పరిష్కరించకపోతే ఎన్నికల్లో ఓటమి తప్పదని సీనియర్ నేతలు హెచ్చరిస్తున్నట్లు సమాచారం. మంత్రులు కూడా తమ వైఖరి మార్చుకుని ఎమ్మెల్యేలను కలుపుకుని పోవాలని, లేకపోతే పార్టీకే నష్టమని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అధిష్టానం ఏం చేస్తుందో, ఈ విభేదాలకు ఎలా ముగింపు పలుకుతుందో చూడాలని రాజకీయ వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.

సంపాదకీయం

విశ్వాసం, గౌరవమే వివాహ వ్యవస్థకు

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సంచలనం సృష్టించి ఉప ముఖ్యమంత్రి అయిన పవన్ కళ్యాణ్, ఇప్పుడు తన మూడవ భార్యకు విడాకులు ఇచ్చి దూరంగా ఉంటున్నారు. దీంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో పవన్ కళ్యాణ్ విడాకుల గురించే మాట్లాడుకుంటున్నారు. సోషల్ మీడియా, టీవీ చానళ్లు, వెబ్ సైట్లు ఒకటేంటి అన్నీ చోట్ల ఏపీ డిప్యూటీ సీఎం ముచ్చటగా మూడో పెళ్లిని కూడా రద్దు చేసుకోవడం ఏంటని ఆశ్చర్యపోతున్నారు.2026 నవంబర్ 9 రాత్రి పవన్ కళ్యాణ్, అనా లెజ్‌నెవా విడిపోతున్నట్టు ప్రకటించారు. అభిమానులకు ఈ ప్రకటన షాకిచ్చింది. సనాతన ధర్మం గురించి మాట్లాడే పవన్ కళ్యాణ్ ఇలాంటి నిర్ణయం ఎందుకు తీసుకున్నారంటూ సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తన ప్రసంగాల్లో సనాతన ధర్మ పరిరక్షణ గురించి ప్రస్తావిస్తుంటారు. అయితే సనాతన ధర్మం గురించి మాట్లాడే వ్యక్తులు తమ వ్యక్తిగత జీవితంలో ధర్మవిలువలు పాటిస్తున్నారా? పవన్ కళ్యాణ్ మమూడు పెళ్లిళ్లు.. మూడో భార్యతో విడాకుల వ్యవహారంతో మరోసారి చర్చనీయాంశమైంది.1997లో నందినిని వివాహం చేసుకున్న పవన్ కళ్యాణ్ 2008లో విడాకులు తీసుకున్నారునటి రేణుదేశాయ్ లో సహజీవనం చేసి 2009లో పెళ్లిచేసుకున్నారు..వీరికి ఇద్దరు పిల్లలు.. 2012లో విడిపోయారు.రష్యాకు చెందిన అనా లెజ్‌నెవాని 2013లో వివాహం చేసుకున్నారు..వీరికి ఇద్దరు పిల్లలున్నారు..లేటెస్ట్ గా పరస్పర అంగీకారంతో విడిపోతున్నట్టు ప్రకటించారుతమ వైవాహిక బంధం ముగిసినప్పటికీ పిల్లల బాధ్యతలు కలసి నిర్వహిస్తామని తెలిపారు. సనాతన ధర్మం అంటే శాశ్వతమైన ధర్మం లేదా ఎప్పటికీ నిలిచే జీవన విలువలు అని అర్థం. ఇది కేవలం మతపరమైన నినాదం కాదు.. సత్యం, ధర్మం, అహింస, దయ, కరుణ, ఇంద్రియ నిగ్రహం, పరులకు హాని చేయకపోవడం లాంటి విలువలకు సనాతన ధర్మంలో ప్రాధాన్యత ఉంది. ధర్మం అంటే కేవలం పూజ చేయడం, దేవాలయాలు సందర్శించడం, ఆచారాలు పాటించడం మాత్రమే కాదు.. మనిషి తన బాధ్యతలు నిజాయితీగా నిర్వహించడం, ఇతరుల హక్కులు గౌరవించడం, కుటుంబాన్ని బాధ్యతతో నడిపించడం కూడా ధర్మంలో భాగమే. హిందూ సంప్రదాయంలో వివాహాన్ని పవిత్రమైన సంస్కారంగా భావిస్తారు. ప్రాణి భూమ్మీద పడినప్పటి నుంచి మరణించే వరకూ ముఖ్యమైన 16 సంస్కారాలు అనుసరిస్తారు. వాటిలో వివాహం కూడా ఒకటి. అగ్నిసాక్షిగా పెళ్లి చేసుకుని ఆఖరిక్షణం వరకూ ఆమెతోనే కలసి బతకాలన్నది శాస్త్రవచనం. పవన్ కళ్యాణ్ మొదటి భార్య నందిని. వారిద్దరూ ప్రేమించుకుని పెళ్లి చేసుకున్నారు. అయితే, పవన్, నందినిల మధ్య ప్రేమ ఎక్కువ కాలం నిలవలేదు. నందిని కూడా విశాఖపట్నంలోని ఒక సంపన్న కుటుంబానికి చెందినది. మొదటి భార్యకు విడాకులు ఇవ్వకుండానే రెండో పెళ్లి చేసుకున్నాడని ఆమె ఆరోపించింది. విశాఖపట్నం కుటుంబ న్యాయస్థానానికి వాంగ్మూలం ఇచ్చిన పవన్ కళ్యాణ్, తాను రేణు దేశాయ్‌ను వివాహం చేసుకోలేదని చెప్పారు. ఆ తర్వాత, పవన్ కళ్యాణ్ విడాకుల కోసం దరఖాస్తు చేసుకోగా, 2008లో నందినికి రూ. 5 కోట్ల భరణం చెల్లించి విడాకులు పొందారు.తన మొదటి భార్యతో విడిపోయి, 2012లో, ఈ జంట విడాకులు తీసుకుని విడిపోయారు.అయితే పవన్ కళ్యాణ్ నుండి రేణు దేశాయ్ కోట్ల రూపాయల భరణం అందుకోలేదని సమాచారం. దానికి బదులుగా, పవన్ కళ్యాణ్ ప్రతి నెలా వారి ఇద్దరు పిల్లల పోషణ ఖర్చులను చెల్లిస్తున్నట్లు తెలుస్తోంది. రేణు దేశాయ్ తన పేరు మీద కొన్ని ఆస్తులను రిజిస్టర్ చేయించుకున్నట్లు కూడా సినీ వర్గాల్లో ఇన్ సైడ్ టాక్.తన రెండవ భార్య రేణు దేశాయ్‌తో విడాకులు తీసుకునే ముందు, పవన్ కళ్యాణ్ 2010లో 'టీన్ మార్' సినిమా షూటింగ్ కోసం రష్యా వెళ్లారు. అక్కడ ఆయన మోడల్ అన్నా లెజ్నోవాను కలిశారు. 2012లో రేణు దేశాయ్‌కు విడాకులు ఇచ్చిన పవన్ కళ్యాణ్, 2013 ప్రత్యేక వివాహ చట్టం కింద అన్నా లేజనోవాను వివాహం చేసుకున్నారు. ఇప్పుడు ఆయన మూడవ వివాహం కూడా విడాకుల బాట పట్టింది. అన్నాతో పవన్ కళ్యాణ్ 13 ఏళ్ల వైవాహిక జీవితానికి తెరదించారు.కొందరు మాత్రం పవన్ కళ్యాణ్ విడాకులు తీసుకోవడానికి ఓ బలైమన కారణం ఉందంటూ పోస్ట్‌లు పెడుతున్నారు. అందులో మరీ ముఖ్యంగా తన రాజకీయపాలన కోసమే ఈ పని చేసినట్లు పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రజలకు సేవ చేయాలన్న ఒకే ఒక్క కారణంతో తన కుటుంబానికి దూరంగా ఉండాలనుకున్నాడని.. అందుకోసమే విడాకులు తీసుకున్నాడని పెద్ద ఎత్తున పోస్ట్‌లు పెడుతున్నారు.

ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు,



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 12 (విజన్ ఆంధ్ర బ్యూరో):కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బుధవారం తన క్యాంపు కార్యాలయంలో కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానంగా ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియపై సమీక్షించారు. ప్రతి డివిజన్‌లో ఇప్పటివరకు ఎంతమంది పట్టభద్రుల ఓటు నమోదు చేసుకున్నారు, ఇంకా ఎంతమంది నమోదు చేసుకోవాల్సి ఉంది అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ప్రతి పట్టభద్రుడికి ఓటు హక్కు ఆవశ్యకతను తెలియజేస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకునేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ఓటు నమోదు విషయంలో ఎవరికైనా సందేహాలు లేదా సమస్యలు ఉంటే వాటిని నివృత్తి చేసి, వీలైనంత ఎక్కువ మంది పట్టభద్రుల ఓట్లు నమోదు అయ్యేలా చూడాలని దిశానిర్దేశం చేశారు.ఓటు నమోదు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తనను సంప్రదించాలని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన కల్పిస్తూ, అర్హులైన పట్టభద్రులందరి ఓటు నమోదు పూర్తయ్యేలా సమన్వయంతో పనిచేయాలని కోరారు.

లీసర్వే ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలి

నవంబర్ నెలాఖరులోగా తొలి విడత రీసర్వే లక్ష్యాన్ని పూర్తి చేయాలి అదనపు కలెక్టర్ మధుమోహన్



గద్వాల నవంబర్ 11 (విజన్ ఆంధ్ర బ్యూరో)భూముల రీసర్వే ప్రక్రియను ప్రజలకు మేలు జరిగేలా, సానుకూల వాతావరణంలో పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని, నవంబర్ నెలాఖరులోగా తొలి విడత రీసర్వే లక్ష్యాన్ని పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ మధుమోహన్ అన్నారు.బుధవారం హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో భూముల రీసర్వే ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూముల రీసర్వే ప్రక్రియపై ఇప్పటికే పలుమార్లు సమావేశాలు నిర్వహించామని, ఉమ్మడి జిల్లాలలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ జిల్లా స్థాయి నుంచి మండల స్థాయి వరకు రెవెన్యూ అంశాలపై సమీక్షలు నిర్వహించామని తెలిపారు.రీసర్వే ఫలితాలు క్షేత్రస్థాయిలో ఎలా ఉన్నాయో తెలుసుకునేందుకు గ్రౌండ్ రిపోర్టులను సేకరిస్తున్నామని పేర్కొన్నారు. రీసర్వే సందర్భంగా ఎదురవుతున్న సమస్యలు, లోపాలు, వాటి పరిష్కార మార్గాలపై సమగ్రంగా చర్చిస్తున్నామని తెలిపారు.రీసర్వే ఎస్ఓపీని పకడ్బందీగా అమలు చేయాలని, భూముల రీసర్వేకు సంబంధించి రూపొందించిన ప్రామాణిక కార్యాచరణ విధానం (ఎస్ఓపీ)ను అధికారులు పక్కాగా అమలు చేయాలని మంత్రి సూచించారు.క్షేత్రస్థాయి నివేదికల ఆధారంగా అవసరమైన మార్పులు, సవరణలు చేపట్టాలని తెలిపారు. కేవలం ఉన్నతాధికారులను సంతృప్తిపరిచే నివేదికలు కాకుండా క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించేలా నివేదికలు ఉండాలని స్పష్టం చేశారు. నవంబర్ నెలాఖరులోగా ప్రతి జిల్లాలో తొలి విడతలో ఎంపిక చేసిన 70 గ్రామాలతో పాటు నక్షా లేని గ్రామాల్లో రీసర్వే ప్రక్రియను పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. రీసర్వే పనుల్లో అధికారులు పూర్తి బాధ్యతతో, చిత్తశుద్ధితో వ్యవహరించాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు.ప్రతి మండలంలో రీసర్వే కోసం అవసరమైన ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. అందుబాటులో ఉన్న లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. రీసర్వే పనులను వేగవంతం చేసేందుకు సర్వే బృందాల సంఖ్యను పెంచాలని తెలిపారు. రాబోయే ఏడాదిన్నర కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా మూడు విడతల్లో భూముల రీసర్వే ప్రక్రియను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఈ మేరకు జిల్లా కలెక్టర్లు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆదేశించారు.రీసర్వే జరిగే సమయంలో సంబంధిత గ్రామాల రైతులకు ముందుగానే సమాచారం అందించాలని, స్థానిక రైతుల సమక్షంలోనే సర్వే ప్రక్రియ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. రైతులకు ముందస్తుగా నోటీసులు జారీ చేయడంతో పాటు అవసరమైన కౌన్సెలింగ్ నిర్వహించాలని తెలిపారు.సర్వే నివేదికలపై అభ్యంతరాలు ఎలా సమర్పించాలి, ఎక్కడ సమర్పించాలి, ఏ విధంగా పరిష్కరించబడతాయి అనే అంశాలపై ప్రజలకు ముందుగానే అవగాహన కల్పించాలని ఆదేశించారు. రీసర్వే పూర్తయిన గ్రామాల్లో సర్వే వివరాలను ప్రజలకు తెలియజేస్తూ దండోరా వేయించాలని, ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించేందుకు అవకాశం కల్పించాలని తెలిపారు.ప్రజలకు రీసర్వే వివరాలు పూర్తిస్థాయిలో తెలియజేయాలని, వచ్చిన అభ్యంతరాలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు.రీసర్వే పూర్తయిన ప్రాంతాల్లో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను క్యూఆర్ కోడ్‌తో అందించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో భూముల సర్వే వివరాలు, రికార్డులు కచ్చితత్వంతో ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.అసైన్డ్ భూములకు సంబంధించి పట్టాలు అసలైనవా, నకిలీవా అనే అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని మంత్రి సూచించారు. పట్టా పొందిన వ్యక్తులే ప్రస్తుతం ఆ భూములపై ఆధీనంలో ఉన్నారా లేదా అనే విషయాన్ని నిర్ధారించాలని తెలిపారు. గతంలో ఒకరికి పట్టా ఇచ్చినప్పటికీ ప్రస్తుతం మరొకరు భూమిని అనుభవిస్తున్నట్లయితే, ప్రస్తుత అనుభవదారుడు అర్హుడా కాదా అనే అంశాన్ని నిబంధనల ప్రకారం పరిశీలించాలని ఆదేశించారు.పట్టాలో పేర్కొన్న విస్తీర్ణానికి, క్షేత్రస్థాయిలో ఉన్న భూమి విస్తీర్ణానికి మధ్య తేడాలు ఉన్నాయా అనే విషయాన్ని కూడా క్షేత్రస్థాయిలో సరిచూసుకోవాలని తెలిపారు.సాగునీటి చెరువులు, రహదారులు, కుంటలు, ఇతర అభివృద్ధి పనుల కోసం గతంలో భూసేకరణ చేసిన భూములకు సంబంధించిన సర్వే నంబర్లలో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రీసర్వే ప్రక్రియలో ఎలాంటి సమస్యలు పెండింగ్‌లో ఉండకుండా అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించాలని సూచించారు.రీసర్వేలో ఏ అధికారి అయినా అక్రమాలకు, అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, సస్పెన్షన్‌తో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని మంత్రి హెచ్చరించారు. ప్రజలకు భవిష్యత్తులో ఎలాంటి భూ వివాదాలు తలెత్తకుండా, రీసర్వే ప్రక్రియను నాణ్యతతో, పారదర్శకంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.గద్వాల ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీసీ లో అదనపు కలెక్టర్ పాల్గొని మాట్లాడారు.ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసరావు, సర్వే ఏడి నూకరాజు, వివిధ మండలాల తహసిల్దార్లు, తదితరులు, పాల్గొన్నారు.

భూ భారతి రీ-సర్వే అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మను చౌదరి



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 12 (విజన్ ఆంధ్ర బ్యూరో):బుధవారం భూభారతి రీ సర్వే ప్రక్రియపై రైతులకు, గ్రామస్తులకు పూర్తి అవగాహన కల్పించేందుకు బోగారం గ్రామం, కీసర మండలశీ లో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.భూ రికార్డులను అధునీకరించడం, సరిహద్దు వివాదాలను శాశ్వతంగా పరిష్కరించడం రైతులకు తమ భూములపై స్పష్టమైన హక్కులను కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూ భారతి రీ-సర్వే కార్యక్రమాన్ని చేపట్టింది అని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. రీ-సర్వే లో భాగంగా పాత రికార్డుల ఆధునీకరణ ఎలా జరగుతుందో వివరించారు 1954 నాటి పాత సర్వే రికార్డుల సమాచారాన్ని సేకరించి, ప్రస్తుత కొత్త రీ-సర్వే వివరాలతో సరిపోల్చి నవీకరిస్తారు.శాటిలైట్ సాంకేతికత ద్వారా ప్రతి భూభాగాని ఖచ్చితమైన భౌగోళిక కో-ఆర్డినేట్స్‌తో గుర్తించి, డిజిటల్ కో-ఆర్డినేట్స్‌తో కూడిన ప్రత్యేక నంబర్ కేటాయించి, రిజిస్టర్లలో నమోదు చేస్తారు అని తెలిపారు. ముందుగా గ్రామ సరిహద్దులు (పొలిమేరలు), ఊరి భాగాలు చెరువులు, ప్రభుత్వ భూములు మరియు పట్టా భూములను స్పష్టంగా వర్గీకరించి సరిహద్దులు ఖరారు చేస్తారు.ఏ రోజు ఏ సర్వే నంబర్లలో కొలతలు తీస్తారో రైతులకు ముందస్తుగా నోటీసుల ద్వారా సమాచారం అందిస్తారు. రోజుకు సుమారు 30 నుండి 40 ఎకరాల వరకు సర్వే పూర్తి చేస్తూ, నెల రోజుల్లో ఒక గ్రామాన్ని పూర్తిగా పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందించామని తెలియజేశారు.ఈ రీ- సర్వే వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలు వివరంగా తెలియజేశారు.సర్వే సమయంలోనే రైతుల సమక్షంలో 4 వైపులా మార్కింగ్ చేసి, సరిహద్దు సమస్యలు లేదా పొజిషన్ మార్పులు ఉంటే అక్కడికక్కడే వరిష్కరించుకునే అవకాశం ఉంటుంది.తల్లిదండ్రుల పేరు మీద ఉన్న భూములకు సంబంధించి కుటుంబ సభ్యుల మధ్య సరిహద్దు వివాదాలు రాకుండా సరిగ్గా పంపిణీ చేసుకోవడానికి ఇది ఉపయోగపడుతుంది. ఒక సర్వే నంబర్‌లోని అందరూ హాజరైతే ఒకరి స్థానంలో మరొకరు తప్పు సమాచారం ఇచ్చే అవకాశం ఉండదు. ఏమైనా సమస్యలు ఉంటే రీ-సర్వే సమయంలోనే లేదా తర్వాత అర్జీ పెట్టుకుని పరిష్కరించుకోవచ్చు.

రీ-సర్వే జరుగుతున్న సమయంలో ఆ సర్వే నంబర్‌కు సంబంధించిన ప్రతి ఒక్క రైతు ప్రత్యక్షంగా హాజరు కావాలి.ఒకవేళ పట్టాదారులు లేకపోతే వారి కుటుంబ సభ్యులు వచ్చి తమ భూములను చూపించవచ్చు.గ్రామ సభకు వచ్చిన వారు ఊరిలోని మిగతా రైతులకు కూడా ఈ సమాచారాన్ని తెలియజేసి సర్వే ప్రక్రియను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గ్రామస్థులకు/రైతులకు మనవి చేశారు.ఈ సదస్సు లో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి, కీసర ఆర్ డి ఓ, అడిషనల్ డైరెక్టర్ సర్వే ఆఫ్ లాండ్స్, కీసర ఎమ్ ఆర్ ఓ, సంబందిత అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అంబర్‌పేటలో ఈ నెల 14న శ్రీనివాస వైభవోత్సవం

ఏడు కొండల స్వామివారికి ఏడు విశేష సేవలు.. భక్తులందరికీ ఆహ్వానం



అంబర్‌పేట: నవంబర్ 11:శ్రీనిధి రియల్ ఎస్టేట్ అధినేత కొండూరి సురేష్ గుప్తా ఆధ్వర్యంలో, ఆచార్య ఆత్రేయ పర్యవేక్షణలో ఈ నెల 14వ తేదీ శనివారం అంబర్‌పేటలోని సురేష్ గుప్తా నివాస ప్రాంగణంలో శ్రీ శ్రీనివాస వైభవోత్సవాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఏడు కొండల స్వామివారికి ఏడు విశేష సేవలను సమర్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆచార్య ఆత్రేయ మాట్లాడుతూ..ఉదయం 5 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు జరిగే ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో శ్రీవారి సుప్రభాత సేవ, తోమాల సేవ, శ్రీవారి సన్నిధిలో విశేష పూజలు, తిరుమంజనం (అభిషేకం), కల్యాణోత్సవం, సహస్ర దీపాలంకరణ సేవ, తిరువీధి ఉత్సవం, ఏకాంత సేవ వంటి కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ వైభవోత్సవంలో స్వామివారిని వివిధ పుష్పాలు, పూజా అలంకరణలతో విశేషంగా అలంకరించి వేద మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాల నడుమ పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. స్వామివారి కల్యాణోత్సవం, దీపాలంకరణ, తిరువీధి ఉత్సవాలు భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించనున్నాయి.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామివారి కృపాకటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలనే సంకల్పంతో ఈ వైభవోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులందరూ కుటుంబ సమేతంగా విచ్చేసి స్వామివారి సేవల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.అనంతరం సుజాత సురేష్ గుప్తా మాట్లాడుతూకలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలనే పవిత్ర సంకల్పంతో శ్రీనిధి రియల్ ఎస్టేట్ ఆధ్వర్యంలో, ఆచార్య ఆత్రేయ గారి పర్యవేక్షణలో నవంబర్ 14వ తేదీన శ్రీ శ్రీనివాస వైభవోత్సవాన్ని నిర్వహిస్తున్నాం.తిరుమల తిరుపతి దేవస్థానంలో స్వామివారికి నిర్వహించే విశేష సేవలను భక్తులకు స్థానికంగానే దర్శించుకునే అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాంఈ ఉత్సవంలో సుప్రభాత సేవ నుంచి ఏకాంత సేవ వరకు స్వామివారికి ఏడు విశేష సేవలను నిర్వహించనున్నాం. ఉదయం 5 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమం రాత్రి 8 గంటల వరకు కొనసాగుతుంది.భక్తి, ఆధ్యాత్మికత, సంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ నిర్వహించే ఈ మహోత్సవంలో భక్తులందరూ పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి భక్తులు, స్థానిక ప్రజలు, ఆధ్యాత్మికవేత్తలు, పెద్దలు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేసారు. 15 తారీకు సాయంత్రం సహస్ర దీపోత్సవ కార్యక్రమాన్ని నేత్రపర్వంగా నిర్వహించనున్నట్టు తెలిపారు. సంప్రదించాల్సిన నెంబర్. సురేష్ గుప్తా.చీశీ..9989739893

ఒకే సమయంలో రెండు రాష్ట్రాల సమ్మిట్‌లు

హైదరాబాద్, నవంబర్ 11,తెలుగు రాష్ట్రాల మధ్య పారిశ్రామిక , పెట్టుబడుల సాధనలో సరికొత్త పోటీ వాతావరణం నెలకొంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు దాదాపు ఒకే సమయంలో మెగా పెట్టుబడుల సదస్సులు నిర్వహిస్తున్నాయి. తెలంగాణలోని రేవంత్ రెడ్డి సర్కారు హైదరాబాద్ వేదికగా నవంబర్ 12 నుంచి 14 వరకు మూడు రోజుల పాటు భారత్ సమ్మిట్ నిర్వహిస్తుండగా.. అటు ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నవంబర్ 12, 13 తేదీల్లో విశాఖపట్నం వేదికగా ప్రతిష్టాత్మక 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు ను నిర్వహిస్తోంది. రెండు రాష్ట్రాల సదస్సుల పేర్లు, వేదికలు వేరైనా.. వాటి అంతిమ లక్ష్యం మాత్రం ప్రపంచ పారిశ్రామిక దిగ్గజాలను ఆకర్షించి, వేల కోట్ల రూపాయల పెట్టుబడులను ఒడిసిపట్టడమే.ఒకే సమయంలో రెండు భారీ సమ్మిట్‌లు జరగనుండటంతో సహజంగానే కార్పొరేట్ వర్గాల్లో, మీడియాలో పోలికలు మొదలయ్యాయి. ఏ సమ్మిట్‌కు ఎలాంటి గ్లోబల్ దిగ్గజాలు హాజరవుతున్నారు? ఏ రాష్ట్రానికి ఎన్ని లక్షల కోట్ల విలువైన అవగాహన ఒప్పందాలు కుదురుతున్నాయి? అన్న విషయాలపై అంచనాలు సాగుతున్నాయి. హైదరాబాద్ సమ్మిట్‌కు అంతర్జాతీయ ప్రతినిధులతో పాటు జాతీయ స్థాయి కార్పొరేట్ నెట్‌వర్క్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం ఆహ్వానిస్తుండగా.. విశాఖ సదస్సుకు 59 దేశాల ప్రతినిధులు, 15 మంది విదేశీ మంత్రులు, భారత ఉపరాష్ట్రపతి, కేంద్ర వాణిజ్య మంత్రితో పాటు సుమారు 1,250 మందికి పైగా ప్రముఖులను రప్పించేలా ఏపీ ప్రభుత్వం భారీ నెట్‌వర్క్‌ను రంగంలోకి దించింది

వనపర్తి జిల్లాలో విద్యా విప్లవం

పెబ్బేరు మండలంలో వినూత్న ఎఫ్ఎల్ఎన్ ప్రయోగం! ఇన్‌ఛార్జ్ డీఆర్పీల ప్రత్యేక బోధనతో విద్యార్థుల్లో సరికొత్త ఉత్సాహం పీఎస్ అయ్యవారిపల్లిలో ఆకట్టుకున్న మురళీకృష్ణ మోడల్ పాఠం

వనపర్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 11 (విజన్ ఆంధ్ర)ప్రాథమిక పాఠశాల విద్యార్థుల్లో పునాది స్థాయి అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచడానికి వనపర్తి జిల్లా పెబ్బేరు మండల విద్యాశాఖ సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా వినూత్న అభ్యసన స్థాయి పెంపు కార్యక్రమాన్ని ఇక్కడ పకడ్బందీగా అమలు చేస్తున్నారు. మండల విద్యాధికారి (ఎంఈవో) జయరాములు మార్గదర్శనంలో చేపట్టిన ఈ ప్రత్యేక కార్యక్రమం విద్యార్థుల్లో అద్భుతమైన ఫలితాలను ఇస్తోంది.

ఽసొంత బడులను దాటి.. ఇతరులకు మార్గదర్శనం

సాధారణంగా ఉపాధ్యాయులు లేదా డీఆర్పీలు తాము పనిచేసే పాఠశాలలకే పరిమితం కావడం ఆనవాయితీ. కానీ, పెబ్బేరు మండలంలో ఈ సంప్రదాయానికి భిన్నంగా విప్లవాత్మక మార్పు తెచ్చారు. మండలంలోని నిపుణులైన డీఆర్పీలను వారు పనిచేస్తున్న సొంత పాఠశాలల్లో కాకుండా, ఇతర పాఠశాలలకు కేటాయించారు. ఈ ప్రత్యేక విధానంలో భాగంగా వారు ఆయా పాఠశాలలకు వెళ్లి, విద్యార్థులకు బోధనా అభ్యసన సామగ్రిని ఉపయోగించి ఆకర్షణీయమైన మోడల్ పాఠాలు బోధిస్తున్నారు. దీనివల్ల విద్యార్థుల్లో విషయ గ్రహణ శక్తి గణనీయంగా పెరుగుతోంది.

ఽఅయ్యవారిపల్లిలో ఆకట్టుకున్న మోడల్ పాఠం

ఽఈ వినూత్న బోధనలో భాగంగా తాజాగా పీఎస్ యాపర్ల పాఠశాలకు చెందిన నిపుణులైన డీఆర్పీ మురళీకృష్ణ.. పెబ్బేరు మండలం పీఎస్ అయ్యవారిపల్లి పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించారు. పిల్లల్లో ఎఫ్ఎల్ఎన్ సామర్థ్యాలను పెంపొందించేందుకు రకరకాల టీఎల్ఎం సామగ్రిని ఉపయోగించి ఆయన పాఠాలు చెప్పారు.

ఽఆటపాటలు, ప్రయోగాత్మక పద్ధతులతో సాగిన ఈ బోధన విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకుంది. పిల్లలు ఎంతో శ్రద్ధగా, ఆసక్తిగా పాఠాలు ఆలకించడమే కాకుండా, ఉత్సాహంగా ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ తరగతి గదిలో చురుగ్గా పాల్గొనడం విశేషం.



ఽమెరుగవుతున్న అభ్యసన ఫలితాలు

ఽఎంఈవో జయరాములు పర్యవేక్షణలో కొనసాగుతున్న ఈ వినూత్న కార్యక్రమం వల్ల ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులకు చదవడం, రాయడం, లెక్కలు చేయడం వంటి మౌలిక వసతులు పకడ్బందీగా అందుతున్నాయని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుస్తున్న ఈ ప్రయోగాత్మక బోధనా విధానం విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తోందని విద్యావేత్తలు ప్రశంసిస్తున్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

-టీఎన్జీవోస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో
-జిల్లా అధ్యక్షుడు జావీద్ అలీ



సంగారెడ్డి బ్యూరో, నవంబర్ :11(విజన్ ఆంధ్ర)టీఎన్జీవోస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ మారం జగదీశ్వర్ అధ్యక్షతన బుధవారం నాడు సంగారెడ్డి లో నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర, కేంద్ర సంఘం నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వివిధ జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, జిల్లా ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ ఎం.డి. జావీద్ అలీ మాట్లాడుతూ పీఆర్సీ అమలులో తీవ్ర జాప్యం జరుగుతున్నందున జిల్లా ఉద్యోగులు ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. ఉద్యోగుల ఆకాంక్షలను నెరవేర్చేలా పీఆర్సీ సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని కేంద్ర సంఘాన్ని కోరారు. అదేవిధంగా పొరుగు రాష్ట్రంలో సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించిన నేపథ్యంలో తెలంగాణ ఉద్యోగులకు కూడా సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేసేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న క్రీడలను విజయవంతం చేసేందుకు సంగారెడ్డి జిల్లా తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.జిల్లా ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కేంద్ర సంఘం దృష్టికి తీసుకువచ్చి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. కేంద్ర సంఘం ఏ పిలుపునిచ్చినా సంగారెడ్డి జిల్లా ఉద్యోగులు ముందుండి పోరాటాల్లో, కార్యక్రమాల్లో భాగస్వాములవుతారని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో టీఎన్జీవోస్ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం. హుస్సేని (ముజీబ్), అసోసియేట్ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, కస్తూరి వెంకటేశ్వర్లు, కోశాధికారి ఉమా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, అన్ని జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.సంగారెడ్డి జిల్లా తరఫున జిల్లా కార్యదర్శి వేల్పూరు రవి, కేంద్ర సంఘం మహిళా ఉపాధ్యక్షురాలు నిర్మల రాజ్ కుమారి రాథోడ్, కేంద్ర సంఘం బాధ్యులు గౌస్ హమ్మీ పాల్గొన్నారు.

మైరా క్లినిక్ ప్రారంభోత్సవంలో డిప్యూటీ సీఎం భట్టి తో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 11 (విజన్ ఆంధ్ర)తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క కాజీపేటలోనీ పెద్దబడి ప్రాంగణంలో నూతనంగా తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో,స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య , ఎంపీ కడియం కావ్య తో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు.అనంతరం రాష్ట్ర టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ నామిండ్ల శ్రీనివాస్ కుమార్తె డా. మౌనిక హనుమకొండ నక్కలగుట్టలో నూతనంగా ఏర్పాటు చేసిన మైరా క్లినిక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్లినిక్ డాక్టర్ మౌనిక కు అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రెడ్ క్రాస్ డైరెక్టర్ ఈవీ శ్రీనివాస్ కుమార్తె వివాహ సందర్భంగా శ్రీనివాస్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపి వారి కుమార్తెను ఆశీర్వదించారు. అనంతరం నియోజకవర్గంలోని పలు అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో , కూడా చైర్మన్ గుండు సుధారాణి, హన్మకొండ డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామిరెడ్డి, వరంగల్ డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయుబ్, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ సిలువేరు శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు, చైర్మన్లు,సర్పంచులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, నాయకులు కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బాలసముద్రం, కేయూసీలో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు డిప్యూటీ సీఎం కు ఎమ్మెల్యే నాయిని విజ్ఞప్తి

వెంటనే స్పందించిన ఉపముఖ్యమంత్రి టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీకి ప్రతిపాదనలు పంపి, మంజూరుకు ఆదేశం



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 11 (విజన్ ఆంధ్ర)వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో విద్యుత్ సరఫరాను మరింత మెరుగుపరిచి, నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించేందుకు హనుమకొండలోని బాలసముద్రం, కాకతీయ యూనివర్సిటీ (కేయూసీ) ప్రాంతాల్లో రెండు నూతన 132/33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేయాలని కోరుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు కి విజ్ఞప్తి చేశారు.హనుమకొండ, వరంగల్ పట్టణాలతో పాటు కాజీపేట ప్రాంతాల్లో పెరుగుతున్న జనాభా, నివాస, వాణిజ్య, విద్యా సంస్థలు, ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర మౌలిక వసతుల కారణంగా విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతోందని ఎమ్మెల్యే వివరించారు.ప్రస్తుతం ఉన్న 33 కేవీ ఫీడర్లపై అధిక భారం పడటంతో తరచూ విద్యుత్ అంతరాయాలు, సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయని, నిర్వహణ పనులు చేపట్టే సమయంలో ప్రత్యామ్నాయ ఫీడర్ల ద్వారా విద్యుత్ సరఫరా చేయడం కూడా ఇబ్బందిగా మారుతోందని తెలిపారు. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు భవిష్యత్తులో పెరిగే విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని బాలసముద్రం, కేయూసీ ప్రాంతాల్లో నూతన 132/33 కేవీ సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు అవసరమైన పరిపాలనాపరమైన అనుమతులు మంజూరు చేయాలని కోరారు.ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి విజ్ఞప్తిపై వెంటనే స్పందించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , సంబంధిత ప్రతిపాదనలను టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీకి పంపించి, రెండు సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు అవసరమైన అనుమతులు త్వరితగతిన మంజూరు చేయాలని కోరారు.

ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే బియ్యం విక్రయించాలి

బియ్యం అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌పై కఠిన చర్యలు
హెచ్చరికలు జారీచేసిన
జిల్లా అదనపు కలెక్టర్ మధుమోహన్



గద్వాల నవంబర్ 11 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం అదనపు కలెక్టర్ ఛాంబర్ జిల్లా అదనపు కలెక్టర్ మధుమోహన్ బుధవారంబియ్యం వ్యాపారులు, రైస్ మిల్లర్లతో సమావేశమై మాట్లాడారు. బియ్యం అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్, కృత్రిమ కొరత సృష్టించి దురుద్దేశంతో ధరలు పెంచే కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచనున్నట్లు తెలిపారు. బీపీటీ, కేఎన్ఎం రకం బియ్యాన్ని కేజీ రూ.66, ఆర్ఎన్ఆర్, తెలంగాణ సోనా రకం రూ.74, హెచ్ఎంటి, జెఎస్ఆర్ రకం రూ.79కు మాత్రమే విక్రయించాలన్నారు. రైస్‌మిల్లులు, గోదాములు, హోల్‌సేల్, రిటైల్ విక్రయ కేంద్రాల్లో పౌరసరఫరాలు, రెవెన్యూ, పోలీసు శాఖల సమన్వయంతో తనిఖీలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.అధిక లాభాల కోసం వ్యాపారులు కుమ్మక్కై బియ్యం సరఫరాను నిలిపివేయడం, ప్రభుత్వ బియ్యాన్ని అక్రమంగా దారి మళ్లించడం, తప్పుడు బిల్లులు లేదా రికార్డులతో అక్రమ వ్యాపారం నిర్వహించడం వంటి చర్యలకు పాల్పడితే సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చట్టం నిర్దేశించిన పరిస్థితులు, తగిన ఆధారాలు ఉన్న కేసుల్లో పీడీ చట్టం కింద నిర్బంధ చర్యల కోసం సంబంధిత సమర్థ అధికారికి ప్రతిపాదనలు సమర్పిస్తామని స్పష్టం చేశారు.బియ్యం వ్యాపారులు కొనుగోలు, అమ్మకాలు, నిల్వలకు సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, వర్తించే ప్రభుత్వ ఉత్తర్వులను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రజలు బియ్యం కొరతపై తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, అవసరానికి మించి కొనుగోలు చేసి నిల్వ చేసుకోవద్దని అదనపు కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో పౌరసరఫరాల శాఖ మేనేజర్ విమల, మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

యాసిర్, మిత్ర జాన్ బునియన్‌కు మౌలానా ఆజాద్ ఎక్సలెన్స్ అవార్డులు



హైదరాబాద్, నవంబర్ 11 (విజన్ ఆంధ్ర) : జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా ప్రముఖ విద్యావేత్తలు డా.షేక్ యాసిర్ ఐమన్, మిత్ర జాన్ బునియన్‌లకు మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఎక్సలెన్స్ అవార్డు-2026 ప్రదానం చేశారు. తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఉపాధ్యక్షులు ప్రొ.ఇటికల పురుషోత్తం ముఖ్య అతిథిగా పాల్గొని అవార్డులను అందజేశారు. తెలంగాణ మేధావుల ఫోరం అధ్యక్షుడు డా.రాజనారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ 25 ఏళ్లుగా విద్యారంగంలో వారు చేస్తున్న సేవలను గుర్తించి అవార్డులకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓయూ అడిషనల్ డైరెక్టర్ డా.అక్తర్ అలీ, డా.బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రొ.షకీలా కన్నం, ప్రొ.శ్రీరామ వెంకటేష్, జి.వేణుగోపాల్, బిచ్చుకారి సూర్య, మీగడ స్వప్న రాజేష్, కే.సందీప్ తదితరులు పాల్గొన్నారు.

డా. ఎం. శ్రీనివాస్ రెడ్డికి జాతీయ అవార్డు



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 11 (విజన్ ఆంధ్ర)వరంగల్‌లోని కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్)లో శారీరక విద్య (పిఇడి) విభాగాధిపతి, సహాయ ఆచార్యులు అయిన డా. ఎం. శ్రీనివాస్ రెడ్డికి, హైదరాబాద్‌కు చెందిన స్టార్ట్ అప్ శిక్షా ఇండియా ఫౌండేషన్, ఖేలో ఇండియా, స్కిల్ ఇండియా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ప్రతిష్టాత్మక డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ పురస్కారం-2026 (సర్టిఫికేట్ నెం. డిఎస్ఆర్ఎన్ఎ/2026/2546687) ప్రదానం చేసినట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తెలిపారు. సమాజం, దేశ ప్రగతికి ఆయన చేసిన అసాధారణమైన కృషి, అంకితభావం, నాయకత్వం, ప్రభావవంతమైన పనికి గుర్తింపుగా ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. మెరుగైన విద్యను, బలమైన భారతదేశాన్ని నిర్మించడానికి ఆయన నిబద్ధత, దార్శనికత, కృషి స్ఫూర్తిగా నిలుస్తాయని ఆయన నొక్కి చెప్పారు. 'ఉజ్వల భారత్ కోసం నేర్చుకోవడం, నిర్మించడం, ఎదగడం' అనేది ఈ ఫౌండేషన్ యొక్క ప్రధాన లక్ష్యం అని ప్రిన్సిపాల్ సగర్వంగా తెలిపారుకిట్స్ వరంగల్ యాజమాన్యం, ప్రిన్సిపాల్, అధ్యాపక సిబ్బంది మీ అద్భుతమైన విజయాలను అభినందిస్తూ, మీ భవిష్యత్ ప్రయత్నాలన్నింటిలోనూ నిరంతర విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్నారు.యువత ప్రయోజనం కోసం శారీరక విద్య రంగంలో 26 సంవత్సరాలకు పైగా వృత్తిపరమైన అనుభవం ఉన్న డాక్టర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి, కిట్స్ వరంగల్‌లో క్రీడా మౌలిక సదుపాయాల ఆధునీకరణకు గణనీయమైన కృషి చేశారు. యాజమాన్యం, ప్రిన్సిపాల్ మరియు ఆయన పరిశోధన పర్యవేక్షకుడైన ప్రొఫెసర్ పి. రమేష్ రెడ్డి గారి సమర్థవంతమైన మార్గదర్శకత్వంలో, ఆయన వినూత్న పద్ధతుల ద్వారా పరిశోధన మరియు విద్యా నైపుణ్యాన్ని చురుకుగా ప్రోత్సహించారు.ఈ సందర్భంగా, కిట్స్ కళాశాల యాజమాన్యం, ఫార్మర్ రాజ్య సభ ఎం.పి., కిట్స్ వరంగల్ చైర్మన్ కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు, కిట్స్ కోశాధికారి పి. నారాయణ రెడ్డి మరియు అదనపు కార్యదర్శి & హుస్నాబాద్ ఫార్మర్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి .. డాక్టర్ ఎం. శ్రీనివాస్ రెడ్డికి 'డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ నేషనల్ అవార్డు-2026' లభించినందుకు ఆయనను అభినందించి, ప్రశంసించారు.ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. కోమల్ రెడ్డి, పరిపాలనా అధికారి ప్రొఫెసర్ పి. రమేష్ రెడ్డి, డీన్లు, విభాగాధిపతులు, అసోసియేట్ ప్రొఫెసర్ & పీఆర్ఓ డాక్టర్ డి. ప్రభాకర చారి, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు మరియు కేఐటీఎస్‌డబ్ల్యూ శ్రేయోభిలాషులు ప్రతిష్టాత్మక జాతీయ పురస్కారం 2026ను అందుకున్నందుకు డాక్టర్ ఎం. శ్రీనివాస్ రెడ్డికి అభినందనలు తెలిపారు మరియు శారీరక విద్య, వృత్తిపరమైన అభ్యాసానికి ఆయన చేసిన విలువైన సేవలను ప్రశంసించారు. శుభాకాంక్షలు తెలిపారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు దరఖాస్తుల పరిశీలనకు సహకరించాలి

ఈ నెల 15వ తేదీలోగా ధ్రువపత్రాల పరిశీలన పూర్తి చేసుకోవాలి
రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసరావు

గద్వాల నవంబర్ 11 (విజన్ ఆంధ్ర బ్యూరో) మహబూబ్ నగర్‌రంగారెడ్డిహైదరాబాద్ పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గ ఓటరు నమోదు ప్రక్రియలో భాగంగా ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకున్న పట్టభద్రులు తమ ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియను సకాలంలో పూర్తి చేసుకోవాలని గద్వాల రెవెన్యూ డివిజనల్ అధికారి, సహాయ ఎన్నికల నమోదు అధికారి శ్రీనివాసరావు మంగళవారం, ఒక ప్రకటనలో తెలిపారు.భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఫారం-18 దరఖాస్తుల ప్రాథమిక స్వీకరణ గడువు నవంబర్ 6వ తేదీతో ముగిసిందని తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 22,985 ఫారం-18 దరఖాస్తులు అందగా,వాటిలో 8,613 దరఖాస్తులు ఆమోదించబడ్డాయని,మిగిలిన 14,372 దరఖాస్తులు సంబంధిత అధికారుల వద్ద పరిశీలన, విచారణ దశలో ఉన్నాయని వివరించారు.జిల్లాలోని 13 మండలాల తహసీల్దార్లను వారి పరిధిలో ఫారం-18 దరఖాస్తుల పరిశీలన, విచారణ నిమిత్తం నియమిత అధికారులుగా నియమించినట్లు తెలిపారు.పట్టభద్రుల ఓటరుగా నమోదు కావాలంటే దరఖాస్తుదారులు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి 31.10.2023 నాటికి డిగ్రీ లేదా గుర్తింపు పొందిన తత్సమాన విద్యార్హతను పొంది ఉండాలని, సంబంధిత పట్టభద్రుల నియోజకవర్గ పరిధిలో సాధారణ నివాసిగా ఉండాలని స్పష్టం చేశారు. దరఖాస్తుతో పాటు సమర్పించిన డిగ్రీ ధ్రువపత్రాలు, ఇతర అవసరమైన పత్రాల ప్రతులను ఒరిజినల్ ధ్రువపత్రాలతో సరిపోల్చి గెజిటెడ్ అధికారి ద్వారా ధ్రువీకరించి సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఇప్పటికే దరఖాస్తులు సమర్పించినప్పటికీ ధ్రువీకరించిన పత్రాల ప్రతులను జతచేయని వారు తమ సంబంధిత మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సంప్రదించి, ఒరిజినల్ డిగ్రీ ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు మరియు ఇతర అవసరమైన పత్రాలతో హాజరై పరిశీలన పూర్తి చేయించుకోవాలని సూచించారు.భారత ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం నవంబర్ 20వ తేదీ నాటికి ముసాయిదా ఓటర్ల జాబితా తయారీ, ముద్రణ ప్రక్రియ చేపట్టాల్సి ఉన్నందున, ఇప్పటివరకు ధ్రువపత్రాల పరిశీలన పూర్తి కాని దరఖాస్తుదారులు నవంబర్ 15వ తేదీలోగా సంబంధిత తహసీల్దార్ కార్యాలయాలను సంప్రదించి తమ పత్రాల పరిశీలన పూర్తి చేయించుకోవాలని కోరారు.అర్హులైన ప్రతి పట్టభద్రుడి పేరు ఓటర్ల జాబితాలో నమోదయ్యేలా, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిశీలన, విచారణ ప్రక్రియ సకాలంలో పూర్తయ్యేందుకు దరఖాస్తుదారులందరూ రెవెన్యూ అధికారులకు పూర్తి సహకారం అందించాలని రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.

ఎన్ఎంహెచ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కు రాజు గౌడ్



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 11 (విజన్ ఆంధ్ర):తెలంగాణ రాష్ట్రంలో గత 30 రోజులుగా జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులు 17వేల మంది వైద్య ఆరోగ్య ఆఫీసు, కలెక్టర్ కార్యాలయాల ఎదుట నిరవధిక నిరసన దీక్షలు చేస్తున్నప్పటికీ వైద్యాధికారులు, వైద్యశాఖ మంత్రి, రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంపై జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి జక్కు రాజు గౌడ్ తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం హనుమకొండ కలెక్టరేట్ ఎదుట ఎన్ హెచ్ఎం ఉద్యోగులు చేస్తున్న ధర్నా శిబిరాన్ని సందర్శించి మాట్లాడుతూ ఎన్ హెచ్ఎం ఉద్యోగుల క్రమబద్ధీకరణ చేయడం, వేతనాలు పెంచడం, ఉద్యోగులకు 180 రోజులు ప్రసూతి సెలవులు ఇవ్వడం, గత మూడు నెలలుగా బకాయి పడిన వేతనాలు చెల్లించడం లాంటి న్యాయబద్ధమైన డిమాండ్లను వీటిని వెంటనే పరిష్కరించాలని, లేకుంటే ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు సమ్మెకు రాష్ట్రవ్యాప్తంగా ఏఐటియుసి ప్రత్యక్ష మద్దతు పోరాటానికి దిగుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి, కాజీపేట మండల సిపిఐ కార్యదర్శి మాలోతు శంకర్, ఆల్ ఇండియా శాంతి సంఘీభావ సంఘం హనుమకొండ జిల్లా కార్యదర్శి దొమ్మాటి ప్రవీణ్ కుమార్, కుడి స్వామి, కొత్తగట్టు శ్యాంసుందర్, నాంపల్లి లక్ష్మయ్య,ఎన్ హెచ్ఎం ఉద్యోగుల రాష్ట్ర కోశాధికారి మొగిలి, నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి వంగాల రాజేంద్రప్రసాద్, డాక్టర్ అభినందన్ రెడ్డి, విజయ, చంద్రమౌళి, డాక్టర్ సంయుక్త, డాక్టర్ రేణుక, డాక్టర్ కవిత, ఆయా సరితా, ప్రమీల, ఏఎన్ఎం జ్యోతి,లావణ్య, సరిత, సంధ్య, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, జిహెచ్ఎంఎస్ ఉద్యోగులు, మిల్క్ బ్యాంకు ఉద్యోగులు, పల్లె దావకాన పి హెచ్ సి, పట్టణ దావకాన స్టాప్ నర్సులు ఏఎన్ఎంసి తదితరులు 300 మంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డికి బండి వేణుగోపాల్ ఘన స్వాగతం



నారాయణపేట, నవంబర్ 11 (విజన్ ఆంధ్ర) ప్రసవం అనంతరం రెండో బిడ్డకు జన్మనిచ్చి తొలిసారిగా నారాయణపేట నియోజకవర్గానికి విచ్చేసిన ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డికి నారాయణపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి వేణుగోపాల్ ఘన స్వాగతం పలికారు. బుధవారం ఎమ్మెల్యే నియోజకవర్గంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ఆయన ఆత్మీయంగా స్వాగతించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. రెండో బిడ్డకు జన్మనిచ్చి తల్లిగా కొత్త బాధ్యతలను స్వీకరించిన అనంతరం తొలిసారిగా నియోజకవర్గానికి వచ్చిన ఎమ్మెల్యేకు స్వాగతం పలకడం సంతోషంగా ఉందని బండి వేణుగోపాల్ పేర్కొన్నారు. ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆమెకు, కుటుంబ సభ్యులకు సంతోషం, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సంగారెడ్డి బ్యూరో, నవంబర్ :11(విజన్ ఆంధ్ర)సంగారెడ్డి నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన వివాహ వేడుకల్లో సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.నూతన దాంపత్య జీవితంలోకి అడుగుపెడుతున్న వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో నిండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వెంట మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, కుమార్, జీవీ శ్రీనివాస్, కసిని శ్రీకాంత్, మజీద్ తదితరులు పాల్గొన్నారు.

కాగజనగర్ డివిజన్ కాగజనగర్ ,బాలురు సిర్పూర్ టీ బాలికలు ఆశ్రమ పాఠశాలలో డిప్యూటీ డైరెక్టర్ ఆకస్మిక తనిఖీలు

విద్యార్థుల హాజరు, పదో తరగతి ప్రత్యేక ప్రణాళికపై సమీక్ష



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 11:(విజన్ ఆంధ్ర)కుమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజనగర్ డివిజన్ ఫరిదిలోని కాగజనగర్ సిర్పూర్ టీ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలను గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, విద్యార్థుల హాజరు, పదో తరగతి పరీక్షల సన్నద్ధత, క్రీడా రంగంలో విద్యార్థినుల ప్రతిభకు సంబంధించిన అంశాలను ఆయన పరిశీలించారుబిదసరా సెలవుల అనంతరం పాఠశాలలు పునఃప్రారంభమై దీపావళి పండుగ రావడం నేపథ్యంలో విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించి, విద్యార్థులందరూ క్రమం తప్పకుండా పాఠశాలలకు హాజరయ్యేలా చూడాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, బోధనలో నాణ్యతను పెంపొందిస్తూ నిర్దేశిత విద్యా లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలని తెలిపారు.బిపదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టిబిలిబిపదో తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన వంద రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు తీరును డిప్యూటీ డైరెక్టర్ సమీక్షించారు. విద్యార్థులకు సబ్జెక్టుల వారీగా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు ప్రణాళికాబద్ధంగా బోధన సాగించాలని, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలని తెలిపారుఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు , రాజేంద్ర ప్రసాద్, కన్నయ్య ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ట్రక్ పార్క్ స్థలాన్ని విక్రయించొద్దు..
భవిష్యత్తు తరాల అవసరాల కోసం కాపాడాలి

ప్రజా అవసరాలకు ఉపయోగపడే ఏకైక విశాలమైన స్థలం ట్రక్ పార్క్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఈ నెల 13న ట్రక్ పార్క్ వద్ద మీడియా సమావేశం నిర్వహించాలని అసోసియేషన్ సభ్యుల నిర్ణయం,



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నవంబర్ 12 (విజన్ ఆంధ్ర బ్యూరో):కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని కూకట్‌పల్లి, మూసాపేట ప్రాంతాలకు చెందిన వివిధ అసోసియేషన్ల సభ్యులు బుధవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును కలిసి ట్రక్ పార్క్ స్థలాన్ని విక్రయించకుండా కాపాడాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజా అవసరాల దృష్ట్యా ట్రక్ పార్క్ స్థలాన్ని పరిరక్షించాల్సిన ఆవశ్యకతపై ఎమ్మెల్యేకు వివరించారు.అనంతరం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, కూకట్‌పల్లి ప్రాంతంలో భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా మిగిలి ఉన్న ఏకైక విశాలమైన స్థలం ట్రక్ పార్క్ అని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కూకట్‌పల్లి ప్రాంత జనాభా దాదాపు 25 లక్షలకు చేరుకునే అవకాశం ఉందని, ఇప్పటికే హైరైజ్ భవనాల నిర్మాణంతో జనాభా వేగంగా పెరుగుతోందని తెలిపారు.భవిష్యత్తులో పెరిగే జనాభాకు అనుగుణంగా తాగునీటి అవసరాలు తీర్చేందుకు వాటర్ ట్యాంకులు, క్రీడా మైదానాలు, పార్కులు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి ప్రజా అవసరాలకు ఉపయోగపడే విలువైన స్థలాన్ని విక్రయించి ప్రజలకు దూరం చేయాలనే ప్రభుత్వ నిర్ణయం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎన్టీఆర్ నుంచి చంద్రబాబు నాయుడు, కిరణ్ కుమార్ రెడ్డి, వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వాల వరకు, అలాగే కేసీఆర్ పాలనలోనూ ప్రజా అవసరాల కోసం కేటాయించిన స్థలాలను పరిరక్షిస్తూ వచ్చారని గుర్తుచేశారు. ప్రస్తుతం ప్రజల భవిష్యత్తు అవసరాలను విస్మరించి ప్రభుత్వ భూములను విక్రయించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ఈ భూముల విక్రయం ద్వారా సుమారు రూ. 40 వేల కోట్ల ఆదాయం సమకూర్చుకుని ఢిల్లీకి పంపే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ప్రస్తుత అవసరాలతో పాటు రాబోయే తరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విలువైన ప్రభుత్వ స్థలాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ స్థలాలను పరిరక్షించుకోకపోతే భవిష్యత్తు తరాలకు ఏమి మిగులుస్తామని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో ఈ నెల 13వ తేదీన ట్రక్ పార్క్ స్థలం వద్ద మీడియా సమావేశం నిర్వహించి, ప్రజల తరఫున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ట్రక్ పార్క్ స్థలాన్ని విక్రయించకుండా కాపాడుకోవాల్సిన అవసరాన్ని ప్రజలకు వివరించి, ఈ ఉద్యమానికి ప్రజల మద్దతు కూడగట్టాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, కూకట్‌పల్లి, మూసాపేట నివాసుల అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసి నూతన చైర్మన్ రాజశేఖర్ రెడ్డికి శుభాకాంక్షలు

సామాన్య కార్యకర్తను గుర్తించిన అధిష్టానం
పార్టీ అభివృద్ధి కొరకు కృషి చేసిన కార్యకర్తకు న్యాయం
శాసనసభాపతి వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ గెలుపు కొరకు అహర్నిశలు కృషి
" ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తే గెలుపు తచ్చమని నిరూపించిన బిల్లపాటి రాజశేఖర్ రడ్డి
పులుమద్ది గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సిహెచ్ భుజంగం



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 11 (విజన్ ఆంధ్ర) : పార్టీని నమ్ముకొని పనిచేసిన ఏ కార్యకర్తకు కూడా అన్యాయం జరగదని పులుమద్ది గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సిహెచ్ భుజంగం అన్నారు. శాసనసభాపతి వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ గెలుపు కొరకు రాజశేఖర్ రెడ్డి పక్కా ప్రణాళిక బద్ధంగా పనిచేశాడని ఆయన గుర్తు చేశారు. బుధవారం బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి శివారెడ్డి పేట్ పిఎసిఎస్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన వికారాబాద్ జిల్లా విజన్ ఆంధ్ర ప్రతినిధి మాచన్నగారి గైబులు ముదిరాజ్ తో మాట్లాడారు. కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు అనే నానుడి అక్షరాల బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి కి వర్తిస్తుందని ఆయన స్పష్టం చేశారు. వికారాబాద్ మండల పరిధిలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్తను చైతన్యవంతం చేస్తూ సమన్వయంతో పక్కా ప్రకటించి ప్రణాళికతో ఎన్నికల వ్యూహ చతురతతో ముందుకు వెళ్లాడని ఆయన గుర్తు చేశారు. ప్రతిరోజు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు బలపడేందుకు కృషిచేసిన రాజశేఖర్ రెడ్డికి తగిన న్యాయం జరిగిందనడంలో ఎలాంటి సందేహం లేదని ఆయన పేర్కొన్నారు. పార్టీ కొరకు పనిచేసిన ప్రతి కార్యకర్తను అధిష్టానం తమ గుండెల్లో పెట్టుకొని చూసుకుంటుందని తెలిపేందుకు ఇదే నిదర్శనం అని గుర్తు చేశారు. రాబోవు ఏ ఎన్నికల్లోనైనా కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని పట్టుదలతో విశ్రమించకుండా పనిచేస్తే అధిష్టానం గుర్తిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి మహా పడిపూజ
అంబర్‌పేటలో ఆధ్యాత్మిక శోభ అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన రామకృష్ణ నగర్ ప్రాంగణం



హైదరాబాద్; నవంబర్ 11;బాగ్ అంబర్పేట్ రామకృష్ణ నగర్‌లో శ్రీధర్ రెడ్డి, సుజాత ఆధ్వర్యంలో, శ్రీనాథ్ రెడ్డి, శేఖర్ గురుస్వాముల పర్యవేక్షణలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హారతులు నిర్వహించి భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు.నాగారం పవన భక్త సమాజం ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి భక్తి గీతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అయ్యప్ప నామస్మరణ, భక్తి పాటలతో పరిసర ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తి గీతాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

బియ్యం ధరల నియంత్రణకు పటిష్ట చర్యలు,
నిర్ణయించిన గరిష్ట చిల్లర ధరలకే బియ్యం విక్రయించాలి,
అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు,
జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్,



నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, (విజన్ ఆంధ్ర): నవంబర్ 11, జిల్లా లో బియ్యం ధరలను నియంత్రిస్తూ, వినియోగదారులకు ప్రభుత్వం ఆమోదించిన ధరలకు నాణ్యమైన బియ్యం అందుబాటులో ఉండేలా జిల్లా యంత్రాంగం పటిష్టమైన చర్యలు చేపడుతోందని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నిర్ణయించిన గరిష్ట చిల్లర ధరల (ఎంఆర్‌పీ) కంటే అధిక ధరలకు బియ్యం విక్రయించే వ్యాపారులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ మేరకు బుధవారం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా ధరల పర్యవేక్షణ కమిటీ (డీపీఎంసీ) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో నిత్యావసర వస్తువుల ధరలు, మార్కెట్‌లో వాటి లభ్యత, బియ్యం ధరల నియంత్రణ, నిల్వల పరిస్థితి, వినియోగదారుల ప్రయోజనాల పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూవినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు పౌర సరఫరాల శాఖ జారీ చేసిన జి.ఓ.ఆర్.టి. నెం.26 మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో బియ్యం ధరలను నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా వివిధ రకాల బియ్యానికి 26 కిలోల ప్యాకెట్ బస్తాల విక్రయాల ప్రాతిపదికన కిలోకు గరిష్ట చిల్లర ధరలను కమిటీ నిర్ణయించిందని వెల్లడించారు.నిర్ణయించిన గరిష్ట చిల్లర ధరలు:బీపీటీ /కేఎన్ఎం రకం బియ్యం కిలో రూ. 66ఆర్ఎన్ఆర్ తెలంగాణ సోనా ▪ కిలో రూ. 74, హెచ్ఎంటీ జేఎస్ఆర్ కిలో రూ. 79,ఈ ధరలను రైస్ మిల్లర్లు, బియ్యం వ్యాపారులు గరిష్ట వినియోగదారు ధరలుగా అంగీకరించారని కలెక్టర్ తెలిపారు. 25, కిలోల ప్యాకెట్ బస్తాలపై నిర్దేశించిన ధరలను తప్పనిసరిగా ముద్రించాలని సూచించారు. హోల్‌సేల్, రిటైల్ వ్యాపారులు, సూపర్ మార్కెట్ల నిర్వాహకులు నిర్ణయించిన గరిష్ట ధరల కంటే అధికంగా వసూలు చేయరాదని స్పష్టం చేశారు. కేవలం బ్రాండ్ పేరు లేదా బ్రాండ్ విలువ ఆధారంగా ఒకే రకం బియ్యాన్ని అధిక ధరకు విక్రయించడానికి అనుమతి లేదన్నారు.రైస్ మిల్లర్లు ప్రతి నెలా కొనుగోలు రిటర్నులను సంబంధిత శాఖలకు సమర్పించాలని, ఏ1, ఏ2, బి చట్టబద్ధ రిజిస్టర్లు, అమ్మకపు ఇన్‌వాయిస్‌లు, కొనుగోలు బిల్లు వున్తకాలను నిర్దేశిత విధానంలో నిర్వహించాలని సూచించారు.వ్యాపారులందరూ జీఎస్టీ, తూనికలు మరియు కొలతలకు సంబంధించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు.బియ్యం ధరల నియంత్రణ నిబంధనల అమలును పర్యవేక్షించేందుకు పౌర సరఫరాలు, లీగల్ మెట్రాలజీ, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, టాస్క్‌ఫోర్స్ శాఖల అధికారులతో సంయుక్త బృందాలను ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని హోల్‌సేల్, రిటైల్ దుకాణాలు, బియ్యం విక్రయ కేంద్రాలు, ప్యాకింగ్ యూనిట్లలో ఆకస్మిక తనిఖీలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.ప్యాకెట్ బస్తాలపై ముద్రించిన గరిష్ట చిల్లర ధరలు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనే అంశాన్ని లీగల్ మెట్రాలజీ అధికారులు పరిశీలించాలని సూచించారు. ధరల లేబుళ్లలో అక్రమంగా మార్పులు చేయడం, తప్పనిసరిగాముద్రించాల్సినవివరాలనుముద్రించకపోవడం, నిర్ణీత గరిష్ట చిల్లర ధర కంటే అధిక ధరలను ముద్రించడం వంటి ఉల్లంఘనలకు పాల్పడితే సంబంధిత ప్యాకింగ్ యూనిట్లపై లీగల్ మెట్రాలజీ చట్టం–2009, ప్యాకేజ్డ్ కమోడిటీస్ నిబంధనలు–2011 ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా పేదలకు సరఫరా చేసే బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీసు శాఖతో సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అక్రమ నిల్వలు, రవాణా, ఇతర ప్రాంతాలకు తరలింపు వంటి కార్యకలాపాలకు పాల్పడే వారిని గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో స్థానిక వినియోగ అవసరాలకు సరిపడా బియ్యం, ధాన్యం నిల్వలు అందుబాటులో ఉండేలా కొనుగోళ్లు, నిల్వల స్థితిగతులను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ధాన్యం ఇతర జిల్లాలకు లేదా పొరుగు రాష్ట్రాలకు తరలిపోతున్నట్లు సమాచారం అందిన వెంటనే సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.స్థానిక మార్కెట్లలో బియ్యం కొరత ఏర్పడినా, ధరలు అసాధారణంగా పెరిగినా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి ధరలను పెంచే ప్రయత్నం చేసినా, నిబంధనలను ఉల్లంఘించినా వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షించేందుకు ధరల స్థిరీకరణ నిధి (పీఎస్ఎఫ్) మార్గదర్శకాల ప్రకారం అవసరమైన మార్కెట్ జోక్య చర్యలను పరిశీలించనున్నట్లు తెలిపారు.ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ట చిల్లర ధరలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, బియ్యం విక్రయ కేంద్రాల్లో ధరల వివరాలు వినియోగదారులకు స్పష్టంగా తెలిసేలా చర్యలు తీసుకోవాలనిఅధికారులను ఆదేశించారు. అధిక ధరలకు బియ్యం విక్రయిస్తున్నట్లు ఫిర్యాదులు అందిన వెంటనే విచారణ చేపట్టి, నిబంధనలను ఉల్లంఘించినవాపారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో వ్యవసాయ, మార్కెటింగ్, ఉద్యానవన, ఆయిల్‌ఫెడ్, మార్క్‌ఫెడ్, తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, లీగల్ మెట్రాలజీ శాఖల జిల్లా అధికారులు, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు, హోల్‌సేల్, రిటైల్ వ్యాపారుల ప్రతినిధులు పాల్గొన్నారు.

లేడీ డాన్ అరాచకాలు

హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 11 (విజన్ ఆంధ్ర)శాయంపేట రైల్వే గేట్ దగ్గర సర్వేనెంబర్ 306 భూతం కొమురయ్య మరియు భూతం కుమారస్వామి పట్టాదారులకు చెందిన ప్లాట్ నెంబర్ 50 మరియు 59 గల 2 ప్లాట్లను 3 గురు వ్యక్తులు మారిన తరువాత 1989 నుండి 2021 సం వరకు లింకు డాక్యుమెంటు చెక్ చేసుకోని పూర్తి ఎల్ఆర్ఎస్ కూడా చేయించి కాయిత ఇంద్రసేనారెడ్డి తన భార్య పేరు మీద 2021 సంలో 4 వ వ్యక్తిగా కొనుగోలు చేశారు శాయంపేట గ్రామానికి చెందిన ఒగిళిశెట్టి (బోల్లం) మాధవి మరియు వారిద్దరి కుమారులు వారి అనుచరులతో కలిసి ప్లాట్స్ దౌర్జన్యంగా ఆక్రమించుకుని గత 6 నెలల నుండి బోల్లం మోండయ్య పట్టెదారు కాకున్నా పట్టెదారు అనిచెప్పి 2019 సం. పాస్ బుక్ లో ఇండ్ల స్థలాలు గాపట్టా 2025 సం 1 డీ లో మేట్ట కుష్కి భూమిగా చూపించి తప్పుడు పత్రాలతో సబ్ రిజిస్టర్ అండతో సర్వేనెంబర్ 306/ సి/1 డాక్యుమెంట్స్ నెంబర్ .12629 / 2026 జిపిఏ ద్వారా సేల్ డెడ్ 12981/ 2026 చేసుకుని 400 గజంల స్థలాన్ని ఎల్ఆర్ఎస్ మరియు ఎం ఏ ఎల్ ఏ అమౌంట్ చెల్లించకుండా అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించి మున్సిపాలిటీ అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణం చేస్తూ. ప్రజల నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తూ మానసిక చిత్రహింసలకు గురిచేసి ప్రజలను భయ భ్రాంతులకు గురిచేస్తున్నారు. ఆమె సర్వేనంబర్ వేరు మాసర్వే నంబర్ వేరుఆమె పట్టేదారు వేరు మా పట్టేద్దారు వేరు వేరు వేరు అయినప్పటి. మా సర్వే నెంబర్ 306 ప్లాట్ లోకి వచ్చి లోకి నాదే ప్లాట్ అని గొడవచేస్తుందిఅడ్డుకోవడానికి వెళ్లిన మమ్మల్ని వికలాంగుడిని అని కనికరం లేకుండా తీవ్ర పదజాలంతో




దూషిస్తూ చేయి చేసుకోవడం తో పాటు రెండుసార్లు అర్ధరాత్రి మా ప్లాట్లు లో బోర్ వేస్తున్న సమయంలో అడ్డుకోవడానికి వెళ్లిన మాపై 3 సార్లు దాడిచేసి కారు అద్దం పగలగొట్టారు ఒగిళిశెట్టి (బోల్లం) మాధవి లేడీ డాన్ గా ప్రవర్తిస్తున్నారు1)లేడీ డాన్ అరాచకాలు. ఒగిళిశెట్టి (బోల్లం) మాధవి కి చెందిన ఎన్ వి రిపోర్ట్ లో అక్టోబర్ నెలలో తల్లిఇచ్చిన ఫిర్యాదు మేరకు హనుమకొండ పోలీస్ స్టేషన్లో పోక్సో కేసు తో పాటు చాలాకేసుల ఉన్నాయి మేం కూడా సుబేదారి పిఎస్ లో కేసు పెట్టాం ఎన్ వి రిపోర్ట్ లో గంజాయి మద్యం బీర్లు బిర్యానీ తో పాటు అనుచరులు ఎంజాయ్ చేస్తూ ఇల్లీగల్ దందా చేస్తూ కారంపొడి పెప్పర్ స్ప్రే తో పాటు కత్రలతో బెదిరిస్తున్నారు (బోల్ల) మాధవి,వారిద్దరి కుమారులు తిరుపతి, రామకృష్ణ, మేస్త్రి లక్ష్మన్ మరియు లక్ష్మన్ తండ్రి మరియు లక్ష్మన్ కుమారుడు తో పాటు 40 –50 మంది అనుచరులు భూమి యజమానుల నుండి కోట్ల రూపాయలు వసూలు చేసినారు అక్రమం గా కరెంట్ దొంగ కనెక్షన్ తో నిర్మాణం చేస్తున్నారు ఎవరైనా తిరగబడితే ఎస్సీ ఎస్టీ కేసు పెడతాను అని మహిళలపై దౌర్జన్యం చేస్తున్నారు అని బట్టలు చింపుకోవడం కాళ్లు చేతులు విరిగియాని . ఎక్రే మరియు ఎన్ఆర్ఐ లేకుండానే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ బ్యాండేజ్ వేసుకుని కేసుపెడతామని డబ్బులవసూలు చేస్తుంది పోలీసుల ముందే నన్ను చంపుతానని మమ్ములను కాలర్ బట్టి బెదిరించింది 50 లక్షలు కావాలి లేదంటే మీ అంతుచూస్తాను అర్ధరాత్రి పోలీస్ స్టేషన్ ముందు మాపై రాళ్లతో కర్రలతో పోలీసుల ముందే బెదిరించి నానబూతులు తిట్టారు,2)జరిగిన అక్రమం 2019 సం. 1 బి లో పై భూమి భూభారతి రికార్డుల ప్రకారం "నివాస స్థలము"గా నమోదు అయ్యి ఉంది3. నిబంధనల ఉల్లంఘన:రిజిస్ట్రేషన్ సమయంలో క్రింది నిబంధనలను పాటించలేదు, భూమి "నివాస స్థలం" కేటగిరీలో ఉంది నాలా ఎన్ ఏ ఎల్ ఏ పర్మిషన్ / ఎన్ఓసీ తీసుకోలేదని ఎల్ ఆర్ ఎస్(లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్) ఫీజు చెల్లించలేదు, డాక్యుమెంట్‌లో కేవలం సర్వే నెంబర్, పట్టాదారు పాస్‌బుక్ నెంబర్, ఖాతా నెంబర్ మాత్రమే వేసి రిజిస్ట్రేషన్ చేశారు. వారసత్వంగా ఎలా సంక్రమించినదో వివరాలు తెలుపలేదు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం వ్యవసాయ భూమిని నివాస స్థలంగా మార్చడానికి లేదా భూమిని లేఅవుట్‌గా రిజిస్ట్రేషన్ చేయడానికి నాలా మరియు ఎల్ఆర్ఎస్ తప్పనిసరి.నిబంధనలకు విరుద్ధంగా జరిగిన డాక్యుమెంట్ నెంబర్. 12629/ 2026 మరియు 12981/2026లను రద్దు చేసి తగు చర్యలు తీసుకొని, బాధ్యులైన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకొని కావున వీరితో ప్రాణ భయం ఉంది కావున వీరిపై వికలాంగుల చట్టం (ఆర్ పి డబ్ల్యూ డి ఆక్టివ్ –2016)ప్రకారం తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నామని తెలిపారు.

ఏంది ఈ బాగోతం రాజకుమారా..!

ఒక కమిషనర్ మందులు ఇచ్చిన తీరు మార్చుకొని రాజ్ కుమార్..!
అక్రమ నిర్మాణదారుల నుంచి దండుకుంటున్న పసుల్లా రాజా..! ఈ రాజుకుమార్











కాప్రా/ఓ.యు. నవంబర్ 11(విజన్ ఆంధ్ర ప్రతినిధి) ఆయన ఒక అధికారి కాదు ఒక నాటికి నేను కాదు..! ఒక చైర్మన్ కూడా కాదు కానీ కాప్రా టౌన్ ప్లానింగ్ విభాగంలో వసూళ్ల రాజా.. కేవలం కాంట్రాక్ట్ బేసిక్ లో తాత్కాలిక వర్కర్ గా పనిచేస్తున్న రాజ్ కుమార్ అనే ఈ వ్యక్తి అక్రమ నిర్మాణాల దారుల నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నాడు అన్న ఆరోపణలు గుప్పు మంటున్నాయి..! కాప్రా సర్కిల్ అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల వెలుస్తున్నయి అక్రమ నిర్మాణాలపై అనేక ఫిర్యాదులు వస్తున్న అధికారులు తూతూ మంత్రంగా నోటీసులు జారీ చేస్తున్నారు. అక్క నిర్మాణాల వద్ద అందిన కాడికి దండుకుంటూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారు ఇందుకు కాప్రా సర్కిల్ టౌన్ ప్లాంట్ విభాగం పనిచేసే కాంట్రక్ట్ వర్కర్ రాజ్ కుమార్ కీలకంగా వ్యవహరిస్తున్నారు ఈ వ్యవహారంపై మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి.

5జీ, డ్రోన్ సాంకేతికతలపై గీతం వర్సిటీ మూడు రోజుల కార్యశాల
నిపుణులతో సాంకేతిక అవగాహన.. ఆచరణాత్మక శిక్షణకు ప్రాధాన్యత

విశాఖపట్నం: అధునాతన సాంకేతికతలైన 5జీ కమ్యూనికేషన్, డ్రోన్ టెక్నాలజీలపై అధ్యాపకులు, విద్యార్థులు, పరిశోధకులకు అవగాహన కల్పించే లక్ష్యంతో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం మూడు రోజుల హైబ్రిడ్ కార్యశాలను నిర్వహించింది. ఈ నెల 9 నుంచి 11వ తేదీ వరకు స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ పరిధిలోని సీఎస్&ఎస్ఈ, ఏఐ&డీఎస్ విభాగాలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాయి. 5జీ కమ్యూనికేషన్, మానవరహిత వైమానిక వాహనాలు (యూఏవీలు), కృత్రిమ మేధస్సు (ఏఐ), ఎడ్జ్ కంప్యూటింగ్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాలపై సైద్ధాంతిక పరిజ్ఞానంతో పాటు ఆచరణాత్మక అనుభవాన్ని అందించడం కార్యశాల ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.కార్యశాలలో భాగంగా 5జీ ఆర్కిటెక్చర్, డ్రోన్ భాగాలు, వ్యవస్థలు, కమ్యూనికేషన్ టెక్నాలజీలు, ఏఐ ఆధారిత ఆబ్జెక్ట్ డిటెక్షన్, అటానమస్ నావిగేషన్, మిషన్ ప్లానింగ్ వంటి అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు. సాంకేతిక ప్రదర్శనలు, హ్యాండ్స్-ఆన్ శిక్షణ ద్వారా పాల్గొనేవారికి ప్రత్యక్ష అనుభవాన్ని అందించారు. స్మార్ట్ వ్యవసాయం, స్మార్ట్ నగరాలు, విపత్తు నిర్వహణ వంటి రంగాల్లో ఈ సాంకేతికతల వినియోగంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. 5జీ కమ్యూనికేషన్, యూఏవీ వ్యవస్థల పనితీరును అర్థం చేసుకోవడం, డ్రోన్ కార్యకలాపాలు, మిషన్ ప్రణాళికపై ఆచరణాత్మక అవగాహన పొందడం, ఏఐ, కంప్యూటర్ విజన్, ఎడ్జ్ కంప్యూటింగ్ సాంకేతికతలను సమన్వయం చేయడం వంటి అంశాలను ఈ కార్యశాలలో వివరించారు. అంతర్ విభాగ పరిశోధనలు, నూతన ఆవిష్కరణలు, భవిష్యత్ పరిశోధన అవకాశాలను గుర్తించేందుకు ఈ కార్యక్రమం దోహదపడింది.ఈ కార్యశాలలో ఐఐటీడీఎం కర్నూలుకు చెందిన డాక్టర్ ఎం. రవి కుమార్, డాక్టర్ పి. కిషోర్, డాక్టర్ కె. కృష్ణ నాయక్, ఐఐటీ ఖరగ్‌పూర్ నుంచి డాక్టర్ కె. జగదీష్, అహ్మదాబాద్ ఐఐటీఆర్‌పీఎం నుంచి డాక్టర్ అజిత్ కుమార్, బెంగళూరులోని ఐఐఎస్సీ ఆర్ట్ పార్క్ లీడ్ కన్సల్టెంట్ డాక్టర్ రవిరాజ్ సక్సేనా, చండీగఢ్ పీఈసీ డీమ్డ్ విశ్వవిద్యాలయం నుంచి డాక్టర్ సిమ్రన్ జిత్ సింగ్, గీతం విశ్వవిద్యాలయం నుంచి డాక్టర్ ఎన్.వి.ఆర్. స్వరూప్ కుమార్, డాక్టర్ కె. వెంకటేశ్వరరావు తదితర ప్రముఖ నిపుణులు పాల్గొని తమ విలువైన జ్ఞానాన్ని, అనుభవాలను పంచుకున్నారు.మూడు రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవడంతో పాటు ఆచరణాత్మక అనుభవాన్ని పొందేందుకు, 5జీ, డ్రోన్ టెక్నాలజీ రంగాల్లో వృత్తిపరమైన, పరిశోధనా అవకాశాలను అన్వేషించేందుకు ఈ కార్యశాల ఎంతగానో ఉపయోగపడిందని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు. జ్ఞానాభివృద్ధి, నైపుణ్యాల పెంపునకు దోహదపడే ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన గీతం విశ్వవిద్యాలయ యాజమాన్యానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

సస్పెన్షన్ లో రిటైర్మెంట్

విజయవాడ, నవంబర్ 11, ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు చెందిన 1996 బ్యాచ్ సీనియర్ ఐపీఎస్ అధికారి, అడిషనల్ డీజీపీ ఎన్. సంజయ్‌కు రాష్ట్ర ప్రభుత్వం షాక్ ఇచ్చింది. నిధుల దుర్వినియోగం, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆయన సస్పెన్షన్‌ను మరోసారి పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన వయోపరిమితి ప్రకారం పదవీ విరమణ పొందే 2027 మార్చి 31వ తేదీ వరకు లేదా ఆయనపై ఉన్న క్రిమినల్ విచారణ పూర్తయ్యే వరకు ఏది ముందైతే అది సస్పెన్షన్ వేటు కొనసాగుతుందని స్పష్టం చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్ అధికారిక జీవో జారీ చేశారు.గత ప్రభుత్వ హయాంలో ఏపీ సీఐడీ అడిషనల్ డీజీపీగా, అలాగే విపత్తు నిర్వహణ–అగ్నిమాపక సేవల శాఖ డీజీగా పనిచేసిన సమయంలో సంజయ్ భారీగా నిధుల మళ్లింపునకు పాల్పడ్డారని అభియోగాలు నమోదు అయ్యాయి. అగ్ని వెబ్ పోర్టల్ నిర్వహణకు కేటాయించిన ప్రభుత్వ నిధులను పక్కదోవ పట్టించడంతో పాటు, సీఐడీ చీఫ్‌గా ఎస్సీ, ఎస్టీ చట్టంపై పోలీసులకు శిక్షణ ఇచ్చేందుకు కేటాయించిన నిధుల్లో రూ. 1.15 కోట్లు దుర్వినియోగం చేశారనే ప్రాథమిక ఆధారాలు లభించాయి. దీంతో ఆల్ ఇండియా సర్వీసెస్ రూల్స్–1969 కింద ప్రభుత్వం ఆయనపై 2024 డిసెంబర్ 3న తొలిసారి సస్పెన్షన్ విధించింది.విజయవాడ ఏసీబీ 2024 డిసెంబర్ 24న సంజయ్‌పై అవినీతి నిరోధక చట్టం కింద క్రిమినల్ కేసు నమోదు చేసి విచారణను వేగవంతం చేసింది. దీనికితోడు సీనియర్ ఐఏఎస్ అధికారి కుమార్ విశ్వజిత్ నేతృత్వంలో ఆయనపై రెగ్యులర్ శాఖాపరమైన విచారణ కూడా కొనసాగుతోంది. కీలక సాక్షుల విచారణ కొనసాగుతుండటం, ఫొరెన్సిక్ ల్యాబ్ నివేదికలు ఇంకా రావాల్సి ఉండటంతో సమీక్షా కమిటీ సమావేశమై సస్పెన్షన్‌ను కొనసాగించాలని సిఫార్సు చేసింది

బడ్జెట్ లేకుండా సంక్షేమ పథకాలెందుకు..?

ఆర్భాటంగా ప్రారంభించి.. మధ్యలోనే నిలిపివేస్తారా.? చేనేత పథకాలకు నిధులేవి ? బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారు ? రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించాలంటున్న చేనేత కార్మికులు



గద్వాల నవంబర్ 11 (విజన్ ఆంధ్ర కరస్పాండెంట్)ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వాలు పథకాలను ప్రవేశపెట్టడం స్వాగతించదగిన విషయమే. అయితే ఏదైనా సంక్షేమ పథకాన్ని ప్రారంభించే ముందు దానికి అవసరమైన నిధులను బడ్జెట్‌లో కేటాయించి, నిరంతరంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలి. అందుకు విరుద్ధంగా ముందుగా ఆర్భాటంగా, అట్టహాసంగా పథకాలను ప్రారంభించి, ఆ తర్వాత నిధులు విడుదల చేయకుండా మధ్యలోనే నిలిపివేయడం వల్ల లబ్ధిదారుల్లో నిరాశ నెలకొంటోందని చేనేత కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్రంలో చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పలు పథకాలు నిధుల కొరతతో ఆశించిన స్థాయిలో అమలుకు నోచుకోవడం లేదని కార్మికులు ఆరోపిస్తున్నారు.త్రిఫ్ట్ ఫండ్ పథకం: 2025 మార్చిలో రెండేళ్ల కాలపరిమితితో ప్రారంభించిన ఈ పథకానికి ఇప్పటివరకు ఆశించిన స్థాయిలో నిధులు కేటాయించి విడుదల చేయలేదని కార్మికులు వాపోతున్నారు. కార్మికులు తమ ఆదాయంలో కొంత మొత్తాన్ని పొదుపు చేసుకుంటూ, ప్రభుత్వ సహకారంతో ఆర్థిక భరోసా పొందాలనే ఆశతో ఈ పథకంలో చేరారు. కానీ నిధుల విడుదల లేకపోవడంతో వారి ఆశలు నీరుగారుతున్నాయని అంటున్నారు.చేనేత భరోసా పథకం: 2024లో ప్రారంభించిన ఈ పథకానికి సైతం ఇప్పటివరకు పూర్తిస్థాయిలో బడ్జెట్ కేటాయింపులు, నిధుల విడుదల జరగలేదని కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.చేనేత బీమా పథకం: జియో ట్యాగింగ్ కలిగిన, త్రిఫ్ట్ ఫండ్ పథకంలో ఉన్న అర్హులైన చేనేత కార్మికులకు వయోపరిమితితో సంబంధం లేకుండా బీమా సదుపాయం కల్పించేలా ఈ పథకాన్ని అమలు చేశారు. అయితే ఎల్ఐసీకి ప్రభుత్వం చెల్లించాల్సిన ప్రీమియం సకాలంలో చెల్లించకపోవడంతో బీమా సదుపాయం నిలిచిపోయిందని కార్మికులు చెబుతున్నారు.ప్రభుత్వాలు సంక్షేమ పథకాలను ప్రకటించేటప్పుడు చూపించే ఉత్సాహం, వాటి అమలులోనూ కనిపించాలి. ఒకటి, రెండు నెలలు మాత్రమే ప్రీమియం చెల్లించి ఆ తర్వాత చేతులెత్తేయడం, నిధులు కేటాయించకుండా పథకాలను కాగితాలకే పరిమితం చేయడం వల్ల కార్మికులకు ఎలాంటి ప్రయోజనం చేకూరుతుందని వారు ప్రశ్నిస్తున్నారు.బహిరంగ సభల్లో అట్టహాసంగా ప్రకటించిన పథకాలకు బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడం, కేటాయించిన నిధులను సకాలంలో విడుదల చేయకపోవడం వల్ల చేనేత కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ హామీలపై ఎన్నో ఆశలు పెట్టుకున్న కార్మికులు నిధుల విడుదల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని అంటున్నారు.ముందు నిధులు.. ఆ తర్వాతే పథకాలు.. ఇదే ప్రభుత్వాల విధానంగా ఉండాలని చేనేత కార్మికులు కోరుతున్నారు. ఏ సంక్షేమ పథకాన్ని ప్రవేశపెట్టాలని నిర్ణయించినా, దానికి అవసరమైన పూర్తి స్థాయి బడ్జెట్‌ను ముందుగానే కేటాయించి, పథకం నిరంతరాయంగా అమలయ్యేలా కార్యాచరణ రూపొందించాలి. కేవలం ప్రకటనలకే పరిమితమై, మధ్యలో పథకాలను నిలిపివేయడం ప్రజల్లో ప్రభుత్వాలపై నమ్మకాన్ని దెబ్బతీస్తుందని పేర్కొంటున్నారు.ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం, సంబంధిత మంత్రులు, ఎమ్మెల్యేలు చేనేత కార్మికుల సమస్యలపై స్పందించి త్రిఫ్ట్ ఫండ్, చేనేత భరోసా పథకాలకు అవసరమైన నిధులు కేటాయించి విడుదల చేయాలని, పెండింగ్‌లో ఉన్న బకాయిలను చెల్లించాలని, చేనేత బీమా పథకాన్ని పునరుద్ధరించాలని కార్మికులు విజ్ఞప్తి చేస్తున్నారు.ఓట్ల కోసం హామీలు..ప్రచారం కోసం పథకాల ప్రకటనలు కాకుండా, కులవృత్తులను నమ్ముకుని జీవిస్తున్న చేనేత కార్మికుల కుటుంబాలకు నిజమైన ఆర్థిక భరోసా కల్పించేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

ట్రక్ పార్క్ స్థలాన్ని విక్రయించొద్దు..

భవిష్యత్తు తరాల అవసరాల కోసం కాపాడాలి

ప్రజా అవసరాలకు ఉపయోగపడే ఏకైక విశాలమైన స్థలం ట్రక్ పార్క్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఈ నెల 13న ట్రక్ పార్క్ వద్ద మీడియా సమావేశం నిర్వహించాలని అసోసియేషన్ సభ్యుల నిర్ణయం,



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నవంబర్ 12 (విజన్ ఆంధ్ర బ్యూరో):కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని కూకట్‌పల్లి, మూసాపేట ప్రాంతాలకు చెందిన వివిధ అసోసియేషన్ల సభ్యులు బుధవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును కలిసి ట్రక్ పార్క్ స్థలాన్ని విక్రయించకుండా కాపాడాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజా అవసరాల దృష్ట్యా ట్రక్ పార్క్ స్థలాన్ని పరిరక్షించాల్సిన ఆవశ్యకతపై ఎమ్మెల్యేకు వివరించారు.అనంతరం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, కూకట్‌పల్లి ప్రాంతంలో భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా మిగిలి ఉన్న ఏకైక విశాలమైన స్థలం ట్రక్ పార్క్ అని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కూకట్‌పల్లి ప్రాంత జనాభా దాదాపు 25 లక్షలకు చేరుకునే అవకాశం ఉందని, ఇప్పటికే హైరైజ్ భవనాల నిర్మాణంతో జనాభా వేగంగా పెరుగుతోందని తెలిపారు.భవిష్యత్తులో పెరిగే జనాభాకు అనుగుణంగా తాగునీటి అవసరాలు తీర్చేందుకు వాటర్ ట్యాంకులు, క్రీడా మైదానాలు, పార్కులు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి ప్రజా అవసరాలకు ఉపయోగపడే విలువైన స్థలాన్ని విక్రయించి ప్రజలకు దూరం చేయాలనే ప్రభుత్వ నిర్ణయం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎన్టీఆర్ నుంచి చంద్రబాబు నాయుడు, కిరణ్ కుమార్ రెడ్డి, వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వాల వరకు, అలాగే కేసీఆర్ పాలనలోనూ ప్రజా అవసరాల కోసం కేటాయించిన స్థలాలను పరిరక్షిస్తూ వచ్చారని గుర్తుచేశారు. ప్రస్తుతం ప్రజల భవిష్యత్తు అవసరాలను విస్మరించి ప్రభుత్వ భూములను విక్రయించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ఈ భూముల విక్రయం ద్వారా సుమారు రూ.40 వేల కోట్ల ఆదాయం సమకూర్చుకుని ఢిల్లీకి పంపే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ప్రస్తుత అవసరాలతో పాటు రాబోయే తరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విలువైన ప్రభుత్వ స్థలాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ స్థలాలను పరిరక్షించుకోకపోతే భవిష్యత్తు తరాలకు ఏమి మిగులుస్తామని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో ఈ నెల 13వ తేదీన ట్రక్ పార్క్ స్థలం వద్ద మీడియా సమావేశం నిర్వహించి, ప్రజల తరఫున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ట్రక్ పార్క్ స్థలాన్ని విక్రయించకుండా కాపాడుకోవాల్సిన అవసరాన్ని ప్రజలకు వివరించి, ఈ ఉద్యమానికి ప్రజల మద్దతు కూడగట్టాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, కూకట్‌పల్లి, మూసాపేట నివాసుల అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సోనియాగాంధీ జీవిత చరిత్రపై తెలుగు సినిమా తీస్తా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



సంగారెడ్డి బ్యూరో, నవంబర్ :11(విజన్ ఆంధ్ర)కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ ఆత్మకథ 'బీ లాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్' ఆధారంగా తెలుగులో సినిమా నిర్మిస్తానని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ప్రకటించారు. సంగారెడ్డిలో బుధవారం నాడు పీ యస్ ఆర్ గార్డెన్ లో నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సినిమాకు సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలే నిర్మాతలుగా వ్యవహరిస్తారని తెలిపారు.సోనియాగాంధీ జీవిత చరిత్రను ప్రజలకు సినిమా ద్వారా తెలియజేయాలన్నదే తన లక్ష్యమని జగ్గారెడ్డి పేర్కొన్నారు. ఇందిరాగాంధీ కోడలిగా, రాజీవ్ గాంధీ భార్యగా, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల తల్లిగా సోనియాగాంధీ జీవితంలోని ముఖ్య ఘట్టాలను సినిమాలో చూపిస్తానన్నారు. ఆమెది విజయవంతమైన రాజకీయ జీవితమని, దేశ రాజకీయాల్లో సోనియాగాంధీకి ప్రత్యేక గుర్తింపు ఉందని పేర్కొన్నారు.సోనియాగాంధీకి ప్రధానమంత్రి పదవిపై వ్యామోహం లేదని జగ్గారెడ్డి అన్నారు. భర్త రాజీవ్ గాంధీ మరణించిన అనంతరం ప్రధానమంత్రి అయ్యే అవకాశం ఉన్నప్పటికీ పీవీ నరసింహారావును ప్రధానిగా చేశారని గుర్తు చేశారు. యూపీఏ ప్రభుత్వం ఏర్పాటైన సమయంలో సోనియాగాంధీని ప్రధానిగా ఉండాలని అందరూ కోరినా, ఆమె మన్మోహన్ సింగ్‌ను ప్రధానమంత్రిగా ఎంపిక చేశారని తెలిపారు. ప్రధాని పదవిని వదులుకున్న సోనియాగాంధీ నిర్ణయం చరిత్రలో నిలిచిపోయిందన్నారు.ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీలు దేశం కోసం చేసిన ప్రాణత్యాగాలను సోనియాగాంధీ దగ్గరుండి చూశారని జగ్గారెడ్డి పేర్కొన్నారు. సముద్రం ఎంత లోతుగా ఉంటుందో కాంగ్రెస్ రాజకీయ వ్యవస్థ కూడా అంతటి లోతైనదని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలన్నది సోనియాగాంధీ కోరిక అని తెలిపారు.ఈ సినిమా నిర్మాణం కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి ప్రక్రియ ప్రారంభిస్తానని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా సినిమా షూటింగ్ ప్రారంభిస్తానని జగ్గారెడ్డి వెల్లడించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సినిమా నిర్మాణానికి అవసరమైన నిధులను సిద్ధం చేసుకోవాలని సూచించారు.

అర్హులైన లబ్ధిదారులకు చేయూత పింఛన్లు

జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 11 (విజన్ ఆంధ్ర) : అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి చేయూత పింఛన్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అధికారులను ఆదేశించారు. చేయూత పింఛన్ల మంజూరు ప్రక్రియ, వివిజి రామ్ జి పనులపై బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం పింఛన్ల మంజూరు ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలన్నారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనర్హత ఉన్న వారికి పింఛన్లు మంజూరు అయినట్లయితే సంబంధిత అధికారులపై విజిలెన్స్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వికలత్వంపై ఏమైనా అనుమానాలు ఉంటే క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. ప్రతి దరఖాస్తును పునఃపరిశీలించి పూర్తి నమ్మకంతో సమర్పించాలని ఆయన స్పష్టం చేశారు. పింఛన్ల దరఖాస్తుల పరిశీలన, అర్హతల నిర్ధారణ, మంజూరు ప్రక్రియలో ఎలాంటి తప్పులు జరగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.భూగర్భ జలాల పెంపునకు చర్యలు: జిల్లా కలెక్టర్‌నీటి కుంటలు, బోర్‌వెల్ రీచార్జ్, ఇంకుడు గుంతల నిర్మాణంతో భూగర్భ జలాల పెంపునకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.గ్రామీణ ప్రాంతాల్లో నీటి సమస్యను పరిష్కరించడం, భూగర్భ జలమట్టాన్ని పెంచడం, వర్షపు నీటిని సంరక్షించడం లక్ష్యంగా వివిజి రామ్‌జీ పథకం కింద వివిధ నీటి సంరక్షణ పనులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నీటి కుంటలు, ఇంకుడు గుంతల నిర్మాణం, బోర్‌వెల్ రీచార్జ్ వంటి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకటాచారి, జడ్పి సీఈఓ, ఇంచార్జి డీఆర్డిఓ సుధీర్, అదనపు డీఆర్డిఓ నర్సింలు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, మున్సిపాలిటీ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నిర్వహించే భారీ బహిరంగ సభ ప్రాంగణాన్ని కమిషనర్ ఆఫ్ పోలీస్ సాధన రష్మీ పెరుమాళ్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్ కే హైమావతి.



సిద్దిపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 11 (విజన్ ఆంధ్ర) సిద్దిపేట జిల్లా కలెక్టర్ కమిషనర్ ఆఫ్ పోలీస్ తో కలిసి నాగదేవత గుడికి సమీపంలో గల సీఎం బహిరంగ సభ కోసం ఎంపిక చేసిన ప్రాంతాన్ని, హెలిప్యాడ్ ను సందర్శించి మాట్లాడుతూ సభ ప్రాంగణంలో వేదిక, వివిపి లు, ప్రజా ప్రతినిధులుఅధికారులు, ప్రజలు, మీడియా కోసం ఏర్పాటు చేయవలసిన ఏర్పాట్లు పగడ్బందీగా చేయాలని, సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వీవిపీలు, అధికారుల వాహనాల పార్కింగ్, బందోబస్తు నిర్వహణ, ఈ బహిరంగ సభకు హాజరయ్యే భారీ సంఖ్యలో జనాలకు త్రాగునీరు మరియు ఇతర వసతులకు ఇబ్బంది కలగకుండా ప్రణాళిక ప్రకారం ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రత్యేక గ్యాలరీల భారీ కేడింగ్, విద్యుత్ సౌకర్యానికి ఇబ్బంది కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారుఈకార్యక్రమంలో సిద్దిపేట ఆర్డీవో సదానందం, సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, పోలీస్ శాఖ అధికారులు, రెవెన్యూ, ఆర్ అండ్ బి, విద్యుత్, గ్రామీణ అభివృద్ధి, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డైరెక్టర్ పదవి బాధ్యతలు అప్పగించిన అధిష్టానానికి ధన్యవాదాలు

రైతు పక్షపాతిగా రాత్రింబగళ్లు కృషి చేస్తాను రైతును రాజుగా చేసేందుకు కృషి శాసనసభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తోడ్పాటు అందించిన ఏఎంసీ నూతన చైర్మన్ బిల్లపాటి రాజశేఖర్ రెడ్డికి, వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బక్క యాదగిరికి కృతజ్ఞతలు శివారెడ్డి పెట్ పిఏసిఎస్ డైరెక్టర్ అంతిరెడ్డోల్ల ప్రభాకర్ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 11 (విజన్ ఆంధ్ర) : సంకల్పబలం మెండుగా ఉంటే ఏ కార్యాన్నైనా సులభంగా సాధించవచ్చు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి నమ్మిన బంటుగా కృషిచేసిన బిల్లపాటి రాజశేఖర్ రెడ్డికి సమంజస న్యాయం జరిగిందని శివారెడ్డి పెట్ పిఏసిఎస్ నూతన డైరెక్టర్ అంతిరెడ్డోల్ల ప్రభాకర్ రెడ్డి కొనియాడారు. బుధవారం ఆయన వికారాబాద్ జిల్లా విజన్ ఆంధ్ర ప్రతినిధి మాచన్నగారి గైబులు ముదిరాజ్ తో మాట్లాడారు. బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి పట్టువదలని విక్రమార్కుడిలా పని చేస్తాడని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మండల పరిధిలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్తను పార్టీని వీడకుండా ఐకమత్యంతో సమన్వయంతో ముందుకు నడిపించే ధీశాలని ఆయన ప్రశంసించారు. పిఏసిఎస్ డైరెక్టర్ పదవి రావడానికి పూర్తిగా సహాయ సహకారం అందించిన శాసనసభాపతి వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. శివారెడ్డి పెట్ పిఏసిఎస్ నూతన చైర్మన్ బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి కి వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బక్క యాదగిరి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ కమిషన్ నెంబర్ కాకి రంగనాథ్ ముదిరాజ్ ఏఎంసీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్ జెడ్పి టిసి మాజీ చైర్మన్ పట్లోళ్ల మైపాల్ రెడ్డి కౌన్సిలర్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్ నారాయణపూర్ ప్రవీణ్ కుమార్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిగా లక్ష్మీనారాయణకు పూర్తి అదనపు బాధ్యతలు జిల్లా కలెక్టర్ కె.హరిత



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 11:(విజన్ ఆంధ్ర)వరిపాలనా అవసరాల దృష్ట్యా జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణకు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కె.హరిత ఒక ప్రకటనలో తెలిపారు. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు లక్ష్మీనారాయణ జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తారని తెలిపారు.

ఆ రెండు పార్టీలు సైలెంట్

హైదరాబాద్, నవంబర్ 11,ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వైవాహిక జీవిత పరిణామాలపై అటు అధికార భాగస్వామి తెలుగుదేశం పార్టీ, ఇటు ప్రధాన ప్రతిపక్షం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ తమ శ్రేణులకు కఠిన సంయమన మార్గదర్శకాలను జారీ చేశాయి. నాయకుల వ్యక్తిగత వ్యవహారాలను రాజకీయాల్లోకి లాగవద్దని, ఎలాంటి అనుచిత పోస్టులు పెట్టవద్దని ఆ రెండు పార్టీలు హెచ్చరించాయి. అయితే, క్షేత్రస్థాయిలో ప్రధాన పార్టీలు హుందాతనం ప్రదర్శిస్తుంటే.. జనసేన ముసుగులో ఉన్న కొందరు సోషల్ మీడియా ఔత్సాహికులు, అభిమానులు మాత్రం పరిధిని అనవసరంగా రగిలిస్తూ వివాదాలను పెంచి పోషిస్తున్నారు.జనసేన పార్టీ సోషల్ మీడియా బలానికి, బలహీనతకు ప్రధాన కారణం అందులో అత్యధికులు సాధారణ సినీ అభిమానులే కావడం. వీరిలో చాలామందికి పార్టీ సంస్థాగత నియమావళి, రాజకీయ లక్ష్మణరేఖలపై ఎలాంటి స్పష్టమైన అవగాహన ఉండదు. అధికారిక పార్టీ గొడుగు కింద క్రమశిక్షణతో కాకుండా, వ్యక్తిగత ఖాతాల ద్వారా తాము పవన్ కల్యాణ్‌ను కాపాడుతున్నాం

రైతుల సంక్షేమమే లక్ష్యం పిఏసిఎస్ చైర్మన్ గా రాజశేఖర్ రెడ్డి,వైస్ చైర్మన్ గా మల్లేశం గౌడ్ ప్రమాణ స్వీకారం

శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి(విజన్ ఆంధ్ర) : రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతను ఇస్తూరైతులకు అండగా నిలవాలని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్,వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.బుధవారం వికారాబాద్ నియోజకవర్గం శివారెడ్డిపేట్ పిఏసిఎస్ (ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం) చైర్మన్ గా నూతనంగా నియమితులైన బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి,వైస్ చైర్మన్ మల్లేశం గౌడ్ ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ శాసనసభ స్పీకర్, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ హాజరై, నూతన చైర్మన్,వైస్ చైర్మన్, డైరెక్టర్లు కు హార్దిక శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. నూతన చైర్మన్ బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి ని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు.ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ సహకార సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ రైతులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.రైతులకు ఎరువులు, విత్తనాలు, రుణాలు సకాలంలో అందేలా చూడాలని,పిఏసిఎస్ ద్వారా గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. చైర్మన్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ,రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం అన్ని విధాలుగా సహకరిస్తానని, తనపై పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారు.నూతనంగా ఎన్నికైన సభ్యులు ధర్మపురం నాగేంద్రమ్మ, మాచాల సరిత, ఎం. సంగప్ప, డి. రమేష్, పట్లోళ్ల ప్రభాకర్ రెడ్డి, ఎం.డి. నైముద్దీన్,బోరెడ్డి రవీందర్ రెడ్డి, చాకలి భుజంగం,కొత్తగడి నర్సిములు,ధన్నారం నర్సిములు, ఎన్. గోవింద్ దాస్ నియమితులయ్యారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫైనాన్స్ కమిషన్ సభ్యులు రంగా రాజు, వికారాబాద్ ఏఎంసి చైర్మన్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ మల్లేశం, సత్యం సేటు , వికారాబాద్ పట్టణ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక

ఆదిలాబాద్ జిల్లా,నర్సాపూర్ గ్రామంలో పోలీసుల కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

- 90 ద్విచక్ర వాహనాలు, 4 ఆటోలు, 2 కార్ల తనిఖీ
- 85 ఈ-చలాన్ కేసుల్లో రూ.16,570/- జరిమానా చెల్లింపు
- ఎస్ హెచ్ ఓ ఇన్స్పెక్టర్ వి. ప్రవీణ్ కుమార్



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 11(విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం నర్సాపూర్ గ్రామంలో ఇచ్చోడ పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు గ్రామంలో ఉదయం 5 గంటల నుండి విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో భాగంగా సరైన ధ్రువపత్రాలు లేని 90 ద్విచక్ర వాహనాలు, 4 ఆటోలు, 2 కార్లను తనిఖీ చేసి వాహనదారులకు రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కల్పించారు. వాహనాల ఈ–చలాన్లను పరిశీలించగా 85 కేసులకు సంబంధించి రూ.16,570/– జరిమానాలను వాహనదారులు చెల్లించడం జరిగింది. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పోలీసులు సూచించారు. వాహనాలకు సంబంధించిన పత్రాలు, నంబర్ ప్లేట్లు సక్రమంగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. అదేవిధంగా యువత గంజాయి, ఇతర మాదకద్రవ్యాలు, గుడుంబా వంటి నిషేధిత పదార్థాలకు దూరంగా ఉండాలని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దని సూచించారు. గ్రామంలో ఎలాంటి అనుమానాస్పద లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలు జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోఎస్ఐ విష్ణు ప్రకాష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆదిలాబాద్ జిల్లా,లక్ష్మీపూర్ గ్రామంలో పోలీసుల కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

- 81 ద్విచక్ర వాహనాలు, 3 ఆటోలు, 2 ట్రాక్టర్ల తాత్కాలికంగా స్వాధీనం
- పత్రాలు లేని 6 వాహనాలు పోలీస్ స్టేషన్‌కు తరలింపు
- బెల్ట్ షాపులో 70 మద్యం బాటిళ్లు స్వాధీనం
- ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి
- అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలిలిజైనథ్ సీఐ జి. శ్రవణ్



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 11 (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా జైనథ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో జైనథ్ పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో విస్తృతంగా ఉదయం 5 గంటల నుండి తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో భాగంగా 81 ద్విచక్ర వాహనాలు, 3 ఆటోలు, 2 ట్రాక్టర్లను తనిఖీ చేశారు. సరైన వాహన పత్రాలు లేని 6 వాహనాలను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి, తదుపరి చర్యలు చేపట్టారు. అదేవిధంగా గ్రామంలోని బెల్ట్ షాపులో 70 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, వాహనాలకు సంబంధించిన పత్రాలను కలిగి ఉండాలని పోలీసులు సూచించారు. గ్రామాల్లో అక్రమ మద్యం విక్రయాలు, గంజాయి, ఇతర మాదకద్రవ్యాలు మరియు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జైనథ్ ఎస్ఐ పి. గౌతమ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ డివిజన్ స్థాయి క్రీడా ఎంపిక పోటీలు విజయవంతం




ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్11:(విజన్ ఆంధ్ర) గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని స్పోర్ట్స్ స్కూల్ గ్రౌండ్‌లో నిర్వహించిన ఆసిఫాబాద్ డివిజన్ స్థాయి క్రీడా ఎంపిక పోటీలు విజయవంతంగా ముగిశాయి. ఇూణూ చిరంజీవి మరియు జిల్లా క్రీడల అధికారి (ఐూ) మడావి షేకు పర్యవేక్షణలో ఈ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇూజమీూ ఉద్ధవ్ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యార్థుల జీవితంలో క్రీడలు ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని తెలిపారు. చదువుతో పాటు క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని పేర్కొన్నారు. క్రీడలు విద్యార్థుల ఏకాగ్రతను పెంచడంతో పాటు చదువులోనూ మెరుగైన ఫలితాలు సాధించేందుకు దోహదపడతాయని తెలిపారు. ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆసిఫాబాద్ డివిజన్ఇూణూ చిరంజీవి మాట్లాడుతూ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి అంబాజీ గారి ఆదేశాల మేరకు ఈ క్రీడా ఎంపిక పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచి ఎంపికైన క్రీడాకారులు తదుపరి జోనల్ స్థాయి పోటీలు మరియు ఎంపికల్లో ఆసిఫాబాద్ డివిజన్ తరపున ప్రాతినిధ్యం వహిస్తారని పేర్కొన్నారు. ఎంపికైన క్రీడాకారులను అతిథులు అభినందిస్తూ, జోనల్ స్థాయి పోటీల్లో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి ఆసిఫాబాద్ డివిజన్‌కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింబారావు, ౹ాణ మీనా రెడ్డి, ఉపాధ్యాయులు జంగు, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు బ్రహ్మం,౹ాణలు లక్ష్మణ్, కృష్ణమూర్తి, మంగావతి, సుభాష్, అరవింద్, ధనరాజ్, శ్రీనివాస్, పాండురంగ్, మహదు, కోచ్‌లు అరవింద్, తిరుమల్ తదితరులు పాల్గొన్నారు. క్రీడా ఎంపిక పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన అధికారులకు, పీడీలకు, ఉపాధ్యాయులకు, కోచ్‌లకు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

రైళ్ల వేళలు మార్చాలని డిఆర్ ఎం కు ప్రయాణికుల వినతి



మాగనూరు, నవంబర్ 11 (విజన్ ఆంధ్ర) : ప్రయాణికుల సౌకర్యార్థం రైళ్ల సమయాల్లో మార్పులు చేయాలని కోరుతూ రైల్వే అధికారులకు మాగనూర్ గ్రామస్తులు బుధవారం వినతిపత్రం సమర్పించారు. రైలు నంబర్ 67787 ప్రస్తుతం నడుస్తున్న సమయాన్ని మార్చి, ఉదయం 5 గంటలకు హైదరాబాద్‌కు బయలుదేరే విధంగా ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరారు. అదేవిధంగా రైలు నంబర్ 67788 రైలు వేళలను కూడా ప్రయాణికులకు అనుకూలంగా ఉండేలా మార్చాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఉన్న రైళ్ల సమయాల వల్ల ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, రైల్వే అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. రైళ్ల సమయాల్లో మార్పులు చేస్తే ప్రయాణికులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దండు సత్యప్ప, కడుచూర్ కృష్ణయ్య, సిపిఎం ఆంజనేయులు, వాకిటి శ్రీనివాసులు ,పెద్దింటి రాజు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయుడు



అలంపూర్ నవంబర్ 11 (విజన్ ఆంధ్ర బ్యూరో) : జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ చౌరస్తాలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అలంపూర్ శాసనసభ్యులు విజయుడు చేతుల మీదుగా అలంపూర్ మండలం, ఎర్రవల్లి మండలాలకు సంబంధించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మొత్తం 68 మంది లబ్ధిదారులకు రూ 68,07,888/– (రూ. 68 లక్షల 7 వేల 888 రూపాయలు) విలువైన చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ, ఆడపిల్లల వివాహాలకు అండగా నిలిచే ఈ పథకాలు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

భారత తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయం

- డాక్టర్ నరేష్ జాదవ్, అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస్ రెడ్డి

ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138వ జయంతి వేడుకలు

ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 11 (విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో భారత స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ముఖ్య అతిథితు లు గా ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్, ఆదిలాబాద్ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస్ రెడ్డి,మాజీ డీసీసీ అధ్యక్షులు సాజిద్ ఖాన్, మాజీ డీసీసీ జనరల్ సెక్రటరీ గంద్రత్ సుజాత, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ తనదైన చెరగని ముద్ర వేశారని, మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ వంటి జాతీయ నాయకులతో కలిసి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పలుమార్లు జైలు జీవితాన్ని అనుభవించినప్పటికీ దేశ స్వాతంత్ర్యం కోసం తన పోరాటాన్ని కొనసాగించారని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం అనంతరం భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి, దేశ విద్యారంగ అభివృద్ధికి బలమైన పునాదులు వేశారని కొనియాడారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరికీ విద్య అందుబాటులో ఉండాలని, 14 సంవత్సరాల లోపు పిల్లలకు ఉచిత నిర్బంధ విద్య అందించాలని, మహిళా విద్య, సాంకేతిక విద్య, ఉన్నత విద్యకు ప్రాధాన్యత కల్పించాలని ఆయన కృషి చేశారని తెలిపారు.దేశంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంలో ఆయన పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. మత సామరస్యం, జాతీయ సమైక్యత, లౌకికవాదం, భిన్నత్వంలో ఏకత్వం వంటి గొప్ప విలువలకు మౌలానా ఆజాద్ ప్రతీకగా నిలిచారని, ఆయన ఆశయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని డాక్టర్ నరేష్ జాదవ్ పేర్కొన్నారు. భారతదేశ విద్యా, సాంస్కృతిక రంగాలకు ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ఆయన జన్మదినమైన నవంబర్ 11వ తేదీని జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకోవడం ఆయనకు దేశం అందిస్తున్న గౌరవమని తెలిపారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి జీవితం, దేశభక్తి, విద్యారంగానికి ఆయన చేసిన సేవలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాల సాధనకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని నరేష్ జాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఖిజర్ పాషా, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ విభాగ వైస్ ప్రెసిడెంట్ దుర్గం



శేఖర్, అదిలాబాద్ ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్ రావు,అదిలాబాద్ జిల్లా ఎస్సి విభాగం అధ్యక్షులు పరమేశ్వర్, రాష్ట్ర ఎస్టీ విభాగ ఉపాధ్యక్షులు సేద్మకి ఆనంద్ రావు, ఆదిలాబాద్ జిల్లా ఫ్రంటల్ ఆర్గనైజేషన్ కోఆర్డినేటర్ దేరా కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఆఫీసు ఇంచార్జ్ గౌలి సంజీవ్ కుమార్, ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ అధ్యక్షులు దేవుతాడే మంగేష్, ఆదిలాబాద్ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు మోతి రామ్, ఆదిలాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ నాహీద్, కలీం, శ్రీలేఖ ఆదివాసి, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీలు సెక్రటరీలు, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగ నాయకులు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వార్డు ప్రెసిడెంట్లు ప్రజాప్రతినిధులు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జిల్లా కలెక్టరేట్లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

- జిల్లా అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు

గద్వాల నవంబర్ 11 (విజన్ ఆంధ్ర బ్యూరో) : మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాలు, ఆదర్శాలను భావితరాలు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు అన్నారు. బుధవారం భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహించుకుంటున్న నేపథ్యంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గద్వాల ఐడిఓసి వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా,గొప్ప విద్యావేత్తగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.విద్య ద్వారానే వ్యక్తి వికాసం, సమాజ పురోగతి, దేశాభివృద్ధి సాధ్యమవుతాయని బలంగా విశ్వసించిన మహనీయుడు ఆజాద్ అని కొనియాడారు.మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి అయిన నవంబర్ 11ను ఆయన విద్యా రంగానికి అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా 11 ఏళ్ల పాటు పనిచేసిన మౌలానాకు మరణాంతరం 1992లో భారతరత్న పురస్కారం



లభించిందన్నారు.మౌలానా అరబిక్,ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పర్షియన్, బెంగాలీ తదితర అనేక భాషల్లో ప్రావీణ్యత పొందారన్నారు. హిందూ,ముస్లిం ఐక్యత ఆధారంగా ఆల్ బలగ్ అనే పత్రికను ప్రారంభించి భారత జాతీయ వాదిగా పేరుగాంచారన్నారు.ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని, దేశ స్వాతంత్ర్యం కోసం విశేష పోరాటం సాగించారని పేర్కొన్నారు.ఆజాద్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని విద్యా అభివృద్ధి,ఐక్యత, సమానత్వం, సామాజిక అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, మైనారిటీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి సయ్యద్ అక్బర్ పాషా,జిల్లా అధికారులు,పలువురు ప్రజాప్రతినిధులు, ముస్లిం మైనారిటీ సంఘాల నేతలు,తదితరులు పాల్గొన్నారు.

మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- ఘనంగా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు.
- జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను.



నారాయణపేట ప్రతినిధి, నవంబర్ 11 (విజన్ ఆంధ్ర) : మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ విద్యారంగ అభివృద్ధికి తమవంతు కృషి చేయాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను పిలుపునిచ్చారు. బుధవారం భారత తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కలెక్టరేట్ లో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ఎస్‌డీసీ రాజేందర్ గౌడ్‌తో కలిసి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుడిగా, దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారతదేశానికి విశిష్ట సేవలందించారని కొనియాడారు. దేశంలో విద్యావ్యవస్థ బలోపేతానికి, విద్యావకాశాల విస్తరణకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. విద్య ద్వారానే వ్యక్తి వికాసం, సమాజ అభివృద్ధి, దేశ ప్రగతి సాధ్యమవుతాయని అన్నారు. జాతీయ సమైక్యత, మతసామరస్యం, సమానత్వం వంటి ఉన్నత విలువల కోసం మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన కృషి నేటి తరానికి ఆదర్శప్రాయమని తెలిపారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్య అందుబాటులో ఉండాలన్న ఆయన ఆశయాన్ని ముందుకు తీసుకెళ్లాలని, విద్య ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ విద్యారంగ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డీసీ రాజేందర్ గౌడ్, జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ అధికారి ఎం.ఏ. రషీద్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, జిల్లా మత్స్యశాఖ అధికారి రెహమాన్, వివిధ శాఖల అధికారులు, మైనార్టీ సంక్షేమ శాఖ సిబ్బంది రషీద్, షమీమ్, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత

- ప్రతి 15 రోజులకు ఒకసారి ప్రణామ్ డే కేర్ సెంటర్‌లో సీనియర్ సిటిజన్ల కేసుల విచారణ చేపట్టాలి.
- డే కేర్ సెంటర్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్.




నారాయణపేట, నవంబర్ 11 (విజన్ ఆంధ్ర) నారాయణపేట పట్టణంలోని పాత ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహిస్తున్న ప్రణామ్ డే కేర్ సెంటర్‌ను బుధవారం జిల్లా కలెక్టర్ ప్రియాంక సందర్శించారు. సెంటర్ లో వృద్ధులకు కల్పిస్తున్న సౌకర్యాలు, భోజన వసతులు, ఆరోగ్య సంరక్షణ, వారి సంక్షేమానికి సంబంధించిన అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డే కేర్ సెంటర్‌లోని వృద్ధులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న భోజన సదుపాయాలు, వైద్య సేవలు, ఇతర సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. వృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని, వారి ఆరోగ్య సంరక్షణతో పాటు సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.

అనంతరం తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల పోషణ సంక్షేమ చట్టం కింద నమోదైన పెండింగ్ కేసుల వివరాలను అధికారులతో సమీక్షించారు. సీనియర్ సిటిజన్లకు న్యాయపరమైన సేవలు మరింత చేరువ చేయడంతో పాటు, వారి సమస్యలకు సత్వర పరిష్కారం లభించేలా ప్రతి 15 రోజులకు ఒకసారి ప్రణామ్ డే కేర్ సెంటర్‌లోనే సీనియర్ సిటిజన్ల కేసులపై విచారణ నిర్వహించాలని రెవెన్యూ డివిజనల్ అధికారి ని ఆదేశించారు.వృద్ధులు తమ హక్కులను పరిరక్షించుకునేలా, చట్టపరంగా వారికి కల్పించిన సౌకర్యాలు, సేవలు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. వృద్ధుల పట్ల గౌరవభావంతో వ్యవహరిస్తూ, వారి ఆరోగ్యం, భద్రత, సంక్షేమానికి ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సమర్థవంతంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. వృద్ధుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ వారికి సకాలంలో న్యాయం అందించడం ప్రభుత్వ ప్రాధాన్యతల్లో భాగమని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే డే కేర్ సెంటర్ లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని, కంటి చూపు సమస్య తో ఇబ్బంది పడుతున్న వృద్ధులను హైదరాబాద్ లోని సరోజినిదేవి కంటి ఆస్పత్రికి తరలించి కంటి ఆపరేషన్ చేయించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్ కు సూచించారు. అనంతరం పక్కనే ఉన్న పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి అక్కడ అందుతున్న వైద్య సేవల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీ డబ్ల్యు ఓ రాజేందర్ గౌడ్, డే కేర్ సెంటర్ పర్యవేక్షకుడు సాయి, సిబ్బంది పాల్గొన్నారు.

వెంకటాపురం మండల టీయస్ సిపీఎస్ ఈయునూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

వెంకటాపురం నవంబర్ 11 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ వెంకటాపురం మండల నూతన కమిటీని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఉద్యోగ, ఉపాధ్యాయ మిత్రుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికల కార్యక్రమానికి జిల్లా కమిటీ అధ్యక్షులు అన్నవరం రవికాంత్ జిల్లా కమిటీ నాయకురాలు వి. వనజ గారు హాజరై నూతన కమిటీకి అభినందనలు తెలియజేశారు. ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర కమిటీ సభ్యులు జి. సంజీవ్,మరియు బొల్లె శీను వ్యవహరించి, వారి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన మండల కమిటీ మండల అధ్యక్షులు: బోడెబోయిన జయరాం ఉపాధ్యక్షులు: గగ్గూరి ప్రవీణ్ ప్రధాన కార్యదర్శి: కట్టం రామ్మూర్తి అసోసియేట్ అధ్యక్షులు: వినయ్ పాల్ రెడ్డి కోశాధికారి రౌతు రాజు కార్యదర్శులుగా బి నాగమణి, జింకీలాల్ మీడియా ప్రతినిధిగా: కారం రాంబాబులి ఈ సందర్భంగా జిల్లా కమిటీ అధ్యక్షులు అన్నవరం రవికాంత్ , వి. వనజ మాట్లాడుతూ సీపీఎస్ ఉద్యోగులందరూ ఐక్యంగా ఉండి పాత పెన్షన్ విధానం సాధన కోసం ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. నూతన మండల అధ్యక్షులు బోడెబోయిన జయరాం మాట్లాడుతూ, సీపీఎస్ విధానం ఉద్యోగుల భవిష్యత్తు ఆర్థిక భద్రతకు ఆందోళన కలిగిస్తోందని, పాత పెన్షన్ విధానం ఓపీఎస్ పునరుద్ధరణే ఉద్యోగుల ప్రధాన ఆకాంక్ష అని పేర్కొన్నారు. మండలంలోని ప్రతి సీపీఎస్ ఉద్యోగిని సంఘంలో



భాగస్వామిని చేసి, ఉద్యోగుల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. నవంబర్ 17న నిర్వహించనున్న సామూహిక ధర్మదీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రతి ఉద్యోగ, ఉపాధ్యాయ మిత్రునికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యోగ, ఉపాధ్యాయ మిత్రులు నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ప్రధాన లక్ష్యాలు.. సీపీఎస్ విధానాన్ని రద్దు చేయించడం.పాత పెన్షన్ విధానం ఓపీఎస్ పునరుద్ధరణ.సీపీఎస్ ఉద్యోగులందరినీ ఐక్యం చేయడం.ఉద్యోగుల హక్కులు, భవిష్యత్తు ఆర్థిక భద్రత కోసం పోరాటం. సంఘాన్ని మండల స్థాయిలో బలోపేతం చేసేయడం. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ గ్రామపంచాయతీ శాఖమరియు ఉపాధ్యాయ విద్యాశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు..

చౌక ధరలకే జనరిక్ ఔషధాలు లభ్యం....

- జిల్లా కలెక్టర్ కె.హరిత



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 11:(విజన్ ఆంధ్ర) : జనరిక్ మెడికల్ షాపుల ద్వారా రోగులకు చౌక ధరలకే ఔషధ మందులు లభిస్తాయని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటుచేసిన జనరిక్ మెడికల్ షాపును ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ వెంకట్, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు కిరణ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జెనరిక్ మెడికల్ షాపుల ద్వారా ప్రజలకు 20 శాతం నుండి 80 శాతం వరకు రాయితీతో కూడిన నాణ్యమైన మందులు తక్కువ ధరలకే లభిస్తాయని తెలిపారు. ప్రజలు, రోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

దేశంలో విద్యా రంగ అభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్...

- జిల్లా కలెక్టర్ కె.హరిత



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్11:(విజన్ ఆంధ్ర) దేశంలో విద్యా రంగ అభివృద్ధికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన కృషి చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. బుధవారం స్వాతంత్ర సమరయోధుడు, విద్యావేత్త, భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా ఆజాద్ జయంతిని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు, ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్మన్ మెంగ్రే ఆకాష్, వైస్ చైర్మన్ ఎం.డి. అహ్మద్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ అలీబిన్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్లతో కలిసి హాజరై ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశంలో విద్యారంగ అభివృద్ధికి చేసిన కృషి నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు. స్వాతంత్ర ఉద్యమంలో గాంధీతో కలిసి పాల్గొని స్వాతంత్రం సాధించడంలో ప్రముఖ పాత్ర పోషించారని, మహనీయుల ఆశయాలను నేటితరం యువత కొనసాగించాలని తెలిపారు. మైనారిటీల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని, దేశ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి తిరుపతి, కౌన్సిలర్లు సాలాంబిన్ అహ్మద్, బాలకృష్ణ, మైనారిటీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ న్యాయ సేవల దినోత్సవం 2026 సందర్భంగా న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సులు

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. నిష్కా పాత్రుడు



మల్దకల్ నవంబర్ 11 (విజన్ ఆంధ్ర బ్యూరో) : జాతీయ న్యాయ సేవల దినోత్సవం 2026 సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం మల్దకల్ మండలంలోని రైతు వేదిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మల్దకల్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, మల్దకల్‌లో మూడు న్యాయ విజ్ఞాన అవగాహన శిబిరాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. నిష్కా పాత్రుడు హాజరై ప్రజలకు, విద్యార్థులకు న్యాయ సేవల ప్రాముఖ్యత, ఉచిత న్యాయ సహాయం, వివిధ న్యాయ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. మల్దకల్ రైతు వేదికలో నిర్వహించిన అవగాహన శిబిరంలో కార్యదర్శి జి. నిష్కా పాత్రుడు మాట్లాడుతూ, సమాజంలోని ప్రతి ఒక్కరికీ న్యాయం అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ , రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ , జిల్లా న్యాయ సేవాధికార సంస్థలు పనిచేస్తున్నాయని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడినవారు, మహిళలు, పిల్లలు, షెడ్యూల్డ్ కులాలు , తెగలకు చెందినవారు, దివ్యాంగులు తదితర అర్హులైన వర్గాలకు ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉందని వివరించారు. న్యాయ సహాయం పొందడానికి న్యాయవాది ఫీజులు చెల్లించాల్సిన అవసరం లేదని, అర్హులైన వారు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని సూచించారు. ప్రజలకు న్యాయ సహాయం, న్యాయ సేవలకు సంబంధించిన సమాచారం పొందడానికి ఎన్ఏఎల్ఎస్ఏ. టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 15100 అందుబాటులో ఉందని, ఈ నంబర్‌కు ఫోన్ చేసి ఉచిత న్యాయ సహాయం , న్యాయ సలహా పొందవచ్చని తెలియజేశారు. బాలల హక్కుల పరిరక్షణ గురించి వివరిస్తూ, బాలలపై లైంగిక నేరాల నుంచి రక్షణ చట్టం, 2012 ఫోక్సో యాక్ట్) గురించి తెలియజేశారు. ఎవరైనా బాలలపై లైంగిక వేధింపులకు పాల్పడితే అది చట్టరీత్యా నేరమని, అలాంటి సంఘటనలు ఎదురైనప్పుడు భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. ప్రతి విద్యార్థి తన హక్కులను తెలుసుకొని సురక్షితమైన వాతావరణంలో విద్యను అభ్యసించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిట్టెమ్మ, పంచాయతీ కార్యదర్శి అర్జున్, పారా లీగల్ వాలంటీర్ నరేందర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ,విద్యార్థిని? విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆమడ దూరంలో నాంపల్లి మండలం..

- మునుగోడు నియోజకవర్గంలో అత్యంత వెనుకబడిన మండలం నాంపల్లి..
- మునుగోడు నియోజకవర్గంలో మండలాల మధ్య అభివృద్ధిలో వ్యత్యాసం.
- నాంపల్లి మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల,
- 100 పడకల ఆసుపత్రి, బస్టాండ్ లేవు..
- నాంపల్లి వెనుకబడటానికి కారణం ఏమిటి?
- అధికారుల నిర్లక్ష్యమా? ప్రజాప్రతినిధుల పట్టింపులేమా? అభివృద్ధిపై ప్రజల్లో చర్చ!
- నాంపల్లి మండలాన్ని రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలి
- రెవెన్యూ డివిజన్ అయితే నాంపల్లి అభివృద్ధి చెందుతుందని ప్రజల అభిప్రాయం



నాంపల్లి,నవంబర్,11(విజన్ ఆంధ్ర):మునుగోడు నియోజకవర్గంలో అభివృద్ధి విషయంలో నాంపల్లి మండలం వెనుకబడిపోతుండగా, మరోవైపు చుట్టుపక్కల మండలాలు అభివృద్ధి బాటలో వేగంగా ముందుకు సాగుతోందనే చర్చ ప్రజల్లో జోరుగా సాగుతోంది. ఒకే నియోజకవర్గ పరిధిలో ఉన్న మండలాల మధ్య అభివృద్ధి విషయంలో ఇంతటి వ్యత్యాసం ఎందుకు కనిపిస్తోందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. చుట్టుపక్క మండలంలో అభివృద్ధి పనులు వేగం పుంజుకుంటున్నాయని స్థానికులు అభిప్రాయపడుతుండగా, నాంపల్లి మండలంలో మాత్రం అనేక సమస్యలు ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

అభివృద్ధికి ఆమడ దూరంలో నాంపల్లి!

నాంపల్లి మండలంలో డిగ్రీ కళాశాల లేక విద్యార్థులు, బస్టాండు లేక ప్రయాణికులు, వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి లేక రోగులు వాళ్ళ ఇబ్బందులు చెప్పలేనివి.. రహదారుల పరిస్థితి, డ్రైనేజీ సమస్యలు, తాగునీటి ఇబ్బందులు, విద్య, వైద్యం, పారిశుధ్యం, గ్రామీణ మౌలిక సదుపాయాలు వంటి అనేక అంశాల్లో మరింత అభివృద్ధి జరగాల్సిన అవసరం ఉంది. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి శాశ్వత చర్యలు తీసుకోవాల్సి ఉంది. ప్రధాన రహదారులపై గుంతలు, వర్షపు నీరు నిలిచే ప్రాంతాలు, డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం, గ్రామీణ రహదారుల అభివృద్ధి వంటి సమస్యలు ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ముఖ్యంగా వ్యవసాయంపై ఆధారపడిన నాంపల్లి మండలంలో సాగునీరు, తాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. మరో వైపు ప్రాజెక్టు పనులు నత్త నడకన కొనసాగుతున్నాయి. ఎల్‌నినో ప్రభావంతో భూగర్భ జలాలు తగ్గుతున్న నేపథ్యంలో చెరువులు, కుంటల అభివృద్ధి, వర్షపు నీటి సంరక్షణ, చెక్‌డ్యాంల నిర్మాణం వంటి పనులకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంది. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవల మెరుగుదల వంటి అంశాలపై కూడా సంబంధిత శాఖలు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.

నాంపల్లిలో ఏళ్ల తరబడి ఎందుకు మందగమనం?

మునుగోడు, చింతపల్లి, మర్రిగూడెం, గుర్రంపోడు, చండూరు మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో పోలిస్తే నాంపల్లి మండలంలో అభివృద్ధి పనులు ఆశించిన స్థాయిలో ముందుకు సాగడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. చండూరు మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని ప్రజలు చెబుతుండగా, నాంపల్లి మండలానికి అవసరమైన నిధులు, కొత్త ప్రాజెక్టులు, ప్రభుత్వ ప్రత్యేక దృష్టి ఎందుకు పూర్తిస్థాయిలో లభించడం లేదనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. అభివృద్ధి అనేది కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో ప్రజలకు కనిపించేలా ఉండాలి. ప్రజల అవసరాలను గుర్తించి ప్రణాళికలు రూపొందించడం, నిధులు మంజూరు చేయించుకోవడం, మంజూరైన పనులను సకాలంలో పూర్తి చేయించడం ప్రజాప్రతినిధులు, అధికారుల బాధ్యత. ఈ విషయంలో నాంపల్లి మండలానికి మరింత ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. నాంపల్లి మండలం అభివృద్ధిలో వెనుకబడటానికి కారణాలు ఏమిటి? అధికారుల నిర్లక్ష్యమా? ప్రజాప్రతినిధుల పట్టింపులేమా? లేక నిధుల కొరతా? అనే ప్రశ్నలు ప్రజల్లో చర్చనీయాంశంగా మారుతున్నాయి. మండలంలోని సమస్యలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నారా? అభివృద్ధి పనులపై నిరంతర పర్యవేక్షణ జరుగుతోందా? అనే అంశాలపై కూడా సమీక్ష జరగాల్సిన అవసరం ఉంది. మండల అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. గ్రామాల వారీగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందించి ప్రాధాన్యత క్రమంలో పనులు చేపట్టాలని సూచిస్తున్నారు.

నాంపల్లికి ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ కావాలి!

పక్క మండలమైన చండూరు మండలం తరహాలో నాంపల్లి మండలాన్ని కూడా అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మండల కేంద్రంలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు గ్రామీణ రహదారులు, డ్రైనేజీలు, తాగునీటి సరఫరా, విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు ప్రత్యేక నిధులు కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు. మండలంలోని పెండింగ్ పనులను గుర్తించి వాటిని త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు కొత్త అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల ప్రశ్న ఒక్కటే..

నాంపల్లికి అభివృద్ధి ఎప్పుడు?

మునుగోడు నియోజకవర్గంలోని అన్ని మండలాలు సమానంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉంది. ఒక మండలం అభివృద్ధిలో ముందుకు వెళ్తుంటే మరో మండలం వెనుకబడిపోవడం సరైన పరిస్థితి కాదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. నాంపల్లి మండలంపై ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి నాంపల్లి మండల అభివృద్ధికి బాటలు వేస్తారా? లేక సమస్యలు అలాగే కొనసాగుతాయా? అనేది వేచి చూడాల్సిందే.

ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి..

- ఎమ్మెల్యే విజయుడుకి ఆశా వర్కర్లు వినతి



అలంపూర్ నవంబర్ 11 (విజన్ ఆంధ్ర బ్యూరో) : జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ చౌరస్తా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ ప్రతినిధులు బుధవారం అలంపూర్ శాసనసభ్యులు విజయుడు ని మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలను వివరించారు. అనంతరం సమ్మె నోటీసుతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యే కి అందజేశారు. ఆశా వర్కర్లకు నెలకు రూ. 18 వేల ఫిక్స్డ్ వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత, రూ. 50 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్, రూ. 5 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్, పెన్షన్, సెలవుల సౌకర్యాలు కల్పించాలని కోరారు. రెండో పీఆర్సీ ప్రకారం రూ. 30 వేల కనీస వేతనం, డీఏలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను డిసెంబర్ 15లోగా పరిష్కరించకపోతే నిరవధిక సమ్మె చేపడతామని యూనియన్ నాయకులు హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయుడు ఆశా వర్కర్ల సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ములుగు రైతుల గోస పట్టదా..?

- కరువు ప్రకటనలో ములుగుకు మొండి చేయి..

- ఇది రైతు ద్రోహం కాదా ?జితేందర్ రావు



ములుగు నవంబర్ 11,విజన్ ఆంధ్ర ప్రతినిధి : కరువుతో విలవిలలాడుతున్న ములుగు మండలాన్ని కరువు మండలాల జాబితా నుంచి తప్పించడం రైతులను సజీవంగా సమాధి చేయడమేనని కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు జితేందర్ రావు మండిపడ్డారు. బావులు, చెరువులు ఎండిపోయాయి. పంటలు కళ్లముందే ఎండిపోయాయి. రైతు కంట్లో కన్నీరు తప్ప మరోటి లేదు అయినా ప్రభుత్వానికి ములుగు మండలం కనిపించలేదా..? పక్క మండలాలకు కరువు ప్రకటించి, ములుగు రైతుల గొంతు కోయడం ఏ న్యాయమని ప్రశ్నించారు. ములుగు రైతు అంటే ప్రభుత్వానికి అంత చులకనా..? ఎన్నికలప్పుడు ఓట్ల కోసం వచ్చే నాయకులు ఇప్పుడు ఎక్కడ దాక్కున్నారని నిలదీశారు. వెంటనే ములుగు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి, పంట నష్టం అంచనా వేసి, ఎకరానికి నష్టపరిహారం ఇవ్వాలని, రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే రైతులను కదిలించి రోడ్ల మీదకు తెచ్చి ప్రభుత్వాన్ని నిలదీస్తామని, ములుగు రైతు గోసకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని బుధవారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ట్రయాథ్లాన్‌లో సత్తా చాటిన నిఖిల్‌కు కలెక్టర్ అభినందన



ములుగు నవంబర్ 11, విజన్ ఆంధ్ర ప్రతినిధి : గోవాలో జరిగిన ఐరన్‌మ్యాన్ 70.3 ట్రయాథ్లాన్‌లో ప్రతిభ చాటిన ములుగు మండలం రాయినిగూడెం యువకుడు వజ్జా నిఖిల్‌ను జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అభినందించారు. నిఖిల్ 1.9 కిలోమీటర్ల ఈత, 90 కిలోమీటర్ల సైక్లింగ్, 21.1 కిలోమీటర్ల పరుగును పూర్తి చేశారు. పట్టుదల, క్రమశిక్షణతో కృషి చేస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని, నిఖిల్ విజయం జిల్లా యువతకు స్ఫూర్తిదాయకమని కలెక్టర్ అన్నారు.

ఈవీఎం భద్రతలో అలసత్వం వద్దు - కలెక్టర్



ములుగు నవంబర్ 11 ,విజన్ ఆంధ్ర ప్రతినిధి : ఈవీఎంల భద్రతలో ఎలాంటి అలసత్వం లేకుండా భద్రతా ప్రమాణాలను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఆదేశించారు. బుధవారం ఆర్డీవో కార్యాలయ ఆవరణలోని ఈవీఎం గోదాంను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ నెలవారీ తనిఖీ చేశారు. గోదాం సీల్, సీసీ కెమెరాలు, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు, పోలీసు బందోబస్తు, రిజిస్టర్లను పరిశీలించారు. 24 గంటలూ పటిష్ఠ భద్రత కొనసాగుతుందని, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.


తెలంగాణ బిడ్డలు ప్రపంచాన్ని శాసించేలా విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చాం

- దేశంలో ఎక్కడా లేని విధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు
- 27 లక్షల మంది విద్యార్థులకు ఏకకాలంలో బ్రేక్‌ఫాస్ట్
- ఇది దేశంలోనే కాదు, ప్రపంచంలోనే ప్రత్యేకం
- తెలంగాణలో పుట్టిన ప్రతి బిడ్డకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం
- తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 11 (విజన్ ఆంధ్ర) : వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కాజీపేటలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ భవన నిర్మాణానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, స్థానిక వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్. నాగరాజు, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,కుడా ఛైర్ పర్సన్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, తదితరులతో కలిసి శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం తెలంగాణలో పుట్టిన ప్రతి బిడ్డ ఉన్నత విద్యను అభ్యసించి, భవిష్యత్తులో ప్రపంచాన్ని శాసించే స్థాయికి ఎదగాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కాజీపేటలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ భవన నిర్మాణానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, స్థానిక వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్. నాగరాజు, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,కుడా ఛైర్ పర్సన్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, తదితరులతో కలిసి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. ముందుగా...భారతరత్న, దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో నిర్మించే తెలంగాణ పబ్లిక్ స్కూల్ భవన నిర్మాణానికి సంబంధించిన మ్యాపులను ఉపముఖ్యమంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ స్ఫూర్తి, మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాలకు అనుగుణంగా దేశంలో మరెక్కడా లేని విధంగా రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని తెలిపారు. విద్య ద్వారానే సమాజంలో సమానత్వం, అభివృద్ధి సాధ్యమని, అందుకే విద్యారంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని పేర్కొన్నారు. దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యారంగ అభివృద్ధికి బలమైన పునాదులు వేశారని, వయోజన విద్యతో పాటు శాస్త్రీయ పరిజ్ఞానానికి ప్రాధాన్యతనిస్తూ దేశ విద్యావ్యవస్థకు గొప్ప దిశానిర్దేశం చేశారని గుర్తుచేశారు. ఆయన జయంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నివాళులర్పించడంతో పాటు, ఆయన ఆశయాలను ఆచరణలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, రాజకీయ, ఉపాధి అంశాలతో కూడిన సమగ్ర కులగణన సర్వే నిర్వహించిందని తెలిపారు. ఈ సర్వే విశ్లేషణలో సమాజంలోని వివిధ కుటుంబాలు, కులాలు, వర్గాల అభివృద్ధిలో విద్య కీలక పాత్ర పోషిస్తోందని స్పష్టమైందన్నారు. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రపంచంలోని అభివృద్ధి చెందిన తొలి పది దేశాలతో పోటీపడే స్థాయికి తెలంగాణ విద్యావ్యవస్థను తీర్చిదిద్దాలని సంకల్పించిందని చెప్పారు. మహాత్మా గాంధీ ప్రారంభించిన 'యంగ్ ఇండియా' పత్రిక స్ఫూర్తితో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ప్రభుత్వం నిర్మిస్తోందని వివరించారు. ఒక్కో పాఠశాలను 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో, అంతర్జాతీయ ప్రమాణాలతో, ఇంగ్లిష్ మీడియంలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ వర్గాలకు చెందిన విద్యార్థులంతా ఒకే ప్రాంగణంలో కలిసి చదువుకునేలా ఈ పాఠశాలలను రూపొందిస్తున్నామన్నారు. 12వ తరగతి వరకు ఒకే విద్యా ప్రాంగణంలో విద్యనభ్యసించేలా, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బందికి కూడా వసతి కల్పించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ. 200 కోట్ల చొప్పున 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ప్రభుత్వం మంజూరు చేసిందని, నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి వీటిలో అనేక పాఠశాలలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ప్రతి నియోజకవర్గానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రభుత్వం మరో కీలక కార్యక్రమంగా తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను ప్రవేశపెట్టిందని తెలిపారు. ప్రతి శాసనసభ నియోజకవర్గానికి ఒక పాఠశాలను మంజూరు చేశామని, ప్రీ-ప్రైమరీ నుంచి 12వ తరగతి వరకు ఇంగ్లిష్ మీడియంలో విద్య అందించేలా వీటిని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. డిజిటల్ విద్య, ఆధునిక బోధనా పద్ధతులు, ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణతో పాటు విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పిస్తామన్నారు. ఈ పాఠశాలలు సెమీ రెసిడెన్షియల్ విధానంలో పనిచేస్తాయని వివరించారు. విద్యార్థులకు యూనిఫాం, బూట్లు, టై, పుస్తకాలు, నోట్‌బుక్స్, బ్యాగులు అందించడంతో పాటు ఇంటి నుంచి పాఠశాలకు, తిరిగి ఇంటికి చేరుకునేలా ప్రభుత్వమే రవాణా సదుపాయం కల్పిస్తుందని తెలిపారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం పాఠశాలలోనే అందిస్తామని, క్రీడలు, ఇతర కార్యకలాపాల అనంతరం సాయంత్రం విద్యార్థులను ఇంటికి చేర్చుతామన్నారు. పిల్లలు తల్లిదండ్రులతో గడిపే సమయాన్ని, కుటుంబ అనుబంధాలను కోల్పోకూడదనే ఉద్దేశంతోనే సెమీ రెసిడెన్షియల్ విధానాన్ని రూపొందించామని చెప్పారు. ఒకవైపు నాణ్యమైన విద్య, మరోవైపు కుటుంబ బంధాలకు ప్రాధాన్యతనిస్తూ ఈ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామని వివరించారు. ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా27 లక్షల మంది విద్యార్థులకు ఒకేసారి అల్పాహారం రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న సుమారు 27 లక్షల మంది విద్యార్థులకు ఈ ఏడాది నుంచి ఉదయం అల్పాహార పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్, రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ ఈ పథకం వర్తిస్తుందన్నారు. అత్యంత పరిశుభ్రమైన వాతావరణంలో సెంట్రలైజ్డ్ కిచెన్ల ద్వారా అల్పాహారాన్ని తయారుచేసి, ఉదయం 8.30 నుంచి 9.30 గంటల మధ్య అన్ని పాఠశాలలకు సరఫరా చేస్తున్నామని చెప్పారు. ఒక గంట వ్యవధిలో 27 లక్షల మంది విద్యార్థులకు అల్పాహారం అందించడం దేశంలోనే కాకుండా ప్రపంచంలోనూ ప్రత్యేకమైన కార్యక్రమమని పేర్కొన్నారు. వైద్య నిపుణుల సూచనల మేరకు పోషక విలువలతో కూడిన అల్పాహారాన్ని అందిస్తున్నామని, వారంలో ఆరు రోజులు అల్పాహారంతో పాటు ప్రత్యామ్నాయ రోజుల్లో పాలు, రాగిజావ కూడా ఇస్తున్నామని తెలిపారు. విద్యను ప్రోత్సహించడం ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందని, తెలంగాణ బిడ్డలు ప్రపంచంలోని అన్ని రంగాల్లో అత్యున్నత స్థానాలకు చేరుకోవాలన్న లక్ష్యంతోనే ప్రభుత్వం ఈ నిర్ణయాలు తీసుకుంటోందని భట్టి విక్రమార్క చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న ఆధునిక సదుపాయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని మీడియా ప్రతినిధులను కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి, ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ హనుమకొండ నగరం తో పాటు కాజీపేట అభివృద్ధి పై ప్రత్యేక దృష్టిని సారించినట్లు తెలిపారు. ఇందులో భాగంగానే తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు జరుగుతుందన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, టీజీ ఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఇతర ఉన్నతాధికారులు పుష్పగుచ్చాలు, మొక్కలను అందించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి గిరిరాజ్ గౌడ్, హనుమకొండ ఆర్డిఓ వెంకటేష్, స్థానిక తహసిల్దార్ రాజు, ఇతర అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

“ప్రకృతి పరిరక్షణ, మానవ సేవ భగవంతుడికి నిజమైన ఆరాధన” : మాతా అమృతానందమయి దేవి



హైదరాబాద్ నవంబర్ 2026 విజన్ ఆంధ్ర (ఆకెళ్ళ విశ్వనాథ్) : ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఎలాంటి సవాళ్లనైనా సమర్థవంతంగా, ధైర్యంగా ఎదుర్కొనే శక్తిని అందించేవి ప్రేమ,అనురాగం, ఆప్యాయతలే నని పరమపూజ్య మాతా అమృతానందమయి దేవి (అమ్మ) అన్నారు. హైదరాబాద్ మాతా అమృతానందమయి మట్ లో ఏర్పాటు చేసిన బ్రహ్మస్థాన మహోత్సవంలో రెండవ రోజున భక్తులను ఉద్దేశించి అనుగ్రహ భాషణం చేస్తూ, ప్రేమ, అనురాగం అనేది కేవలం పెదవులతో జపించే మంత్రం కాదని, హృదయాంతరాలలో అనుభూతి చెందుతూ, ఆచరణలో చూపించాల్సిన పరమ మంత్రమని అమ్మ పేర్కొన్నారు. పరస్పరం ప్రేమించుకోవడం, ప్రకృతిని ప్రేమిస్తూ పరిరక్షించడమే భగవంతునికి నిజమైన ఆరాధన అని ఆమె స్పష్టం చేశారు. ఉదయం కార్యక్రమ ప్రాంగణానికి విచ్చేసిన అమ్మకు ప్రముఖులు ఘనస్వాగతం పలికి, పుష్పమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, సికింద్రాబాద్ ఎమ్మెల్యే గణేష్, ఇతర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, అమ్మ అందిస్తున్న నిస్వార్థ మానవతా సేవలను కొనియాడారు. సమాజంలో నైతిక విలువలు, మానవీయ విలువలను పెంపొందించేందుకు అమ్మ చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. ఈ మహోత్సవంలో భాగంగా అమ్మ నిర్వహించిన సేవా కార్యక్రమాలలో అమృతశ్రీ స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఆర్థిక సహాయం, వస్త్రాలను పంపిణీ చేశారు. దివ్యాంగులకు వీల్‌చైర్లను అందజేశారు. అమ్మ నిర్వహించిన ఆత్మీయ భజన కార్యక్రమం, భక్తులకు వ్యక్తిగత దర్శనం కొనసాగాయి. ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులపై అమ్మ కురిపించిన ప్రేమ దివ్యానుభూతిని అందించింది. రెండు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో మిళితమైన ఈ హైదరాబాద్ బ్రహ్మస్థాన మహోత్సవం ముగిసింది.

పళ్ళు అంటేనే భయమా..? ఇక ఆ భయం వద్దు..!

- డాక్టర్ బి అఖిల్ గౌడ్.

ములుగు నవంబర్ 11; విజన్ ఆంధ్ర ప్రతినిధి : ములుగులో ఇప్పుడు దంత వైద్యం అంటేనే ఒక కొత్త నమ్మకం ఒక కొత్త భరోసా అంటున్నారు ప్రొప్రైటర్ రాజమహమ్మద్ మెయిన్ రోడ్డు ములుగు C/O మయూరి మెడికల్స్ వారు పంటి నొప్పితో నిద్రలేని రాత్రులు.. తినాలనుకున్నది తినలేక బాధపడే రోజులు.. నవ్వాలనుకున్నా నవ్వలేక సిగ్గుతో ముఖం దాచుకునే క్షణాలు.. ఇక వాటన్నింటికీ ముగింపు అబ్బు కేర్ దంత వైద్య శాలలో అత్యాధునిక పరికరాలతో, నొప్పి లేకుండా, భయం లేకుండా అన్ని రకాల దంత చికిత్సలున్నాయి పాడైన పళ్ళకు మెరుగైన చికిత్స, వంకర పళ్ళకు అందమైన అమరిక, ఊడిపోయిన పళ్ళకు శాశ్వత పరిష్కారం, చిగుళ్ళ సమస్యలకు పూర్తి పరిష్కారం.. ఏ సమస్య అయినా సరే, ఇక్కడ దొరుకుతుంది నిపుణులైన చేయి, నమ్మకమైన వైద్యం. పిల్లల నుంచి పెద్దల వరకు.. అందరికీ ఒకే చోట, ఒకే నమ్మకం! దంత వైద్య నిపుణులు డా. బి. అఖిల్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రతి రోగికి ప్రత్యేక శ్రద్ధ, ప్రతి చికిత్సకు పూర్తి జాగ్రత్త అన్నారు. ఇక పంటి నొప్పిని భరిస్తూ కూర్చోవద్దు. మీ చిరునవ్వును మళ్లీ అందంగా మార్చుకోండి. మీ నమ్మకమైన చిరునవ్వు కోసం ములుగులోనే ఉత్తమ దంత వైద్యం చేయబడునని వారు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

భూ రీసర్వేను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలి..

- జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి..



రంగారెడ్డి జిల్లా బ్యూరో, నవంబర్11,(విజన్ ఆంధ్ర) : భూ రీసర్వే ప్రక్రియలో ప్రతి రైతుకు సంబంధించిన భూములను క్షేత్రస్థాయిలో కచ్చితంగా గుర్తించి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం ఇబ్రహీంపట్నం మండలం రాందాస్‌పల్లి గ్రామంలో చేపట్టిన భూ రీసర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే నిర్వహణ తీరును, రైతుల భూముల హద్దుల గుర్తింపు ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి రైతుకు చెందిన భూమి సరిహద్దులను స్పష్టంగా నిర్ధారించి, భవిష్యత్తులో ఎలాంటి భూ వివాదాలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సర్వే నిర్వహణకు కనీసం 24 గంటల ముందుగానే సంబంధిత గ్రామంలోని పట్టాదారులకు నోటీసులు అందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఏ రోజు, ఏ సమయంలో, ఏ ప్రాంతంలో సర్వే నిర్వహించనున్నారనే వివరాలను ముందుగానే రైతులకు తెలియజేయాలని, నోటీసులు అందించిన వివరాలను రికార్డుల్లో నమోదు చేయాలని ఆదేశించారు. సర్వేకు హాజరైన రైతులతో పాటు, నోటీసులు అందించినప్పటికీ హాజరుకాని పట్టాదారుల వివరాలను కూడా నమోదు చేయాలన్నారు. సర్వే నంబర్ల ప్రాతిపదికన మాత్రమే కాకుండా రైతుల వారీగా భూములను గుర్తించి హద్దులు నిర్ధారించాలని తెలిపారు. ప్రతి రైతుకు చెందిన భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవసరమైన చోట ఫ్లాగ్‌లు ఏర్పాటు చేసి, రైతులకు భూమి సరిహద్దులను ప్రత్యక్షంగా చూపిస్తూ వారి సమక్షంలోనే సర్వే నిర్వహించాలని సూచించారు. సర్వే పూర్తయిన అనంతరం భూమి విస్తీర్ణం, సరిహద్దులు, ఇతర వివరాలను కచ్చితంగా నమోదు చేసి నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి సర్వే వివరాలకు, రెవెన్యూ రికార్డుల్లోని వివరాలకు మధ్య వ్యత్యాసాలు ఉంటే వాటిని క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించాలన్నారు. భూ రీసర్వే ప్రక్రియపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని, వారి సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తూ సర్వేలో ప్రతి అంశాన్ని పారదర్శకంగా వివరించాలని కలెక్టర్ సూచించారు. రైతుల సమక్షంలోనే భూముల హద్దులను నిర్ధారించడం ద్వారా సర్వే ప్రక్రియపై వారిలో విశ్వాసం కల్పించాలన్నారు. సర్వే బృందాలు ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం గ్రామాలకు చేరుకుని, సంబంధిత రైతులకు ముందస్తు సమాచారం అందిస్తూ సమన్వయంతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వే నిర్వహణలో నిర్లక్ష్యం, తొందరపాటు నిర్ణయాలు, తప్పిదాలకు ఏమాత్రం తావులేకుండా అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. భూ రీసర్వే విజయవంతంగా పూర్తయ్యేందుకు రైతులు, గ్రామస్థులు సర్వే బృందాలకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఆర్డీఓ శ్రీనివాస్ రెడ్డి, ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ రాంరెడ్డి, ఇబ్రహీంపట్నం తహశీల్దార్ సునీత, సర్వేయర్లు, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

విద్య ద్వారానే సమాజ అభివృద్ధి

- **ప్రపంచ స్థాయిలో తెలంగాణ విద్యార్థులు ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యం**
- **రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**
- **రూ.10 కోట్లతో కాజీపేటలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన**
- **ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ విద్యార్థులందరికీ సమాన విద్యావకాశాలు కల్పించడమే లక్ష్యం..**
- **ప్రభుత్వ పాఠశాలల్లో 27 లక్షల మంది విద్యార్థులకు ఉదయం అల్పాహార పథకం**




హనుమకొండ జిల్లా ప్రత్?నిధి నవంబర్ 11 (విజన్ ఆంధ్ర): విద్య ద్వారానే సమాజంలో సమగ్ర అభివృద్ధి సాధ్యమని, తెలంగాణలో పుట్టిన ప్రతి బిడ్డకు నాణ్యమైన విద్య అందించి ప్రపంచ స్థాయిలో పోటీపడేలా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతోందని తెలిపారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ప్రత్యేక చొరవతో బుధవారం కాజీపేటలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో రూ.10 కోట్ల వ్యయంతో నిర్మించనున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్ భవనానికి భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశం ఉద్దేశించి ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా, ఉపాధి పరిస్థితులపై సమగ్ర అధ్యయనం చేసేందుకు సోషియో ఎకనామిక్ అండ్ పొలిటికల్ ఎంప్లాయ్‌మెంట్ సర్వే నిర్వహించిందని తెలిపారు. ఈ సర్వే విశ్లేషణలో సమాజంలోని కుటుంబాలు, కులాలు, వర్గాలు అభివృద్ధి చెందడానికి విద్యే ప్రధానమైన సాధనమని స్పష్టమైందన్నారు. రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగా విద్యకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుందని పేర్కొన్నారు. తెలంగాణను దేశంలోనే కాకుండా ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే స్థాయికి తీసుకెళ్లాలనే సంకల్పంతో విద్యారంగంలో పటిష్టమైన పునాదులు వేస్తున్నామని చెప్పారు. ఇందులో భాగంగా మహాత్మా గాంధీ ప్రారంభించిన 'యంగ్ ఇండియా' పత్రిక స్ఫూర్తితో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 105 పాఠశాలలకు ఒకేసారి అనుమతులు మంజూరు చేశామని, ఒక్కో పాఠశాలకు సుమారు రూ.200 కోట్ల వ్యయంతో 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మాణాలు చేపడుతున్నామని వివరించారు. ఈ పాఠశాలల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ వర్గాలకు చెందిన విద్యార్థులందరూ ఒకే ప్రాంగణంలో కలిసి చదువుకునేలా ప్రత్యేక విద్యావిధానాన్ని రూపొందించామని చెప్పారు. ఆంగ్ల మాధ్యమ బోధన, ఆధునిక సదుపాయాలు, విద్యార్థులతో పాటు బోధన, బోధనేతర సిబ్బందికి వసతి సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఒకే ప్రాంగణంలో నాణ్యమైన విద్యను అందించి సమానత్వం, సామాజిక సమైక్యత, సోదరభావం పెంపొందించేలా ఈ విద్యాసంస్థలను తీర్చిదిద్దుతామని వెల్లడించారు. అదేవిధంగా ప్రతి శాసనసభ నియోజకవర్గానికి ఒక తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ప్రీ ప్రైమరీ నుంచి 12వ తరగతి వరకు విద్య అందించే ఈ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం, డిజిటల్ విద్యాబోధన, ఆధునిక తరగతి గదులు, శిక్షణ పొందిన ఉపాధ్యాయులు, రవాణా సదుపాయాలు కల్పిస్తామన్నారు. విద్యార్థులకు యూనిఫామ్‌లు, షూస్, టైలు, పుస్తకాలు, నోట్‌బుక్స్, స్కూల్ బ్యాగులు ఉచితంగా అందిస్తామని వివరించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను సెమీ రెసిడెన్షియల్ విధానంలో నిర్వహిస్తామని, విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం పాఠశాలలోనే అందిస్తామని చెప్పారు. వైద్య నిపుణుల సూచనలతో రూపొందించిన అల్పాహారంలో వారానికి ఆరు రోజులు పౌష్టికాహారం, ప్రత్యామ్నాయ రోజుల్లో పాలు, రాగిజావ అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పాఠశాల ముగిసిన తర్వాత విద్యార్థులను ప్రభుత్వ రవాణా సదుపాయంతో తిరిగి వారి ఇళ్లకు చేర్చుతామని పేర్కొన్నారు. పిల్లలు విద్యతో పాటు తల్లిదండ్రులతో కుటుంబ అనుబంధాన్ని కూడా కొనసాగించాలనే ఉద్దేశంతోనే సెమీ రెసిడెన్షియల్ విధానాన్ని తీసుకొచ్చామని భట్టి విక్రమార్క వివరించారు. రాత్రి వేళల్లో కుటుంబ సభ్యులతో గడుపుతూ, పగటిపూట అత్యుత్తమ విద్యా సదుపాయాలను పొందేలా ఈ విధానం ఉపయోగపడుతుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న సుమారు 27 లక్షల మంది విద్యార్థులకు ఉదయం అల్పాహార పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్, రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ పరిశుభ్రమైన వాతావరణంలో కేంద్రీకృత వంటశాలల ద్వారా పౌష్టికాహారం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. విద్యార్థుల ఆరోగ్యం, విద్యా ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్య అందుబాటులోకి రావడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. విద్యారంగంలో ప్రభుత్వం చేపడుతున్న ఈ సంస్కరణలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలు, నాయకులు కృషి చేయాలని ఉప ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. తెలంగాణలో పుట్టిన ప్రతి బిడ్డకు నాణ్యమైన విద్య అందించి భవిష్యత్తులో ప్రపంచాన్ని శాసించే స్థాయికి ఎదిగేలా చేయడమే ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, శాసనమండలి సభ్యులు బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, కుడా చైర్మన్ గుండు సుధారాణి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, ఎండీ అయూబ్, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, టీజీఎన్‌పీడీసీఎల్ ఎండీ వరుణ్ రెడ్డి, పోలీస్ కమిషనర్ శ్వేత, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 15న ములుగు జిల్లా కళాకారుల కమిటీ ఎన్నిక

ములుగు నవంబర్ 11, విజన్ ఆంధ్ర ప్రతినిధి : జిల్లాలోని వివిధ రంగాల కళాకారులు కలిసి నూతన కమిటీని ఎన్నుకునే కార్యక్రమం ఈ నెల 15న ఆదివారం ఉదయం 11 గంటలకు ములుగు జిల్లా కేంద్రంలోని మిరాకిల్ స్కూల్ ఆవరణంలో జరుగుతుంది. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన స్థానిక కళాకారులను అతిథుల చేతుల మీదుగా సత్కరిస్తారు. రాబోయే రోజుల్లో ఔత్సాహిక కళాకారులకు జిల్లా కేంద్రంలో శిక్షణ ఇస్తారు. గాయకులు, రచయితలు, వాయిద్య కళాకారులు తదితరులంతా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా గౌరవ సలహాదారులు శ్యామల నాయక్, రాణా ప్రతాప్, రహీముద్దీన్, మార్త రవి పిలుపునిచ్చారు.

భారత విద్యార్థి ఫెడరేషన్ ములుగు మండల 2వ మహాసభ



ములుగు నవంబర్ 11;విజన్ ఆంధ్ర ప్రతినిధి : బండారుపల్లి మోడల్ కళాశాలలో బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జరిగిన మహాసభలో కాంట్రాక్టు ఉపాధ్యాయులను శాశ్వతం చేయాలనిస్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూతన కమిటీ అధ్యక్షులు గా గుగ్గిల నాని, కార్యదర్శి గుగ్గిళ్ళ స్టాలిన్ ఎన్నికయ్యారు.

ఒంటరి దివ్యాంగురాలిపై దాడి, చోరీ - బాలుడికి రిమాండ్

ములుగు నవంబర్ 11; విజన్ ఆంధ్ర ప్రతినిధి : ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలో ఒంటరిగా ఉన్న దివ్యాంగురాలైన యువతిపై దాడికి పాల్పడి, ఇంట్లోని నగదును దొంగిలించిన ఘటనలో బాలుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు. కుటుంబ సభ్యులు వ్యక్తిగత పని నిమిత్తం ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లిన సమయంలో నిందితుడు తాళం పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించాడు. ఇంట్లో ఒంటరిగా ఉన్న దివ్యాంగురాలిపై దాడికి పాల్పడి, ఇంట్లో దాచిన నగదును తీసుకొని పరారయ్యాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు తిరిగి వచ్చిన తర్వాత ఘటన వెలుగులోకి వచ్చింది. బాధితురాలి తరఫున వచ్చిన ఫిర్యాదు మేరకు ములుగు పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు చట్ట ప్రకారం బాలల న్యాయ మండలి ఎదుట హాజరుపరిచారు. అనంతరం అతడిని రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటనపై తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. నిందితుడు మైనర్ కావడంతో చట్ట ప్రకారం అతని గుర్తింపు వివరాలు గోప్యంగా ఉంచారు. బాధితురాలి గుర్తింపు వివరాలు కూడా వెల్లడించలేదు.

'యాదవ్' ల ఐక్యతకు ప్రతీక 'సదర్ ఉత్సవం

- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు



మల్కాజిగిరి, నవంబర్ 11, (విజన్ ఆంధ్ర:యాదవ్ సోదరులు మధ్యనున్న ఐక్యతను 'సదర్ ఉత్సవాలు చాటి చెబుతాయని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. మంగళవారం రాత్రి మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఓల్డ్ నేరేడ్మెట్ లో నిర్వహించిన సదర్ ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన, మాట్లాడుతూ సదర్ ఉత్సవం యాదవ్ ల సంప్రదాయాలు, సంస్కృతిని చాటుకుంటాయన్నారు. భావి తరాల వారికి తెలియజేయడానికి ఇలాంటి ఉత్సవాలను ప్రతి యేటా ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వై. ప్రేమ్ కుమార్, ఏకే మురుగేష్, నాయకులు జీవన్ వీ సతీష్ కుమార్, పిట్టల శ్రీనివాస్,ఎస్ ఆర్ ప్రసాద్, రాందాస్ సంతోష్ ముదిరాజ్, జీడి సంపత్ గౌడ్, వినోద్ యాదవ్, కపిల్, ,సురేష్, బాల్రాజ్, సింగ్,కుట్టి శ్రీనివాస్ యాదవ్, పార్థు, సిరిగిరి రాజు, సంజయ్,చుంకు శ్రీనివాస్, వెంకన్న, ఇస్తారి, కన్నా, తదితరులు పాల్గొన్నారు

అయిజ నూతన పిఏసిఎస్ కమిటీ ప్రమాణ స్వీకారం...

- **చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన కురువ సుజాత రాముడు..వైస్ చైర్మన్ గా దేవేంద్ర**
- **సహకార సంఘం అభివృద్ధికి కృషి చేయాలి**
- **ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ సంపత్ కుమార్**

అయిజ నవంబర్ 11 (విజన్ ఆంధ్ర బ్యూరో) : జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ మండల ప్రాథమిక వ్యవసాయ రైతు సహకార సంఘం(పిఏసిఎస్) చైర్మన్ గా సంకాపురం గ్రామానికి చెందిన సంకపురం కురువ సుజాత రాముడు,వైస్ చైర్మన్ గా దేవేంద్ర, డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐసీసీ కార్యదర్శి ,అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి సహకారం వల్ల కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేసిన చిట్టచివరి కార్యకర్తకు కూడా ఏదో ఒక రకమైన పదవిని ఇచ్చి గుర్తిస్తామని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పార్టీ కావున రైతులకు సంబంధించి ప్రభుత్వం వచ్చిన వెంటనే రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని, దానిలో భాగంగానే ఈరోజు పిఏసిఎస్ కమిటీలను వేసి రైతులకు సేవలు మరింత దగ్గర అయ్యేలా చూస్తుంది అన్నారు. గతంలో కూడా తెలంగాణ రాష్ట్రంలోనే ఎక్కడా లేనివిధంగా ఒక్క అలంపూర్ నియోజకవర్గం లోనే 40 కి పైగా కొనుగోలు కేంద్రాలను పెట్టి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వివిధ రకాల పంటలను కొనుగోలు చేయడం జరిగిందని మార్కెట్ కమిటీ చైర్మన్గా దొడ్డప్ప అత్యంత శ్రద్ధతో పనిచేశారని అన్నారు. సంకపురం రాముడు కి గతంలో సింగిల్ విండోలో పనిచేసిన అనుభవం , ఈ కమిటీలో నియమింపబడిన ప్రతి ఒక్కరూ రైతు సమస్యల పట్ల రైతు సంక్షేమ పథకాల పట్ల అవగాహన కలిగిన వ్యక్తులు కావడం వల్ల అయిజ పిఏసిఎస్ ను అభివృద్ధిలో మరింత ముందుకు పోతుంది అని విశ్వసిస్తున్నామని అన్నారు. పిఏసిఎస్ కమిటీల ఎంపికలో సామాజిక న్యాయాన్ని పాటించడంతోపాటు ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఇవ్వాలనే ఆలోచనతో అత్యంత క్షుణ్ణంగా పరిశీలించి ఈ ఎంపిక చేయడం జరిగిందని ప్రతి కార్యకర్తను ఏదో ఒక గుర్తింపు ఉండే బాధ్యతను పదవిని ఇచ్చు గౌరవిస్తామని తెలిపారు. త్వరలోనే అయిజ పిఏసిఎస్. రెండుగా విభజించబడి చిన్న



తాండ్రపాడు మరొక కొత్త పిఏసిఎస్ చైర్మన్ కూడా నియమిస్తామని తెలిపారు. అయిజ కి కొత్త మార్కెట్ కమిటీ చైర్మన్గా కూడా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన వ్యక్తులకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. రేవంత్ రెడ్డి తో ఉన్న సాన్నిహిత్యం వల్ల మాత్రమే ఈ రోజు అలంపూర్ నియోజకవర్గంలో ఓడిపోయినప్పటికీ ప్రతి సంక్షేమ కార్యక్రమాన్ని ప్రతి పేదవాడికి చేరవేయగలుగుతున్నామని అన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వడం అలంపూర్ నియోజకవర్గ ప్రజల అదృష్టమని అన్నారు. ఒక్కసారి నాకు ఓటు వేసి ఎమ్మెల్యేగా చేసినందుకుగాను అలంపూర్ నియోజకవర్గ ప్రజలకు గెలిచిన ఓడిన ఎల్లవేళలా సేవ చేస్తూనే ఉంటాను గొంతులో ప్రాణం ఉన్నంతవరకు అలంపూర్ ప్రజల శ్రేయస్సు కొరకే పని చేస్తాను అని సంపత్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన లో ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు సన్నబియ్యం పెన్షన్లు ఉచిత కరెంటు ఉచిత బస్సు రైతు రుణమాఫీ ఇలాంటి అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని, కనుక ప్రజలు ఆలోచించి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ సుజాత రాముడు గారు వైస్ చైర్మన్ దేవేంద్ర , సభ్యులు తోపాటు గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాస్, రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్షావల్లి ఆచారి , మండల అధ్యక్షుడు బడే సబ్, పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప గారు వైస్ చైర్మన్ కుమార్, మేడికొండ లక్ష్మి కాంతారావు ఐజ పట్టణ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు ప్రకాష్ గౌడ్ ,పులికల్ హనుమంతు, జానయ్య, జనార్దన్ రెడ్డి, ఆర్ శ్రీధర్, హనుమంతు, నరసింహ, జయన్న, సర్పంచులు మాజీ ఎంపీటీసీ ఎంపీపీలు తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆదిలాబాద్ ఐటీ, పారిశ్రామిక రంగాల్లో ఆదిలాబాద్‌ను అగ్రగామిగా తీర్చిదిద్దుతాం...మంత్రి దుద్దిళ్ల

- **రూ.57.85 కోట్లతో నిర్మించిన ఐటీ టవర్ ప్రారంభం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**
- **3 వేల ఎకరాల్లో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు**
- **త్వరలో విమానాశ్రయ నిర్మాణానికి శంకుస్థాపన**
- **స్థానిక యువతకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం**

ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 11 (విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్‌ను ఐటీ, పారిశ్రామిక రంగాల్లో అభివృద్ధి చేసి, స్థానిక యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. బుధవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో రూ.58.85 కోట్లతో నిర్మించిన నూతన ఐటీ టవర్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నిధుల కొరతతో నిలిచిపోయిన ఐటీ టవర్ నిర్మాణాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. యువత ఉద్యోగాల కోసం హైదరాబాద్‌కు వలస వెళ్లకుండా స్థానికంగానే ఉపాధి పొందేలా ఐటీ సంస్థలను తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. ఐటీ టవర్‌లో టాస్క్ శిక్షణ కేంద్రం, ఇంక్యుబేషన్ హబ్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్టీటీ డేటాలో 300 మంది, ఎన్ ల్యాబ్స్‌లో 250 మంది, వైడర్ సాఫ్ట్‌వేర్‌లో 20 సీట్లు, పోస్టిట్ ఏఐలో 50 మందికి ఉపాధి కల్పించేలా సంస్థలు కార్యకలాపాలు ప్రారంభించాయని వెల్లడించారు. స్థానిక యువతకు



సాంకేతిక నైపుణ్యాల్లో శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు. ఆదిలాబాద్‌లో 3 వేల ఎకరాల్లో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి ప్రకటించారు. తొలివిడతలో 2 వేల ఎకరాలు, రెండో విడతలో మరో వెయ్యి ఎకరాలు సేకరించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఆదిలాబాద్‌లో విమానాశ్రయం ఏర్పాటుకు ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని, భూసేకరణ, అనుమతుల ప్రక్రియను వేగవంతం చేసి త్వరలో శంకుస్థాపన చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. విమానాశ్రయం అందుబాటులోకి వస్తే ఐటీ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని పేర్కొన్నారు. గతంలో మూతపడిన సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) పరిశ్రమను తిరిగి ప్రారంభించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. సాంకేతిక, విధానపరమైన సమస్యలను పరిష్కరించి పరిశ్రమ పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. హైదరాబాద్‌కే పరిమితమైన ఐటీ రంగాన్ని ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలు, గ్రామీణ ప్రాంతాలకు విస్తరించడమే ప్రభుత్వ సంకల్పమని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ జి. నగేష్ మాట్లాడుతూ, ఐటీ టవర్ ప్రారంభం జిల్లా యువత భవిష్యత్తుకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. విమానాశ్రయం, జాతీయ రహదారులు, రైల్వే, సీసీఐ పునరుద్ధరణ వంటి ప్రాజెక్టులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ, ఐటీ టవర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చిన ముఖ్యమంత్రి, ఐటీ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగావకాశాలు పెరుగుతున్న నేపథ్యంలో మరో ఐటీ టవర్ మంజూరు చేయాలని కోరారు. స్థానిక పరిశ్రమలకు ప్రత్యేక రాయితీలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ, ఆదివాసీ, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వడం అభినందనీయమన్నారు. ఐటీ, పారిశ్రామిక సంస్థల్లో స్థానిక ఆదివాసీ యువతకు ఉద్యోగాల్లో ప్రాధాన్యం కల్పించాలని, ఈ ప్రాంతంలో విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ సెక్రటరీ లు అనుదీప్, శశాంక్, అదనపు కలెక్టర్లు ఎస్. రాజేశ్వర్, ఆర్.ఎస్. చిత్రు, ఎస్పీ అఖిల్ మహాజన్, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ శివప్రసాద్, ఆర్డీవో జగదీశ్వర్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్, ప్రజాప్రతినిధులు, ఐటీ శాఖ అధికారులు, పరిశ్రమల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్వామివారిని దర్శించుకున్న నవీన్ మిట్టల్

కీసర, నవంబర్ 11, విజన్ ఆంధ్ర : పంచాయతీరాజ్ శాఖరాష్ట్ర స్పెషల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ బుధవారం స్వామివారిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ ఫౌండర్, చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ వేద పండితులతో కలిసి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు, స్వామివారి దర్శనం అనంతరం కళ్యాణ మండపంలో స్వామి వారి శేష వస్త్రాలు తీర్థ ప్రసాదాలతో వేద ఆశీర్వచనం అందజేశారు . ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శ్రీహరి, భక్తులు పాల్గొన్నారు.



పంగ శ్రీహరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వజ్రేష్ యాదవ్

కీసర, నవంబర్ 11, విజన్ ఆంధ్ర : నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ పంగ శ్రీహరి జన్మదిన వేడుకలు బుధవారం జరిగాయి. ఈ సందర్భంగా శ్రీహరి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీహరికి వజ్రేష్ యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రవి, మనోహర్ పాల్గొన్నారు.



విద్యారంగ వికాసానికి బాటలు వేసిన మహనీయుడు మౌలానా ఆజాద్

- అదనపు కలెక్టర్ ఖీమ్య నాయక్



వనపర్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 11(విజన్ ఆంధ్ర) : భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా దేశ విద్యారంగ అభివృద్ధికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలు చిరస్మరణీయమని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్య నాయక్ కొనియాడారు. బుధవారం వనపర్తి జిల్లా సమీకృత కలెక్టరేట్ (ఐడీఓసీ) భవనంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అదనపు కలెక్టర్.. ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుడిగా, గొప్ప విద్యావేత్తగా, దార్శనిక నాయకుడిగా ఆజాద్ దేశానికి అందించిన సేవలు అనిర్వచనీయమన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో క్రియాశీలక పాత్ర పోషించడంతో పాటు, స్వతంత్ర భారతదేశంలో విద్యారంగానికి బలమైన పునాదులు వేశారని గుర్తుచేశారు. దేశంలోని ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్య అందాలనే సమున్నత లక్ష్యంతో ఆయన ఎనలేని కృషి చేశారని తెలిపారు. విద్య ద్వారానే సమాజంలో సమానత్వం, సర్వతోముఖాభివృద్ధి సాధ్యపడుతుందని ఆజాద్ గాఢంగా నమ్మేవారని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఖీమ్య నాయక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ అధికారి సిరాజుద్దీన్, బీసీ సంక్షేమ అధికారి ప్రమీల, జిల్లా పౌర సంబంధాల అధికారి సీతారాం, కార్మిక శాఖ అధికారి రవి, ఎస్సీ సంక్షేమ అధికారి రాంజీరావు, గిరిజన సంక్షేమ అధికారి మధు, వివిధ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయస్థాన సాధనకు ఐక్య పోరాటం అవసరం: లక్ష్మణ్ బాబు

ములుగు నవంబర్ 11;విజన్ ఆంధ్ర ప్రతినిధి : ఏటూరునాగారంలో నూతన కనిష్ఠ శ్రేణి న్యాయమూర్తి న్యాయస్థాన సాధన కోసం జరిగిన అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో భారత రాష్ట్ర సమితి నాయకులు, ఏటూరునాగారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కాకులమర్రి లక్ష్మణ్ బాబు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ప్రజాభిప్రాయం, ఐక్యత, ఉద్యమమే మన బలం అనే నినాదంతో నూతన న్యాయస్థాన సాధన సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ, ఏటూరునాగారంలో న్యాయస్థాన ఏర్పాటు ప్రజల చిరకాల కోరిక అని అన్నారు. పార్టీలకు అతీతంగా అందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. స్థానిక ప్రజలకు త్వరితగతిన న్యాయం అందాలంటే ఇక్కడ న్యాయస్థానం ఏర్పాటు అనివార్యమని స్పష్టం చేశారు. న్యాయస్థాన సాధనకు ప్రజాప్రతినిధులుగా పూర్తి మద్దతు ఇస్తామని, ముందుండి పోరాడుతామని తెలిపారు. లక్ష్మణ్ బాబు ప్రసంగానికి సమావేశంలో హాజరైన వారి నుంచి మంచి స్పందన లభించింది.

నిరుద్యోగులకు గుడ్‌న్యూస్..

యూఏఈలో ఉద్యోగావకాశాలు



నిజామాబాద్ నవంబర్11:(విజన్ ఆంధ్ర) నిరుద్యోగులకు గుడ్ న్యూస్ ఇది. టామ్‌కామ్ ఆధ్వర్యంలో యూఏఈ లో ఉద్గోవకాశాలు ఉన్నాయని జిల్లా ఉపాధి కల్పనాధికారిణి వేల్పుల విజేత అన్నారు.యూఏఈలో షట్టరింగ్ వడ్రంగులు, స్టీల్ ఫిక్సర్లు.. తెలంగాణ ప్రభుత్వ పరిధిలోని తెలంగాణ ఓవరీస్ మాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ ఆధర్వంలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లోని నిర్మాణాత్మక రంగంలో ఉద్యోగాల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వేల్పుల విజేత తెలిపారు. సాధారణ సహాయకులు ఉద్యోగుల ఉన్నాయని.. నెలకు ఏఈడీ 1,050 (సుమారు రూ.27,080) జీతం ఉంటుందన్నారు. అలాగే షట్టరింగ్ వడ్రంగులు ఉద్యోగాలకు నెలకు ఏఈడీ 1,350 (సుమారు రూ.34,830) జీతం ఉంటుందన్నారు. స్టీల్ ఫిక్సర్ల ఉద్యోగాలకు ఏఈడీలు 1,350 (రూ.34,830/-)లు ఉందని.. మేస్త్రీ పనివారికి ఏఈడీలు 1,350 (రూ.34,830) ఉందని కల్పన తెలిపారు. నిరుద్యోగులకు సదవకాశం.. తెలంగాణలోని అన్ని జిల్లాలలోని ఆశక్తిగల నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఆసక్తి గల వారు 08035524946కు మిస్డ్ కాల్ ఇవ్వాలని లేదా.. 04023342040 కార్యాలయానికి కాల్ చేయవచ్చని సూచించారు. వెబ్ సైట్ www.tomcom.telanagana.gov.inను సంప్రదించవచ్చన్నారు. మరింత సమాచారం కోసం శివాజీనగర్ లోని ఐటీఐ క్యాంపస్ లో ఉన్న జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు



నిజామాబాద్, నవంబర్ 11 :(విజన్ ఆంధ్ర) స్వాతంత్ర్య సమర యోధుడు, భారతరత్న, కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రి అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరం(కలెక్టరేట్)లో ఘనంగా నిర్వహించారు. అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావు, ఇతర జిల్లా అధికారులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన దేశానికి అందించిన సేవలను వక్తలు గుర్తు చేసుకున్నారు. దేశ విద్యా వ్యవస్థను తీర్చిదిద్దిన మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని అదనపు కలెక్టర్ భుజంగరావు కొనియాడారు. 11 ఏళ్లు కేంద్ర విద్యాశాఖ మంత్రిగా ఆజాద్ ఎనలేని సేవలు అందించి, జాతీయ విద్యా విధానం అమలు చేశారన్నారు. రచయితగా, కవిగా, తత్వవేత్తగా, విద్యావేత్తగా, రాజకీయవేత్తగా అనేక సేవలందించిన బహుభాషా కోవిదుడు, ప్రజ్ఞాశాలి అబుల్ కలాం ఆజాద్ అని కీర్తించారు. ఆయన మైనార్టీ వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలను సైతం ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా అబుల్ కలాం ఆజాద్ పుట్టిన రోజును పురస్కరించుకుని ప్రతీ సంవత్సరం నవంబర్ 11వ తేదీన ప్రభుత్వం జాతీయ విద్యా దినోత్సవం, మైనార్టీ సంక్షేమ దినోత్సవం నిర్వహిస్తోందని అన్నారు. అబుల్ కలాం ఆజాద్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ విద్యా ప్రాముఖ్యతను గుర్తించాలని పిలుపునిచ్చారు. మహనీయుల స్ఫూర్తితో వారి ఆశయాల సాధనకు అంకిత భావంతో కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ గీత, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ న్యాయం అందాలనేదే సంస్థ ప్రధాన లక్ష్యం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి బాకరాజు శ్రీనివాసరావు

- ఘనంగా జాతీయ న్యాయ సేవల దినోత్సవ వేడుకలు..

- ఉత్సాహంగా అవగాహన ర్యాలీ



వనపర్తి జిల్లా ప్రతినిధి,నవంబర్ 11 (విజన్ ఆంధ్ర) : సమాజంలోని ఆర్థికంగా వెనుకబడిన, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉచితంగా న్యాయ సహాయం అందించడమే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రధాన ఉద్దేశమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి బాకరాజు శ్రీనివాసరావు ఉద్ఘాటించారు. నవంబర్ 9, 2026న 'జాతీయ న్యాయ సేవల దినోత్సవం' పురస్కరించుకుని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

న్యాయ సేవల ప్రాముఖ్యత

ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ.. రాజ్యాంకం కల్పించిన హక్కులు, చట్టాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంలో న్యాయ సేవల సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్క పౌరుడికి న్యాయం సులభంగా



అందుబాటులో ఉండేలా సంస్థ నిరంతరం శ్రమిస్తోందని తెలిపారు.

కనువిప్పు కలిగించేలా అవగాహన ర్యాలీ

కార్యక్రమానికి ముందు న్యాయ సేవల దినోత్సవ ప్రాముఖ్యతను ప్రజలకు వివరించేందుకు ఒక భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ద్వారా ఉచిత న్యాయ సహాయం, లోక్ అదాలత్‌ల ద్వారా లభించే ప్రయోజనాలు, పౌరుల ప్రాథమిక హక్కులు మరియు ఇతర న్యాయ సేవలపై సామాన్యులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జ్ కోట్ల లావణ్య బాల్ రెడ్డి, సీనియర్ సివిల్ జడ్జి కళార్చన, జిల్లా న్యాయ అధికార సంస్థ కార్యదర్శి దీపాకాసరగడ్డ, బార్ అసోసియేషన్ కార్యదర్శి వెంకటరమణ, సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.ఎస్. రత్నం తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు సీనియర్ న్యాయవాదులు, డిఫెన్స్ కౌన్సిల్స్, ప్యానెల్ అడ్వకేట్లు, పోలీసు సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు, కోర్టు మరియు న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

గడువులోగా ఉపాధి పనులు పూర్తి చేయాలి

- లక్ష్యాల సాధనలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

- అదనపు కలెక్టర్ ఖీమ్య నాయక్

వనపర్తి జిల్లా ప్రతినిధి, నవంబరు 11 (విజన్ ఆంధ్ర) : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (వీబీజీ రామ్‌జీ) కింద చేపట్టిన పనులన్నింటినీ నిర్దేశిత లక్ష్యాల మేరకు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్య నాయక్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్ బుధవారం అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉపాధి పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి ఈ సమావేశానికి హాజరైన ఖీమ్య నాయక్.. అనంతరం జిల్లా అధికారులతో సమీక్షించి తగు ఆదేశాలు జారీ చేశారు.

ప్రధాన పనులపై ప్రత్యేక దృష్టి

గ్రామాల్లో ఇంటింటికీ ఇంకుడు గుంతల నిర్మాణం, బోరుబావుల రీచార్జ్ నిర్మాణాలు, వ్యవసాయ కుంటల ఏర్పాటు పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ పనుల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం వహించినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రతి ఎంపీడీవో తమ పరిధిలోని గ్రామాల్లో పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, నిర్దేశిత లక్ష్యాలను సాధించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

నిధుల కొరత లేదు.. 15 రోజుల్లోనే బిల్లులు

ఇంకుడు గుంతల నిర్మాణాలకు ప్రభుత్వం వద్ద తగినన్ని నిధులు



అందుబాటులో ఉన్నాయని ఖీమ్య నాయక్ స్పష్టం చేశారు. పనులు పూర్తయిన 15 రోజుల్లోనే నిధులు విడుదలవుతాయని తెలిపారు. కాబట్టి నిధుల కొరతపై ఎలాంటి ఆందోళన చెందకుండా పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు సర్పంచులతో సమన్వయం చేసుకుంటూ గ్రామాల్లో పనులను వేగవంతంగా ప్రారంభించి, గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

కూలీల సమీకరణపై శ్రద్ధ గ్రామాల్లో కూలీల

సమీకరణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను కోరారు. గ్రామస్థులకు, కూలీలకు అవగాహన కల్పించి ఎక్కువ మంది ఉపాధి పనుల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తూ వీబీజీ రామ్‌జీ పనులన్నింటినీ విజయవంతంగా పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డీఆర్‌డీవో ఉమాదేవి, జడ్పీ సీఈవో యాదయ్య, డిప్యూటీ సీఈవో రామమహేశ్వర్, సంబంధిత జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, పంచాయతీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్య, క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్తు

- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

- మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల

- పాఠశాలలో ఘనంగా స్పోర్ట్స్ మీట్ ప్రారంభం



వనపర్తి జిల్లా ప్రతినిధి,నవంబర్ 11 (విజన్ ఆంధ్ర) : విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యతనివ్వాలని, క్రీడలే విద్యార్థులను ప్రపంచానికి పరిచయం చేస్తూ విశ్వవ్యాప్త గుర్తింపు తెస్తాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. బుధవారం వనపర్తి మండలం చిట్యాల గ్రామంలోని మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో నిర్వహించిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. చిన్నతనం నుంచే ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటిని సాధించే దిశగా విద్యార్థులు క్రమశిక్షణతో కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. జీవితంలో పులిలా ధైర్యంగా ముందుకు సాగుతూ నిర్దేశించుకున్న గమ్యాన్ని చేరుకోవాలని ఆకాంక్షించారు.

విద్యారంగానికి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రత్యేక ప్రాధాన్యత

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు



మెస్ ఛార్జీలు పెంచడం, నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్యాబోధన అందించడం, విద్యార్థులకు అవసరమైన దుస్తులు, పాఠ్యపుస్తకాలను విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే పాఠశాలలకు చేర్చడం వంటి చర్యలు ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల మెరుగుదల, డిజిటల్ విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు.

క్రీడలతో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు


క్రీడల్లో గెలుపోటముల కంటే క్రమశిక్షణ, పట్టుదలే ముఖ్యమని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఉద్ఘాటించారు. క్రీడలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, సమయపాలన, జట్టుగా పనిచేసే తత్వాన్ని పెంపొందిస్తాయని చెప్పారు. చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ చాటి తల్లిదండ్రులకు, గురువులకు, పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాధవి ఎస్ఎల్ఎన్ రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, సర్పంచ్ సాలమ్మ బాలునాయక్, గ్రామ నాయకులు రఘుపతిరావు, డిసిఓ శ్రీవేణి, చిట్యాల కాలేజీ ప్రిన్సిపాల్ బి.గురువయ్య గౌడ్, చిట్యాల పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, నిర్వాహకులు కృష్ణ కుమార్, ధనుంజయ, అన్ని పాఠశాలల పిఈటిలు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆదరణ పొందిన నాయకురాలు పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు..!

- ఘనంగా మాజీ కార్పొరేటర్ జన్మదిన వేడుకలు..

- పెద్ద ఎత్తున తరలివచ్చిన రాజకీయ ప్రముఖులు, నాయకులు, అభిమానులు

- జన్మదినం సందర్భంగా కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వాటర్ ప్లాంట్ నిర్మాణానికి ఆర్థిక సహాయం



కాప్రా/ఓ.యు.నవంబర్ 11(విజన్ ఆంధ్ర ప్రతినిధి): ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, పేదల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ ప్రజల ఆదరణ పొందుతున్న డాక్టర్. ఏ.ఎస్. రావునగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం నాడు ఘనంగా నిర్వహించారు. కమలానగర్‌లోని ఆమె నివాసంలో పీ.ఎం.ఆర్. యువసేన ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు, అధికారులు, సామాజిక సేవకులు, పాత్రికేయులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా పజ్జూరి పావని మణిపాల్ రెడ్డికి పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదిన వేడుకలను పురస్కరించుకుని కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టనున్న వాటర్ ప్లాంట్ నిర్మాణానికి ఆమె ఆర్థిక సహాయంగా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కార్పొరేటర్‌గా పనిచేసిన సమయంలో డివిజన్ అభివృద్ధికి పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి విశేష కృషి చేశారని కొనియాడారు. ముఖ్యంగా కాలనీల్లో రహదారులు, పారిశుద్ధ్యం, తాగునీరు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరిపేవారని పేర్కొన్నారు. పదవిలో ఉన్నా లేకపోయినా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం ఆమెకు స్థానికంగా ప్రత్యేక గుర్తింపు తెచ్చిందన్నారు. పేదలు, మహిళలు, వృద్ధులు తమ సమస్యలను నేరుగా తెలియజేసుకునేలా అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారని ప్రశంసించారు. ప్రజాసేవలో ఆమె మరిన్ని విజయాలు సాధించాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానుల రాకతో ఆమె నివాసం సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాఘవరెడ్డి, ఏఎస్ రావునగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేశెట్టి ప్రసాద్, సంఘ సంస్కర్త బండారి నీలం రెడ్డి, తెలంగాణ రెవెన్యూ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు వంగ రవీందర్ రెడ్డి, చర్లపల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, స్వర్ణరాజ్, జవహర్ నగర్ స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాది పెంచాల సురేందర్ రావు, డి. రాజేందర్ రెడ్డి, వంజారి ప్రవీణ్, మండ సురేష్, మట్ట రాజేశ్వర్ రెడ్డి, దమ్మాయిగూడ మాజీ సర్పంచ్ యాదగిరి గౌడ్, డీఈ అన్వర్ పాషా, ఏఈ రామకృష్ణ, ఏఎంసీ బి.నారాయణరెడ్డి, పద్మశాలి సంఘం ప్రతినిధులు దీప, కాంగ్రెస్ నాయకులు పత్తి కుమార్, కిరణ్, రామలింగం, కుషాయిగూడ ఇన్‌స్పెక్టర్ ఎల్. భాస్కర్ రెడ్డి, ఎస్ఐలు సుధాకర్ రెడ్డి, సాయిలు, వెంకన్న, విజయ్, సతీష్, పాత్రికేయులు విజయ్, నరసింహారెడ్డి, రామచంద్రమూర్తి, రమేష్, సింగం రాజు, నర్రా శ్రీనివాస్ రెడ్డి, రాజేష్, గోవర్ధన్, ఉమేష్, ప్రకాష్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల ప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు.



జాతీయ విద్యా దినోత్సవం ఘనంగా నిర్వహణ

- మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కు ఘన నివాళి



నిజామాబాద్ నవంబర్11:(విజన్ ఆంధ్ర) : తెలంగాణ యూనివర్సిటీలో భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు, గొప్ప విద్యావేత్త మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ గోపీశెట్టి రాంబాబు ముఖ్య అతిథిగా హాజరుకాగా, మైనారిటీ సెల్ డైరెక్టర్ డా. మహమ్మద్ అబ్దుల్ ఖవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డా. ఏ. పున్నయ్య, ఆర్ట్స్ డీన్ ప్రొఫెసర్ మూసా ఖురేషి, ప్రొఫెసర్ గుల్-ఎ-రాణా, ప్రొఫెసర్ పార్వతి, ప్రొఫెసర్ రవీందర్ రెడ్డి, నాగరాజు, చక్రవర్తి తదితర అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యారంగ అభివృద్ధికి, విద్యా సమానత్వానికి, ఆధునిక భారత విద్యావ్యవస్థ నిర్మాణానికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలను స్మరించుకున్నారు.

విద్యారంగ అభివృద్ధికి అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలు చిరస్మరణీయం

- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య



మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 11 (విజన్ ఆంధ్ర) : భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు, గొప్ప విద్యావేత్త, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశంలో విద్యారంగ అభివృద్ధికి అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. బుధవారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భావన సమావేశ మందిరంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ విద్యా దినోత్సవ వేడుకలకు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, అధికారులతో కలిసి హాజరై ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారతదేశ విద్యారంగ అభివృద్ధికి పునాదులు వేసిన మహనీయులలో ఒకరని, స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించడంతో పాటు, స్వతంత్ర భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా దేశంలో విద్యావ్యవస్థ బలోపేతానికి విశేష కృషి చేశారని తెలిపారు. దేశంలోని ప్రతి ఒక్కరికీ విద్య అందుబాటులో ఉండాలని, పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో అనేక విద్యా సంస్కరణలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ఉన్నత విద్య, సాంకేతిక విద్య, పరిశోధన రంగాల అభివృద్ధికి ఆజాద్ చేసిన కృషి దేశ ప్రగతికి ఎంతో దోహదపడిందని తెలిపారు. విద్య అనేది కేవలం ఉద్యోగం పొందేందుకు మాత్రమే కాకుండా, వ్యక్తిత్వ వికాసానికి, సామాజిక సమానత్వానికి, దేశాభివృద్ధికి ప్రధాన సాధనమని ఆజాద్ భావించారని తెలిపారు. మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ విద్యకు ప్రాధాన్యతనిస్తూ, సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత



కీసర, నవంబర్ 11, విజన్ ఆంధ్ర : ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ. 60 వేల చెక్కును నాగారం డివిజన్ ఇందిరా ప్రియదర్శిని కాలనీకి చెందిన నగేష్ కు, రూ. 30 వేల చెక్కును మధుర నగర్ కాలనీకి చెందిన లక్ష్మికి బుధవారం నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో మల్కాజిగిరి నియోజకవర్గం పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ చేతుల మీదుగా అందజేశారు.



తెల్లకోటు వెనుక దైవత్వం...!!

- పెదదోవ పడితే శూన్యమయ్యే జీవితం

- సిమ్స్ మెడికల్ కాలేజీలో సీపీ హితబోధ



పెద్దపల్లి బ్యూరో చీఫ్, నవంబర్ 11 (విజన్ ఆంధ్ర): ఆ తెల్లని కోటు ధరించడం కేవలం ఒక యూనిఫాం వేసుకోవడం కాదు... సమాజం కళ్లెదుట నడిచే 'దేవుడి' స్థానంలో నిలబడేందుకు తీసుకునే మహోన్నత ప్రమాణం! ప్రాణాపాయంలో కొట్టుమిట్టాడే నిస్సహాయుడికి ప్రాణం పోసే సంజీవిని ఆ చేతులు. అలాంటి పవిత్రమైన చేతులతో జూనియర్లను వేధించే ర్యాగింగ్ రాక్షసత్వాన్ని తేవొద్దు... జీవితాలను బూడిద చేసే మత్తు మహమ్మారి మాయలో పడొద్దు అంటూ గోదావరిఖని సింగరేణి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (సిమ్స్) వేదికగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా చేసిన ప్రసంగం ప్రతీ మెడికో హృదయాన్ని తాకింది.

మీరు కేవలం డాక్టర్లు కాదు... ప్రత్యక్ష దైవాలు!!

కాలేజీ ఆవరణలో యాంటీ ర్యాగింగ్, డ్రగ్స్ దుష్పరిణామాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో సీపీ భావోద్వేగంగా మాట్లాడారు. "వైద్య వృత్తి అనేది కేవలం సంపాదన కోసమో, కెరీర్ కోసమో చేసే సాధారణ ఉద్యోగం కాదు. కంటికి కనిపించని దేవుడి స్థానంలో, కనిపించే ప్రాణదాతలుగా నిలిచే పరమ పవిత్రమైన బాధ్యత. అలాంటి ఉజ్వల భవిష్యత్తు వైపు సాగుతున్న మీరు, విలువలు మరిచి రాక్షసత్వానికి తావిస్తే మీ తెల్లకోటు విలువ ఏమవుతుంది?" అని ప్రశ్నించారు.

ర్యాగింగ్ భయం కాదు... మార్గదర్శకత్వం ముఖ్యం!

విద్యార్థి దశలో ఏర్పడే బంధాలు జీవితాంతం నిలవాలి తప్ప, జూనియర్ల గుండెల్లో చేదు జ్ఞాపకాలుగా మిగలకూడదని స్పష్టం చేశారు.
నాటి రోజులను గుర్తుచేసుకుంటూలి తాను తిరుచ్చి ఎన్ఐటీలో చదువుతున్న రోజుల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీ హెడ్‌గా పనిచేసిన అనుభవాలను గుర్తుచేసుకుంటూ, సురక్షితమైన వాతావరణంలో మాత్రమే ప్రతిభ వికసిస్తుందని గుర్తుచేశారు.

ఏసీపీ రమేశ్ హితవు

"సీనియర్లు తోబుట్టువుల్లా జూనియర్లకు అండగా నిలవాలి. భయం లేని వాతావరణం కల్పించినప్పుడే సంస్థకు నిజమైన కీర్తి వస్తుంది" అని గోదావరిఖని ఏసీపీ ఎం.రమేశ్ పేర్కొన్నారు.

మత్తులో మునిగితే... తలరాతే తలకిందులు!

డ్రగ్స్, గంజాయి వాడకంపై సీపీ అత్యంత కఠినమైన హెచ్చరికలు జారీ చేశారు:

ఒక్కసారి అలవాటైనా అంతమే

డీ-అడిక్షన్ సెంటర్లలో నరకం చూస్తున్న యువతను చూస్తే గుండె తరుక్కుపోతుందని, ఒక్క పఫ్ లేదా ఒక్క డోస్ యావత్ కుటుంబాన్ని నాశనం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

చట్టం క్షమించదు

డ్రగ్స్ సరఫరా చేసినా, వాడినా కఠినమైన జైలు శిక్షలు తప్పవని, కొద్దిమంది స్వార్థానికి ప్రపంచస్థాయి వసతులున్న సిమ్స్ ప్రతిష్ఠ దెబ్బతినకూడదని అన్నారు. కళాశాల బాధ్యతలి హాస్టళ్లు, పార్కింగ్ ప్రాంతాల్లో యాంటీ డ్రగ్ కమిటీలు నిరంతరం కన్నేసి ఉంచాలని, అనుమానిత కదలికలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు.

అమ్మానాన్నల కలలను సాకారం చేయండి!

లక్షలాది మంది పోటీ పడే నీట్ పరీక్షను దాటుకుని, తల్లిదండ్రుల ఆశలు, కష్టాలను భుజాలపై మోస్తూ ఇక్కడి దాకా వచ్చారని, కొద్దిపాటి తప్పిదాలతో ఆ కలలను చిదిమేయవద్దని విద్యార్థులకు పిలుపునిచ్చారు. పేదలకు, ఆపన్నులకు అండగా నిలిచే నిజమైన మానవతావాదులుగా ఎదగడమే వైద్య విద్యకు ఇచ్చే నిజమైన అర్థమని స్పష్టం చేశారు. ఈ సదస్సులో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ హిమబిందు, ప్రిన్సిపాల్ దయాల్ సింగ్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రేఖ, వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ రమేశ్, ఆర్ఎస్ఐ ప్రవీణ్, ఎస్ఐలు మనోహర్, రాజశేఖర్, ప్రొఫెసర్లు, వార్డెన్ డాక్టర్ ఓబులేష్, పెద్ద సంఖ్యలో మెడికోలు పాల్గొన్నారు.

వనపర్తిలో ప్రతీ ఎకరాకూ సాగునీరే నా లక్ష్యం

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

- రైతులకు పెద్ద జీతగాడిలా పనిచేస్తా..

- బీఆర్ఎస్ నేతలకు కమిషన్ల కరువు వచ్చింది

- ఏదుల, అనంతపురం చెరువులకు సాగునీరు విడుదల





వనపర్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 11 (విజన్ ఆంధ్ర) : ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ఓట్లేసి గెలిపించిన ప్రజల రుణం అభివృద్ధి పనుల ద్వారా తీర్చుకుంటానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే తన ప్రధాన లక్ష్యమని తేల్చిచెప్పారు. బుధవారం ఏదుల రిజర్వాయర్ నుంచి డీ-5 కాలువ ద్వారా ఏదుల, అనంతపురం చెరువులకు సాగునీటిని విడుదల చేసే కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కాలువ వెంట ఉండి నీటిని విడుదల చేశారు.

రైతులకు పెద్ద జీతగాడిలా పనిచేస్తా..

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ఒక పెద్ద జీతగాడిలా పనిచేస్తానని పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా కరువు పరిస్థితులు నెలకొంటున్నప్పటికీ.. తెలంగాణలో, ముఖ్యంగా వనపర్తి ప్రాంతంలో అలాంటి పరిస్థితులు లేవని స్పష్టం చేశారు. సాగునీటి విషయంలో రైతులు ఇబ్బందులు పడకుండా ఇరిగేషన్ అధికారులు డ్యామ్ సేఫ్టీ నిబంధనలను పాటిస్తూ, కాలువల ద్వారా ఆయా గ్రామాలకు నీరు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

బీఆర్ఎస్ నేతలకు కమిషన్ల కరువు

అయితే, బీఆర్ఎస్ నాయకులకు మాత్రం నిజంగానే కరువు వచ్చిందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఎద్దేవా చేశారు. గతంలో మాదిరిగా కమిషన్లు దండుకునే అవకాశం లేకపోవడమే వారి అసహనానికి కారణమని మండిపడ్డారు. కరువు వచ్చిందంటూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలని హితవు పలికారు. గత ప్రభుత్వ హయాంలో నల్లమట్టి, ఎర్రమట్టి తరలింపు పేరుతో కమిషన్లు వసూలు చేయడానికి మనుషులను పెట్టిన చరిత్ర వారిదని విమర్శించారు. అబద్ధపు ప్రచారాలు, కమిషన్ల ఆరోపణల నుంచి తప్పించుకున్న నాయకులు నేడు నీతులు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.

దత్తత పేరుతో మోసం.. పెండింగ్ పరిహారాలు చెల్లించాం

గత పాలకులు ఏదుల గ్రామాన్ని దత్తత తీసుకున్నామని గొప్పలు చెప్పుకున్నప్పటికీ, ఒక బ్యాంకు ఏర్పాటు మినహా గ్రామానికి చెప్పుకోదగ్గ అభివృద్ధి చేయలేదని ఎమ్మెల్యే విమర్శించారు. రిజర్వాయర్ నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే పెండింగ్‌లో ఉన్న నష్టపరిహారాన్ని అందించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. ఏదుల, కొంకలపల్లి, బండరావిపాకుల తదితర గ్రామాల సమగ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని తెలిపారు.

ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, సన్నబియ్యం పంపిణీ వంటి సంక్షేమ పథకాలతో ప్రజలకు అండగా నిలుస్తున్నామని చెప్పారు. తనపై ఎవరికైనా రాజకీయ కక్షతో కేసులు పెట్టాలనిపిస్తే ముందుగా తనపైనే పెట్టాలని, ప్రజల కోసం పనిచేయడంలో తాను ఎప్పుడూ వెనుకడుగు వేయనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు అధ్యక్షులు వెంకటేష్, ఉపాధ్యక్షులు సత్యశీలారెడ్డి, మండల అధ్యక్షుడు సుఖేందర్ రెడ్డి, ఉమ్మడి గోపాల్‌పేట మండల యూత్ అధ్యక్షుడు జానకిరాములు, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటేష్, సర్పంచులు పరుశురామ్ తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

అర్బన్ ప్రాంతాలలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం

- ఫ్లాట్ల కేటాయింపునకు దరఖాస్తుల ఆహ్వానం

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిజామాబాద్, నవంబర్ 10 :(విజన్ ఆంధ్ర) రాష్ట్రంలోని నగర ప్రాంతాల్లో నివసిస్తున్న అర్హులైన నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో తెలంగాణ హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ' లిఇందిరమ్మ టవర్స్ నిర్మాణం చేపట్టి, అందుబాటు ధరల్లో ఫ్లాట్ల కేటాయింపు కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తోందని కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని నిజామాబాద్ సహా గ్రేటర్ వరంగల్, హనుమకొండ, నల్గొండ, మహబూబ్ నగర్ మొత్తం ఐదు పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలు జరిపి, అర్హులైన వారికి ఫ్లాట్లు కేటాయించాలని నిర్ణయించిందని అన్నారు. ఇందులో భాగంగా నిజామాబాద్ నాగారం ప్రాంతంలో గల ఆర్‌జీకే కాలనీలో ఇందిరమ్మ టవర్ నిర్మాణం జరిపి 480 ఫ్లాట్ల కేటాయింపు కోసం అర్హులైన వారి నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతోందన్నారు.

ఫ్లాట్ విస్తీర్ణం, ధర, ప్రభుత్వ రాయితీ వివరాలు

ప్రతి ఫ్లాట్ రిజిస్ట్రేషన్ విస్తీర్ణం 512 చదరపు



అడుగులుగా నిర్ణయించారని, ఒక్కో ఫ్లాట్‌పై ప్రభుత్వం రూ.5 లక్షల సబ్సిడీ అందించనుందని కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడించారు. ఫ్లాట్ల నిర్మాణానికి అవసరమైన స్థలం ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని అన్నారు. ప్రభుత్వ సబ్సిడీ మినహాయించి, ఒక్కో ఫ్లాట్‌కు లబ్ధిదారుడు తన వాటా రూపంలో రూ.3.50 లక్షలు చెల్లించాల్సి ఉంటుందని తాత్కాలికంగా నిర్ణయించారని తెలిపారు.

దరఖాస్తు రుసుము, ఈఎండీ వివరాలు

ఒక్కో దరఖాస్తుకు రూ.100 (తిరిగి చెల్లించబడదు) రుసుము ఉంటుందని, ఈఎండీ / టోకెన్ అడ్వాన్స్ కింద రూ.10,000 చెల్లించాలని అన్నారు. ఫ్లాట్ కేటాయింపు జరగని వారికి ఈఎండీ తిరిగి వాపసు చేస్తారని తెలిపారు. ఫ్లాట్ కేటాయింపు జరిగిన వారికి ఈ మొత్తాన్ని లబ్ధిదారుడి వాటాలో సర్దుబాటు చేస్తారని అన్నారు.

అర్హత నిబంధనలు

దరఖాస్తు చేసుకునే వారికి సంబంధిత మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎక్కడా సొంత ఇల్లు లేదా ఫ్లాట్ ఉండకూడదని తెలిపారు. కుటుంబ వార్షిక ఆదాయం రూ.6 లక్షలకు మించకూడదని, ఫ్లాట్‌ను 10 సంవత్సరాల పాటు విక్రయించడం లేదా అద్దెకు ఇవ్వడం అనుమతించబడదని కలెక్టర్ స్పష్టం చేశారు. అయితే బ్యాంకు మార్ట్ గేజ్‌కు అనుమతి ఉంటుందని సూచించారు. ఒక కుటుంబం నుంచి ఒకే దరఖాస్తు, ఒకే ఫ్లాట్‌కు మాత్రమే అవకాశం కల్పిస్తారని అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నివసించే వారు మాత్రమే ఈ పథకం కింద దరఖాస్తు చేసుకునేందుకు అర్హులను కలెక్టర్ పేర్కొన్నారు.

చెల్లింపుల విధానం

ఫ్లాట్ కోసం ఎంపిక అయిన లబ్ధిదారులు తమ వాటా మొత్తాన్ని విడతల వారీగా చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. తాత్కాలిక కేటాయింపు సమయంలో రూ.1 లక్ష, ఆర్‌సీసీ నిర్మాణం పూర్తయినప్పుడు రూ.1 లక్ష,, ఫినిషింగ్ దశలో రూ.1 లక్ష, నిర్మాణం పూర్తయి ఫ్లాట్ అప్పగించే సమయంలో మిగిలిన మొత్తం వాటాను చెల్లించాలని అన్నారు.

ఎంపిక ప్రక్రియ

అర్హులైన దరఖాస్తుదారులను గుర్తించేందుకు ముందుగా ఐడీ వెరిఫికేషన్ నిర్వహిస్తారని, అనంతరం లాటరీ విధానం ద్వారా ఫ్లాట్లు కేటాయించి, ఎంపికైన లబ్ధిదారుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారని కలెక్టర్ వివరించారు.

దరఖాస్తు విధానం, చివరి తేదీ

అర్హులైన అభ్యర్థులు సంబంధిత మీ సేవా కేంద్రాల ద్వారా లేదా అధికారిక మీ సేవా వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. దరఖాస్తుల స్వీకరణకు డిసెంబర్ 05 చివరి తేదీ (05-12-2026) అని తెలిపారు. మరిన్ని వివరాల కోసం హెల్ప్‌లైన్ నంబర్ 040-24603572 ను సంప్రదించవచ్చని సూచించారు. అర్హులైన నిజామాబాద్ నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు.

కాలేజీల్లో సినిమా షోలకు చెక్..

చేస్తున్నారని విద్యా వర్గాల్లో చర్చ జరుగుతోంది.
సినిమా కార్యక్రమాల కోసం కాలేజీ యాజమాన్యాలు భారీగా డబ్బులు వసూలు చేస్తున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. విద్యార్థుల భద్రతను పక్కనపెట్టి, వాణిజ్య ప్రయోజనాల కోసమే ఇలాంటి కార్యక్రమాలకు అనుమతి ఇస్తున్నారని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దాండియా, ఫ్రెషర్స్ పార్టీ, సినిమా ఆడియో లాంచ్ పేరుతో కాలేజీల్లో జరుగుతున్న కార్యక్రమాలు విద్యార్థుల చదువుకు కూడా ఆటంకం కలిగిస్తున్నాయని విద్యావేత్తలు చెబుతున్నారు.
క్లాసులు జరుగుతున్న సమయంలోనే సినిమా ప్రమోషన్ కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థులు క్లాసులకు వెళ్లకుండా అక్కడికే వెళ్తున్నారని, దీంతో హాజరు శాతం కూడా తగ్గిపోతోందని అధ్యాపకులు చెబుతున్నారు. "కాలేజీ అంటే చదువుకోవడానికి, క్రీడలు ఆడటానికి. కానీ ఇప్పుడు కాలేజీలు సినిమా థియేటర్లుగా మారిపోయాయి. దీనివల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోంది" అని ఓ విద్యావేత్త ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.

తొక్కిసలాటలో గాయాలు.. ప్రభుత్వానికి ఫిర్యాదులు

ఇటీవల జరిగిన కొన్ని ఘటనలు ప్రభుత్వాన్ని కదిలించినట్లు తెలుస్తోంది. ఒక కాలేజీలో సినిమా ప్రమోషన్ సందర్భంగా తొక్కిసలాట జరిగి పలువురు విద్యార్థులు గాయపడ్డారని, మరో కాలేజీలో దాండియా కార్యక్రమంలో స్టేజ్ కూలి విద్యార్థులు గాయపడ్డారని సమాచారం. ఈ ఘటనలపై తల్లిదండ్రులు ప్రభుత్వానికి ఫిర్యాదులు చేశారని, సోషల్ మీడియాలో కూడా పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయని తెలుస్తోంది.
తల్లిదండ్రులు మాట్లాడుతూ "సినిమా హీరోలను చూడటానికి పిల్లలు కాలేజీకి వెళ్తున్నారా? లేక చదువుకోవడానికి వెళ్తున్నారా? అర్థం కావడం లేదు" అని ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది.
విద్యార్థి సంఘాలు కూడా ఈ అంశంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. కాలేజీల్లో సినిమా కార్యక్రమాలు నిషేధించాలని, విద్యాసంస్థల పవిత్రతను కాపాడాలని విద్యార్థి సంఘ నేతలు డిమాండ్ చేస్తున్నారు. విద్యాసంస్థల్లో వాణిజ్య కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థులపై తీవ్ర ప్రభావం పడుతోందని, వారి మనసులు చదువు మీద నుంచి మళ్లుతున్నాయని విద్యార్థి నేతలు చెబుతున్నారు.

ప్రభుత్వం సీరియస్.. ప్రత్యేక చట్టానికి కసరత్తు

ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం సీరియస్ అయినట్లు తెలుస్తోంది. విద్యాసంస్థల ప్రాంగణాల్లో సినిమా, వాణిజ్య, వినోద కార్యక్రమాలను పూర్తిగా నిషేధించేలా ప్రత్యేక చట్టం తీసుకురావాలని భావిస్తోంది. విద్యాశాఖ, హోం శాఖ, న్యాయ శాఖ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం.
విద్యాసంస్థల్లో ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించవచ్చు, ఎలాంటివి నిర్వహించకూడదు అనే అంశంపై స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలని విద్యాశాఖ అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. విద్య, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు తప్ప మరే ఇతర వాణిజ్య కార్యక్రమాలకు అనుమతి ఇవ్వకూడదని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది.
నిబంధనలు ఉల్లంఘించిన కాలేజీలపై కఠిన చర్యలు తీసుకునేలా చట్టంలో నిబంధనలు పెట్టాలని యోచిస్తున్నారు. జరిమానా, గుర్తింపు రద్దు వరకు చర్యలు ఉండేలా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. అంతేకాకుండా కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్, విద్యాశాఖ అనుమతి తప్పనిసరి చేసే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.
చట్టంలో ఏయే అంశాలు ఉండాలనే దానిపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ప్రైవేట్, ప్రభుత్వ విద్యాసంస్థలు, డీమ్డ్ యూనివర్సిటీలు, ఇంజనీరింగ్, మెడికల్, డిగ్రీ కాలేజీలు అన్నింటికీ ఈ చట్టం వర్తించేలా చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. స్కూళ్లలో కూడా ఇలాంటి కార్యక్రమాలు జరగకుండా చూడాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు సమాచారం.

కాలేజీ యాజమాన్యాల్లో గుబులు.. సినీ పరిశ్రమలో భిన్నాభిప్రాయాలు

ప్రభుత్వ నిర్ణయంతో కాలేజీ యాజమాన్యాల్లో గుబులు మొదలైనట్లు తెలుస్తోంది. సినిమా కార్యక్రమాల ద్వారా వచ్చే ఆదాయం ఆగిపోతుందని, దీంతో తమకు నష్టం వస్తుందని కొందరు యాజమాన్యాలు భావిస్తున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే విద్యార్థుల భద్రత కంటే డబ్బు ముఖ్యం కాదని, ప్రభుత్వ నిర్ణయాన్ని గౌరవించాలని మరికొందరు యాజమాన్యాలు చెబుతున్నట్లు తెలుస్తోంది.
మరోవైపు సినిమా పరిశ్రమలో మాత్రం ఈ నిర్ణయంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రమోషన్లకు కాలేజీలు ముఖ్య వేదికగా ఉంటాయని, నిషేధం విధిస్తే ఇబ్బందులు తప్పవని కొందరు నిర్మాతలు అంటున్నారు. కాలేజీల్లో ప్రమోషన్ చేస్తే సినిమాకు యువతలో మంచి క్రేజ్ వస్తుందని, అది లేకపోతే సినిమా వ్యాపారం దెబ్బతింటుందని వారు చెబుతున్నారు. అయితే విద్యార్థుల భద్రతే ముఖ్యమని, ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని మరికొందరు చెబుతున్నారు. సినిమా ప్రమోషన్లకు ఇతర వేదికలు ఉన్నాయని, కాలేజీలనే నమ్ముకోవాల్సిన అవసరం లేదని సినీ ప్రముఖులు అంటున్నారు.

తల్లిదండ్రులు, విద్యావేత్తల హర్షం

ప్రభుత్వ నిర్ణయంపై తల్లిదండ్రులు, విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పిల్లలను చదువు కోసం కాలేజీకి పంపితే, అక్కడ సినిమా షోలు, డ్యాన్సులు జరుగుతున్నాయని, దీంతో పిల్లలు దారి తప్పుతున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయం సరైనదని, దీన్ని త్వరగా అమలు చేయాలని కోరుతున్నారు.
"కాలేజీలో చదువు, క్రీడలు, సైన్స్ ఎగ్జిబిషన్లు, సాంస్కృతిక కార్యక్రమాలు జరగాలి. సినిమా ప్రమోషన్లు కాదు. ప్రభుత్వం చాలా మంచి నిర్ణయం తీసుకుంది" అని ఓ విద్యావేత్త అన్నట్లు తెలుస్తోంది. విద్యాసంస్థలు వ్యాపార కేంద్రాలుగా మారకుండా చూడాలని, విద్యా ప్రమాణాలు పెంచడంపై దృష్టి పెట్టాలని విద్యావేత్తలు సూచిస్తున్నారు.
విద్యాసంస్థల్లో సినిమా కార్యక్రమాలపై నిషేధం విధించే చట్టం ఎప్పుడు వస్తుంది, దానిలో ఎలాంటి నిబంధనలు ఉంటాయనే అంశంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ప్రభుత్వం తీసుకురాబోయే చట్టం విద్యా వ్యవస్థలో పెద్ద మార్పుకు దారి తీస్తుందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

తెలంగాణలో విద్యా విప్లవానికి శ్రీకారం..

ఈ సమీక్షలో తీసుకున్న నిర్ణయాలు రాబోయే రోజుల్లో తెలంగాణ విద్యా వ్యవస్థ రూపురేఖలను పూర్తిగా మార్చేస్తాయని విద్యా వర్గాలు అంటున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా విద్యార్థి కేంద్రంగా విద్యా విధానాన్ని రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పిల్లల చదువు, వారి భవిష్యత్తు, వారి నైపుణ్యం, వారి ఆత్మవిశ్వాసం ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని ఈ సంస్కరణలు తీసుకువస్తున్నట్లు సీఎం చెప్పారు.

వచ్చే ఏడాది నుంచి 12వ తరగతి వరకు విధానం

ఈ సందర్భంగా వచ్చే ఏడాది నుంచి 12వ తరగతి వరకు విధానాన్ని అమలు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి ఇప్పటి వరకు ఉన్న ప్రగతిని అధికారులు వివరించారు. నర్సరీ నుంచి 4వ తరగతి వరకు ప్రాథమిక విద్య, 5 నుంచి 8వ తరగతి వరకు సెకండరీ, 9 నుంచి 12వ తరగతి వరకు సీనియర్ సెకండరీ విధానాన్ని అమలు చేయాలని సీఎం ఆదేశించారు.
ఇప్పటి వరకు ఉన్న విధానంలో పిల్లలు 10వ తరగతి తర్వాత ఇంటర్ కోసం వేరే కాలేజీకి వెళ్లాల్సి వచ్చేది. కొత్త పాఠశాల, కొత్త వాతావరణం, కొత్త ఫీజులు, కొత్త ప్రయాణం ఇవన్నీ పిల్లలకు, తల్లిదండ్రులకు పెద్ద భారంగా మారేవి. ఇకపై అలా ఉండదని సీఎం స్పష్టం చేశారు. ఒకే పాఠశాలలో నర్సరీ నుంచి 12వ తరగతి వరకు చదువుకునే వెసులుబాటు ఉంటుందని, దీనివల్ల పిల్లలకు చదువుపై నిరంతర ఆసక్తి ఉంటుందని ఆయన అన్నారు.
12వ తరగతి వరకు విద్యార్థులను భాషా, సమాచార నైపుణ్యాలపై పూర్తి పట్టు సాధించేలా తీర్చిదిద్దాలన్నారు. తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో పిల్లలు ధారాళంగా మాట్లాడగలగాలి, రాయగలగాలి అని సీఎం చెప్పినట్లు తెలుస్తోంది. అదే విధంగా కంప్యూటర్, ఇంటర్నెట్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి ఆధునిక అంశాలపై కూడా పిల్లలకు అవగాహన ఉండాలని ఆయన సూచించారు. 12 వ తరగతి తర్వాత తమకు నచ్చిన సబ్జెక్టును ఎంచుకొని అందులోని నిపుణులుగా మారేందుకు విద్యార్థులకు అవకాశం ఉండాలన్నారు.
పదో తరగతి తర్వాత ఎక్కువ మంది చదువు మానేస్తున్నారు - సీఎం ఆవేదన
పదో తరగతి తర్వాత ఎక్కువ మంది విద్యార్థులు చదువు మానేస్తున్నారని, అందులో అత్యధికులు బాలికలు, దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలకు చెందిన పిల్లలే ఉంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.
ఈ విషయంపై సీఎం ఎంతో ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. పదో తరగతి తర్వాత ఇంటర్ కాలేజీ కోసం వేరే చోటికి వెళ్లాల్సి రావడం, ఫీజుల భారం, రవాణా ఇబ్బందులు, తల్లిదండ్రులకు అవగాహన లేకపోవడం వంటి కారణాలతో చాలా మంది పిల్లలు చదువును మధ్యలోనే ఆపేస్తున్నారని సీఎం చెప్పినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఆడపిల్లల విషయంలో ఈ సమస్య మరింత ఎక్కువగా ఉందని, చాలా మంది బాలికలు పదో తరగతితోనే చదువుకు స్వస్తి చెబుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం.
గ్రామీణ ప్రాంతాల్లో ఈ పరిస్థితి మరింత దారుణంగా ఉందని అధికారులు సీఎంకు వివరించినట్లు తెలుస్తోంది. గ్రామంలో 10వ తరగతి వరకు స్కూల్ ఉంటుంది, కానీ ఇంటర్ కోసం పట్టణానికి వెళ్లాల్సి వస్తుంది. ఆడపిల్లలను దూర ప్రాంతాలకు పంపడానికి చాలా మంది తల్లిదండ్రులు ఇష్టపడరు. దీంతో వారి చదువు అక్కడే ఆగిపోతుంది. కొందరు పిల్లలు కూలీ పనులకు, మరికొందరు చిన్న వయసులోనే పెళ్లిళ్లకు బలవుతున్నారు. ఈ దుస్థితిని మార్చాలంటే 12వ తరగతి వరకు ఒకే చోట విద్య అందించాలని సీఎం నిర్ణయించారు.
12వ తరగతి వరకు కొనసాగింపు ఉన్న కేంద్రీయ, నవోదయ విద్యాలయాలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో డ్రాపౌట్స్ సంఖ్య చాలా స్వల్పంగా ఉంటోందన్నారు. అంటే ఒకే చోట 12వ తరగతి వరకు చదువు ఉంటే పిల్లలు చదువు మానేయరని, ఇదే విధానాన్ని తెలంగాణలో కూడా అమలు చేయాలని సీఎం నిర్ణయించినట్లు తెలుస్తోంది.
దేశంలో 18 రాష్ట్రాల్లో 12వ తరగతి వరకు విధానమే అమల్లో ఉందన్నారు. విద్యార్థుల ప్రయోజనాలే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. "ఒక్క విద్యార్థి కూడా చదువుకు దూరం కాకూడదు. అదే మా ప్రభుత్వ లక్ష్యం" అని సీఎం అన్నట్లు తెలుస్తోంది. పేద కుటుంబంలో పుట్టిన పిల్లవాడైనా, గిరిజన గూడెంలో పుట్టిన ఆడపిల్లైనా అందరికీ సమానంగా నాణ్యమైన విద్య అందాలని సీఎం అన్నట్లు సమాచారం.

బోధన సిబ్బంది ప్రయోజనాలకు భంగం కలగనివ్వం

జూనియర్ కళాశాలల్లోని లెక్చరర్లు, బోధనేతర సిబ్బంది ఉద్యోగ, రిటైర్‌మెంట్ బెనిఫిట్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తామని తెలిపారు. కొత్త విధానం వల్ల ఎవరి ఉద్యోగానికి ఇబ్బంది రాదని, అందరినీ కలుపుకుని ముందుకు వెళ్తామని సీఎం భరోసా ఇచ్చినట్లు తెలుస్తోంది. లెక్చరర్ల సీనియారిటీ, ప్రమోషన్లు, వేతనాల విషయంలో ఎలాంటి మార్పు ఉండదని అధికారులు చెబుతున్నట్లు సమాచారం.
కొత్త విధానంపై లెక్చరర్లలో కొంత ఆందోళన ఉందని, దాన్ని తొలగించేందుకు సీఎం ప్రత్యేకంగా ఈ హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇంటర్ బోర్డు, పాఠశాల విద్యా శాఖలను కలిపి ఒకే వ్యవస్థగా మార్చినా, ఉద్యోగుల హక్కులకు ఎలాంటి భంగం కలగదని సీఎం చెప్పారు. ఉద్యోగులతో చర్చించి, వారి సూచనలు తీసుకుని ముందుకు వెళ్తామని ఆయన తెలిపినట్లు సమాచారం.

వసతి గృహాలు అద్దె భవనాల్లో వద్దు - సీఎం స్పష్టం

రాష్ట్రంలో సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూల్స్ ఎట్టి పరిస్థితుల్లోనూ అద్దె భవనాల్లో కొనసాగడానికి వీల్లేదని సీఎం అన్నారు. ఆయా వసతి గృహాలు, రెసిడెన్షియల్స్ స్కూళ్లను పూర్తి వసతులతో నిర్మించడానికి అవసరమైన కార్యాచరణ వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. వాటి నిర్మాణాలకు అవసరమైన నిధులు విడుదల చేస్తామని సీఎం తెలిపారు.
అద్దె భవనాల్లో నడుస్తున్న హాస్టళ్లలో పిల్లలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, తగినంత స్థలం లేకపోవడం, మరుగుదొడ్లు లేకపోవడం, తాగునీటి సమస్య వంటి వాటితో పిల్లలు బాధపడుతున్నారని సీఎం అన్నట్లు తెలుస్తోంది. ఇకపై ప్రతి హాస్టల్‌కు సొంత భవనం ఉండాలని, ఆ భవనంలో పిల్లలకు అన్ని వసతులు ఉండాలని సీఎం ఆదేశించారు.
పాఠశాలలు, హాస్టళ్లు, రెసిడెన్షియల్స్ స్కూళ్లలో మరుగుదొడ్లు నిర్మించాలని, వాటికి పూర్తి స్థాయిలో నీటి వసతి కల్పించాలని సీఎం ఆదేశించారు. "పిల్లలు చదువుకునే చోట కనీస వసతులు లేకపోతే ఎలా? హాస్టల్ అంటే ఇంటిలా ఉండాలి" అని సీఎం అన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా బాలికల హాస్టళ్లలో మరుగుదొడ్లు, నీటి వసతి, భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని సీఎం స్పష్టం చేసినట్లు సమాచారం.

యంగ్ ఇండియా స్కూళ్ల నిర్మాణంలో వేగం పెంచండి

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల (YIIRS) నిర్మాణ పురోగతిపై సీఎం సమీక్షించారు.˜××=ూ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, నిర్దేశిత సమయంలో నిర్మాణాలు పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆయా స్కూళ్లలో ల్యాండ్ స్కేపింగ్ ఏర్పాటు, ఇంటీరియర్, డిజిటల్ పరికరాలు, క్రీడా పరికరాలు, కిచెన్ సామగ్రి సేకరణకు సంబంధించి అత్యుత్తమ సంస్థలను ఎంపిక చేయాలని అధికారులను ఆదేశించారు. ఏదశలోనూ నాణ్యతలో రాజీపడొద్దని సూచించారు.
యంగ్ ఇండియా స్కూళ్లు ప్రైవేట్ కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ఉండాలని సీఎం భావిస్తున్నట్లు తెలుస్తోంది. పేద పిల్లలు కూడా అంతర్జాతీయ స్థాయి విద్యను అందుకోవాలని, వారికి అన్ని సౌకర్యాలు ఉండాలని సీఎం చెప్పినట్లు సమాచారం. ప్రతి యంగ్ ఇండియా స్కూల్‌లో డిజిటల్ క్లాస్ రూమ్స్, సైన్స్ ల్యాబ్, లైబ్రరీ, క్రీడా మైదానం, మంచి భోజనశాల ఉండాలని సీఎం సూచించారు.
క్యూర్ పరిధిలో నిర్మిస్తున్న స్కూళ్ల నిర్మాణ ప్రగతిపైనా సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. ఆయా స్కూళ్ల నిర్మాణాలపై సీఎం సంతృప్తి వ్యక్తం చేశారు. ఇంకా ఎక్కడైనా నిర్మాణాలు చేపట్టాల్సి ఉంటే వెంటనే ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

ఐటీఐలు, పాలిటెక్నిక్‌ల అప్‌డేట్‌కు నిధులు

ఐటీఐలను ఏటీసీలుగా అప్‌డేట్ చేసిన తర్వాత విద్యార్థుల నమోదు పెరగడంతో పాటు వాటిలో శిక్షణ పొందిన వారందరికీ ఉద్యోగాలు లభించాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పాలిటెక్నిక్‌ల అప్‌డేట్‌కు అవసరమైన నిధుల విడుదలను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ క్రమంలో శాఖపరమైన ఇబ్బందులు తలెత్తితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు.
చదువుతో పాటు నైపుణ్యం ఉంటేనే ఉద్యోగం వస్తుందని సీఎం అన్నట్లు తెలుస్తోంది. ఐటీఐలు, పాలిటెక్నిక్‌లలో ఆధునిక కోర్సులు ప్రవేశపెట్టాలని, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ ఇవ్వాలని సీఎం సూచించారు. విద్యార్థులు చదువు పూర్తి చేసిన వెంటనే ఉద్యోగం సంపాదించేలా తీర్చిదిద్దాలని ఆయన అన్నారు.

యూనివర్సిటీల్లో నియామకాల ప్రక్రియ వేగవంతం

యూనివర్సిటీల్లో అసిస్టెంట్, అసోసియేట్, ఇతర ప్రొఫెసర్ల నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నియామక ప్రక్రియకు సంబంధించిన నిబంధనలు కచ్చితంగా పాటించాలని, ఈ విషయంలో ఉన్నత విద్యా మండలి ఛైర్మన్, యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.
యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టుల వల్ల విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయని, వాటిని వెంటనే భర్తీ చేయాలని సీఎం అన్నట్లు తెలుస్తోంది. అర్హులైన అభ్యర్థులకు పారదర్శకంగా ఉద్యోగాలు ఇవ్వాలని, నియామకాల్లో ఎలాంటి అవకతవకలకు తావు ఉండకూడదని సీఎం హెచ్చరించినట్లు సమాచారం.

తల్లిదండ్రులు, విద్యావేత్తల్లో హర్షం

సీఎం తీసుకున్న నిర్ణయాలపై తల్లిదండ్రులు, విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. 12వ తరగతి వరకు ఒకే చోట చదువు ఉంటే తమ పిల్లలు చదువు మానేయరని తల్లిదండ్రులు అంటున్నారు. ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల భారం తగ్గుతుందని, ప్రభుత్వ స్కూళ్లలోనే నాణ్యమైన విద్య అందుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.
విద్యావేత్తలు కూడా సీఎం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నారు. ఇతర రాష్ట్రాల్లో విజయవంతమైన విధానాన్ని తెలంగాణలో కూడా అమలు చేయడం మంచి పరిణామమని వారు అంటున్నారు. విద్యార్థుల డ్రాపౌట్స్ తగ్గితే తెలంగాణ అక్షరాస్యతలో ముందుంటుందని వారు చెబుతున్నారు.
ఈ సమీక్షలో ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, పి.సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, ఇంటర్మీడియట్ బోర్డు డైరెక్టర్ అభిలాష అభినవ్, పాఠశాల విద్యా శాఖ సంచాలకుడు నవీన్ నికోలస్, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి, ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మొలుగారం కుమార్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి, టీజీఈడబ్ల్యూఐడీసీ డైరెక్టర్ గణపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యా రంగానికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలు చిరస్మరణీయం

- ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138వ జయంతి వేడుకలు
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



మెదక్, నవంబర్ 11:(విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి) : విద్యా వైతాళికుడు, భారతదేశ తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం నేటి యువతకు ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. బుధవారం, జిల్లా సమీకృత కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ హాజరై, మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన గావించి, పూలమాలలు సమర్పించి, ఘనంగా నివాళులర్పించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. 1923లో కేవలం 35 సంవత్సరాల వయసులోనే ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీకి అతి పిన్న వయస్కుడైన అధ్యక్షుడిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఎన్నికయ్యారని తెలిపారు. ఆయన జయంతి రోజును జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని పేర్కొన్నారు. దేశ తొలి విద్యా శాఖ మంత్రిగా విద్యారంగ అభివృద్ధికి, విద్యా సంస్కరణలకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఆధునిక విద్యా విధానాలు, విద్యా ప్రణాళికల రూపకల్పనలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. అప్పటివరకు అమలులో ఉన్న విద్యా విధానాల్లో మార్పులు తీసుకువచ్చి, దేశ అవసరాలకు అనుగుణంగా నూతన విద్యా విధానానికి పునాదులు వేశారని వెల్లడించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాలు, దేశభక్తి, విద్యారంగానికి ఆయన చేసిన సేవలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని, విద్యకు ప్రాధాన్యతనిస్తూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎంతో ఉన్నతమైన వ్యక్తిత్వం కలిగినప్పటికీ ఎలాంటి స్వార్థం లేకుండా దేశ సేవకే తన జీవితాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొని, ఎన్ని సవాళ్లు ఎదురైనా వెనుకడుగు వేయకుండా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడారని తెలిపారు. దేశానికి ఆయన అందించిన విశిష్ట సేవలను గుర్తించి, భారత ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారమైన 'భారతరత్న'తో సత్కరించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

కల్వకుర్తిలో బాలోత్సవ సందడి.. పిల్లల ప్రతిభకు పెద్ద వేదిక

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేతుల మీదుగా బాలోత్సవ ఆహ్వాన పత్రిక విడుదల
- మూఢనమ్మకాలపై వైజ్ఞానిక పోరాటానికి పిలుపు

తెలంగాణ స్టేట్ బ్యూరో, కల్వకుర్తి, నవంబర్ 11 (విజన్ ఆంధ్ర):

కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి బాలోత్సవ ఆహ్వాన పత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలోత్సవ కార్యక్రమాలు విద్యార్థులలో వికాసానికి, సామాజిక ఆలోచనలకు, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా వైజ్ఞానిక ప్రదర్శనలు తోడ్పడుతున్నాయని అన్నారు. బాలోత్సవం విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు.

విద్యార్థుల ప్రతిభకు వేదిక బాలోత్సవం

బాలోత్సవం అంటే కేవలం ఒక కార్యక్రమం కాదని, విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను బయటకు తీసే వేదిక అని ఎమ్మెల్యే అన్నారు. చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, సైన్స్ ప్రదర్శనలు, వ్యాసరచన, చిత్రలేఖనం, నాటకాలు వంటి అంశాల ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని ఆయన చెప్పారు. "పిల్లల్లో సృజనాత్మకతను పెంచడంలో బాలోత్సవం కీలక పాత్ర పోషిస్తోంది. మూఢనమ్మకాలను వదిలి, వైజ్ఞానిక ఆలోచనల వైపు పిల్లలు అడుగులు వేయాలంటే ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరం" అని ఎమ్మెల్యే అన్నారు.



పిల్లలు పుస్తకాలకే పరిమితం కాకూడదని, వారిలోని కళలు, నైపుణ్యాలు, సామాజిక స్పృహను పెంచాలని ఆయన అన్నారు. బాలోత్సవంలో పాల్గొనడం ద్వారా పిల్లలు స్టేజ్ భయాన్ని పోగొట్టుకుంటారని, నలుగురిలో మాట్లాడే ధైర్యం వస్తుందని, నాయకత్వ లక్షణాలు అలవడతాయని ఎమ్మెల్యే చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు కూడా తమ ప్రతిభను చూపించే అవకాశం బాలోత్సవం ద్వారా లభిస్తుందని, దీన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పట్టణాల్లో చదివే పిల్లలకు లభించే అవకాశాలు గ్రామాల పిల్లలకు కూడా రావాలని, అందుకే బాలోత్సవం లాంటి కార్యక్రమాలను గ్రామ స్థాయిలో కూడా నిర్వహించాలని ఆయన సూచించారు.

మూఢనమ్మకాలపై వైజ్ఞానిక ఆలోచన

సమాజంలో ఇంకా మూఢనమ్మకాలు, అంధ విశ్వాసాలు ఉన్నాయని, వాటిని పిల్లల ద్వారానే పోగొట్టాలని ఎమ్మెల్యే అన్నారు. సైన్స్ ప్రదర్శనలు, వైజ్ఞానిక ప్రయోగాల ద్వారా పిల్లలు ప్రతి దాని వెనుక ఉన్న కారణాన్ని తెలుసుకుంటారని, గుడ్డిగా నమ్మడం మానేస్తారని ఆయన చెప్పారు. "ఒక పిల్లవాడు సైన్స్ ప్రయోగం చేసి చూపిస్తే, వంద మంది పెద్దలు చెప్పిన మాట కంటే ఎక్కువ ప్రభావం చూపుతుంది. అందుకే పిల్లల్లో వైజ్ఞానిక దృక్పథం పెంచాలి" అని ఎమ్మెల్యే అన్నారు. సామాజిక సమస్యలపై కూడా పిల్లలు ఆలోచించాలని, పర్యావరణ పరిరక్షణ, నీటి పొదుపు, ప్లాస్టిక్ నిషేధం, బాల్య వివాహాల నిర్మూలన వంటి అంశాలపై పిల్లలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేయాలని ఆయన కోరారు.

కార్యక్రమంలో ప్రముఖుల హాజరు

ఈ సందర్భంగా కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల, వైస్ చైర్మన్ షానవాజ్, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్,మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, ఎంజేపీ ప్రిన్సిపాల్ నాగమణి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాల గురించి నిర్వాహకులు ఏపీ మల్లయ్య వివరించారు. కె.వి వెంకటయ్య, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

బాలోత్సవంలో నిర్వహించబోయే వివిధ పోటీలు, ప్రదర్శనల గురించి నిర్వాహకులు వివరించినట్లు తెలుస్తోంది. విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు బాలోత్సవం ఒక పండుగలా జరగాలని, అందరూ కలిసి దీన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

బాలోత్సవంలో పాల్గొనే విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. ప్రతి పాఠశాల నుంచి విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని, ఉపాధ్యాయులు వారిని ప్రోత్సహించాలని వారు కోరారు.

తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల్లో సంతోషం

ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆహ్వాన పత్రిక విడుదల కావడంతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల్లో సంతోషం వ్యక్తమైంది. బాలోత్సవం ద్వారా తమ పిల్లల ప్రతిభ బయటపడుతుందని తల్లిదండ్రులు అంటున్నారు. పిల్లలను చదువుతో పాటు ఇతర కార్యక్రమాల్లో కూడా పాల్గొనమని ప్రోత్సహిస్తామని ఉపాధ్యాయులు చెబుతున్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో బాలోత్సవానికి విద్యార్థుల నుంచి మంచి స్పందన వస్తున్నట్లు తెలుస్తోంది. ఈసారి బాలోత్సవం గతంలో కంటే ఘనంగా జరుగుతుందని నిర్వాహకులు చెబుతున్నారు.

ముచ్చింతల్‌లో మాతృసవనం పురస్కార్..

- మానవత ఫౌండేషన్‌కు ఘన సత్కారం!
- చినజీయర్ స్వామి సప్తతి మహోత్సవాల్లో మహిళా సేవలకు గుర్తింపు!



తెలంగాణ స్టేట్ బ్యూరో, నవంబర్ 11 (విజన్ ఆంధ్ర): శ్రీ శ్రీ శ్రీ చినజీయర్ స్వామి వారి సప్తతి మహోత్సవాల సందర్భంగా ముచ్చింతల్‌లోని శ్రీరామనగరం ప్రాంగణంలో ఘనంగా నిర్వహించిన మాతృసవనం పురస్కార్ కార్యక్రమంలో వివిధ రంగాల్లో సమాజానికి స్ఫూర్తిదాయక సేవలందిస్తున్న మాతృమూర్తులను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళలు మరియు ప్రభుత్వ పాఠశాల బాలికల ఆరోగ్య సమస్యలపై సమాజంలో అవగాహన కల్పిస్తూ, నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మానవత ఫౌండేషన్ ను శ్రీ శ్రీ శ్రీ చినజీయర్ స్వామి వారు మాతృసవనం పురస్కార్ అవార్డుతో సత్కరించడం ఎంతో ఆనందంగా, గర్వంగా ఉందని డాక్టర్ రమ్య తెలిపారు. ముచ్చింతల్‌లోని శ్రీరామనగరం ప్రాంగణం భక్తి, సేవా భావంతో నిండిపోయింది. సప్తతి మహోత్సవాల సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు, సేవా సంస్థల ప్రతినిధులు, మహిళలు హాజరయ్యారు. మాతృమూర్తుల సేవలను గుర్తించి సత్కరించడం ఈ ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

మహిళా ఆరోగ్యంపై మానవత ఫౌండేషన్ సేవలు

మహిళా ఆరోగ్యం, బాలికల సంక్షేమం మరియు సమాజ అభివృద్ధి కోసం మానవత ఫౌండేషన్ చేస్తున్న సేవలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే బాలికల ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించడం, మహిళలకు ఆరోగ్య పరీక్షలు, అవగాహన సదస్సులు నిర్వహించడం, పేద మహిళలకు అండగా నిలవడం వంటి కార్యక్రమాలను ఫౌండేషన్ నిరంతరం నిర్వహిస్తోంది. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, సమాజం ఆరోగ్యంగా ఉంటుందని ఫౌండేషన్ నమ్ముతోంది. అందుకే గ్రామాలు, పట్టణాల్లో తిరుగుతూ మహిళల ఆరోగ్య సమస్యలపై చైతన్యం కల్పిస్తోంది. బాలికల్లో రక్తహీనత, పోషకాహార లోపం, పరిశుభ్రత వంటి అంశాలపై ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది.

చినజీయర్ స్వామి చేతుల మీదుగా సత్కారం

శ్రీ శ్రీ శ్రీ చినజీయర్ స్వామి వారి చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకోవడం మానవత ఫౌండేషన్‌కు ఎంతో గర్వకారణంగా నిలిచింది. స్వామి వారు ఫౌండేషన్ చేస్తున్న సేవలను అభినందించినట్లు తెలుస్తోంది. మహిళల కోసం ఇలా సేవ చేస్తున్న సంస్థలు సమాజానికి ఎంతో అవసరమని ఆయన చెప్పినట్లు సమాచారం. ఈ గౌరవం మరింత బాధ్యతతో ముందుకు సాగేందుకు స్ఫూర్తినిస్తుందని మానవత ఫౌండేషన్ ప్రతినిధులు రమ్య తెలిపారు. ఇప్పటి వరకు చేసిన సేవలకు ఈ పురస్కారం గుర్తింపు అని, ఇకపై మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు చెప్పారు.

సేవకే గుర్తింపు

మాతృసవనం పురస్కార్ అంటే కేవలం ఒక అవార్డు కాదని, తల్లి వంటి మనసుతో సమాజానికి సేవ చేస్తున్న వారికి ఇచ్చే గౌరవమని నిర్వాహకులు రమ్య తెలిపారు. మానవత ఫౌండేషన్‌కు ఈ పురస్కారం రావడంతో ఫౌండేషన్ సభ్యులు, శ్రేయోభిలాషులు, మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

భూముల రీసర్వే ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలి

- భూముల రీసర్వే ప్రక్రియపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- ఈ నెలాఖరులోగా తొలి విడత రీసర్వే ప్రక్రియను పూర్తి చేయాలి
- తప్పిదాలకు తావులేకుండా నాణ్యతతో పూర్తి చేయాల
- అవకతవకలకు పాల్పడితే సస్పెన్షన్‌తో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టీకరణ

నిజామాబాద్, నవంబర్ 11 :(విజన్ ఆంధ్ర) రాష్ట్రంలో భూముల రీసర్వే ప్రక్రియను ప్రజలకు మేలు జరిగేలా, సానుకూల వాతావరణంలో పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. తప్పిదాలకు తావులేకుండా పూర్తి పారదర్శకంగా, నాణ్యతతో ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. బుధవారం సాయంత్రం హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో భూముల రీసర్వే ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. భూముల రీసర్వే ప్రక్రియపై ఇప్పటికే పలుమార్లు సమావేశాలు నిర్వహించామని, ఉమ్మడి జిల్లాలలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ జిల్లా స్థాయి నుంచి మండల స్థాయి వరకు రెవెన్యూ అంశాలపై సమీక్షలు నిర్వహించామని మంత్రి గుర్తు చేశారు. రీసర్వే ఫలితాలు క్షేత్రస్థాయిలో ఎలా ఉన్నాయో తెలుసుకునేందుకు గ్రౌండ్ రిపోర్టులను సేకరిస్తున్నామని, రీసర్వే సందర్భంగా ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై సమగ్రంగా చర్చిస్తున్నామని తెలిపారు. క్షేత్రస్థాయి నివేదికల ఆధారంగా అవసరమైన మార్పులు, సవరణలు చేపట్టాలని, వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించేలా నివేదికలు ఉండాలని అధికారులకు సూచించారు. ఈ నెలాఖరులోగా ప్రతి జిల్లాలో తొలి విడతలో ఎంపిక చేసిన 70 గ్రామాలతో పాటు నక్షా లేని గ్రామాల్లో రీసర్వే ప్రక్రియను పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని



సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి మండలంలో రీసర్వే కోసం రెండు బృందాలను ఏర్పాటు చేసి సకాలంలో రీసర్వే పక్కాగా పూర్తి చేయాలని ఆదేశించారు. అందుబాటులో ఉన్న లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. రాబోయే ఏడాదిన్నర కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా మూడు విడతల్లో భూముల రీసర్వే ప్రక్రియను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఈ మేరకు జిల్లా కలెక్టర్లు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్నారు. రీసర్వే జరిగే సమయంలో సంబంధిత గ్రామాల రైతులకు ముందుగానే సమాచారం అందించాలని, స్థానిక రైతుల సమక్షంలోనే సర్వే ప్రక్రియ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. రైతులకు ముందస్తుగా నోటీసులు జారీ చేయడంతో పాటు అవసరమైన కౌన్సెలింగ్ నిర్వహించాలని తెలిపారు. సర్వే నివేదికల పై అభ్యంతరాలు ఎలా సమర్పించాలి, ఎక్కడ సమర్పించాలి, ఏ విధంగా పరిష్కరించబడతాయి అనే అంశాలపై ప్రజలకు ముందుగానే డప్పు చాటింపు తదితర పద్ధతుల ద్వారా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. రీసర్వే పూర్తయిన గ్రామాల్లో ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించేందుకు అవకాశం కల్పించాలని తెలిపారు. ప్రజలకు రీసర్వే వివరాలు పూర్తిస్థాయిలో తెలియజేయాలని, వచ్చిన అభ్యంతరాలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. రీసర్వే పూర్తయిన ప్రాంతాల్లో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను క్యూఆర్ కోడ్‌తో అందించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో భూముల సర్వే వివరాలు, రికార్డులు కచ్చితత్వంతో ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అసైన్డ్ భూములకు సంబంధించి పట్టాలు అసలైనవా, నకిలీవా అనే అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని మంత్రి సూచించారు. పట్టా పొందిన వ్యక్తులే ప్రస్తుతం ఆ భూములపై ఆధీనంలో ఉన్నారా లేదా అనే విషయాన్ని నిర్ధారించాలని అన్నారు. గతంలో ఒకరికి పట్టా ఇచ్చినప్పటికీ ప్రస్తుతం మరొకరు భూమిని అనుభవిస్తున్నట్లయితే, ప్రస్తుత అనుభవదారుడు అర్హుడా కాదా అనే అంశాన్ని నిబంధనల ప్రకారం పరిశీలించాలని సూచించారు. పట్టాలో పేర్కొన్న విస్తీర్ణానికి, క్షేత్రస్థాయిలో ఉన్న భూమి విస్తీర్ణానికి మధ్య తేడాలు ఉన్నాయా అనే విషయాన్ని కూడా క్షేత్రస్థాయిలో సరిచూసుకోవాలని తెలిపారు. సాగునీటి చెరువులు, రహదారులు, కుంటలు, ఇతర అభివృద్ధి పనుల కోసం గతంలో భూసేకరణ చేసిన భూములకు సంబంధించిన సర్వే నంబర్లలో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రీసర్వే ప్రక్రియలో ఎలాంటి సమస్యలు పెండింగ్‌లో ఉండకుండా అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. రీసర్వేలో ఏ అధికారి అయినా అక్రమాలకు, అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, సస్పెన్షన్‌తో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని మంత్రి హెచ్చరించారు. ప్రజలకు భవిష్యత్తులో ఎలాంటి భూ వివాదాలు తలెత్తకుండా, రీసర్వే ప్రక్రియను నాణ్యతతో, పారదర్శకంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, జిల్లాలో తొలి విడతగా నిర్వహిస్తున్న రీసర్వే ప్రక్రియను నిర్దేశిత గడువులోపు పూర్తి చేసేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని తెలిపారు. రీసర్వే ను మరింత వేగవంతంగా జరిపించేందుకు వీలుగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన రోవర్లను ఎక్కువ సంఖ్యలో సమకూర్చుకునేలా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రాజాగౌడ్, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, డీఆర్ఓ గీత, ఆర్డీఓ లు రాజేంద్ర కుమార్, విజయ కుమారి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏ.డీ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

తరాల భవిష్యత్తు కోసమే తమ్మిడికుంట పరిరక్షణ

- నాగార్జున రెండు ఎకరాల భూమి అందించారు
- మూసీ సుందరీకరణ కాదు.. పునరుజ్జీవమే లక్ష్యం
- త్వరలో తొలి దశ పనులు ప్రారంభం: సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ స్టేట్ బ్యూరో, నవంబర్ 11 (విజన్ ఆంధ్ర): కొంతమందికి నష్టం జరిగినా, భావితరాల భవిష్యత్తు కోసం తమ్మిడికుంట చెరువును పరిరక్షించామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తెలిపారు. ఆక్రమణలతో 14 ఎకరాలకు కుంచించుకుపోయిన చెరువును 30 ఎకరాలకు విస్తరించామని చెప్పారు. మంగళవారం చెరువు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, రెండు ఎకరాల భూమిని అందించి సహకరించిన సినీ నటుడు అక్కినేని నాగార్జునను అభినందించారు. సినిమాల్లోనే కాకుండా నిజ జీవితంలోనూ ఆయన హీరోగా నిలిచారని కొనియాడారు. హైదరాబాద్‌లో ఒకప్పుడు 1,372 చెరువులు ఉండగా, వివిధ కారణాలతో సుమారు సగం కనుమరుగయ్యాయని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. చెరువుల ఆక్రమణల వల్లే వర్షాకాలంలో కాలనీలు జలమయమవుతున్నాయని పేర్కొంటూ, వాటి పరిరక్షణకు అందరూ సహకరించాలని కోరారు. ఒకప్పుడు హైదరాబాద్‌ను వరదల నుంచి కాపాడిన మూసీ నది ప్రస్తుతం కాలుష్య కోరల్లో చిక్కుకుందని రేవంత్ రెడ్డి తెలిపారు. మూసీ కాలుష్యంతో నల్లగొండ జిల్లా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. మూసీ సుందరీకరణ కంటే పునరుజ్జీవనమే ప్రభుత్వ లక్ష్యమని, త్వరలో తొలి దశ పనులు ప్రారంభిస్తామని ప్రకటించారు. ఈ ప్రాజెక్టు వల్ల ఎవరికీ అన్యాయం జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. తమ్మిడికుంటను పర్యాటక, వినోద కేంద్రంగా తీర్చిదిద్ది లేక్ ఎకానమీని అభివృద్ధి చేస్తామని సీఎం తెలిపారు. చెరువు పరిసరాల్లో భద్రతా చర్యలు చేపట్టాలని పోలీసులను ఆదేశించారు. జమ్మి చెట్టును నాటి దసరా వేడుకలకు చెరువులను వేదికలుగా మార్చాలని సూచించారు. వర్క్ ఫ్రమ్ హోమ్‌కు బదులుగా వర్క్ ఫ్రమ్ తమ్మిడికుంట అనే స్థాయిలో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని సరదాగా వ్యాఖ్యానించారు.

కల్వకుర్తిలో క్రీడా సందడి.. ఉమ్మడి పాలమూరు జిల్లా స్థాయి పోటీలు ఘనంగా ప్రారంభం!

560 మంది విద్యార్థులు.. 6 రోజుల పాటు క్రీడా సమరం!

తెలంగాణ స్టేట్ బ్యూరో, కల్వకుర్తి, నవంబర్ 11 (విజన్ ఆంధ్ర): ఉమ్మడి పాలమూరు జిల్లా జిల్లా స్థాయి క్రీడా పోటీలు నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలికల పాఠశాలలో బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. పాఠశాల మైదానం మొత్తం క్రీడా సందడితో నిండిపోయింది. ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులతో మైదానం కళకళలాడింది. బ్యాండ్ మేళం, విద్యార్థుల మార్చ్ ఫాస్ట్, క్రీడా జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభోత్సవం అత్యంత ఆకర్షణీయంగా సాగింది.

ప్రముఖుల సమక్షంలో ఘన ప్రారంభం

కార్యక్రమానికి నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ రత్నమాల, వైస్ చైర్మన్ షాన్వాస్ ఖాన్, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ ముఖ్య అతిథులుగా పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ముందుగా పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నాగమణి, పీడీ సింధూజ ఎమ్మెల్యే, ఎంపీకి ఘనంగా స్వాగతం పలికారు. పాఠశాల విద్యార్థినులు పూలతో, సాంప్రదాయ పద్ధతిలో అతిథులకు స్వాగతం చెప్పారు. చిన్నారుల నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. పాఠశాల మైదానంలో ఎమ్మెల్యే






కసిరెడ్డి నారాయణరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలకు సంబంధించిన జెండాలను ఎగురవేశారు. క్రీడా జ్యోతిని వెలిగించగానే విద్యార్థులు పెద్ద ఎత్తున చప్పట్లు కొట్టి హర్షం వ్యక్తం చేశారు. ఆకాశంలోకి బెలూన్లు వదలడంతో ప్రారంభోత్సవం మరింత అందంగా మారింది.

చదువుతో పాటు ఆటలు కూడా అవసరం – ఎంపీ, ఎమ్మెల్యే

విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ భవిష్యత్తులో చదువుతోపాటు ఆటలు కూడా అవసరమని తెలిపారు. చదువు మాత్రమే జీవితం కాదని, ఆటలు శరీరానికి ఆరోగ్యాన్ని, మనసుకు ఉత్సాహాన్ని ఇస్తాయని ఎంపీ మల్లు రవి అన్నారు. క్రీడల్లో గెలవడం, ఓడిపోవడం సహజమని, ఓడిపోయినప్పుడు నిరాశ చెందకుండా మళ్లీ ప్రయత్నించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా ఎంతో మంది గొప్ప క్రీడాకారులు వచ్చారని, మీలో కూడా అలాంటి ప్రతిభ ఉందని ఆయన అన్నారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ క్రీడలు పిల్లల్లో క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. కల్వకుర్తి వంటి చిన్న పట్టణంలో ఇంత పెద్ద జిల్లా స్థాయి పోటీలు జరగడం గర్వకారణమని ఆయన అన్నారు. ఈ పాఠశాలలో చదివే విద్యార్థులే కాకుండా జిల్లా వ్యాప్తంగా వచ్చిన విద్యార్థులకు ఇది మంచి అవకాశమని ఆయన చెప్పారు.

విద్యార్థులతో కలిసి ఆడిన ప్రజా ప్రతినిధులు

ఈ కార్యక్రమంలో అత్యంత ఆకర్షణీయమైన ఘట్టం ప్రజా ప్రతినిధులు విద్యార్థులతో కలిసి ఆటలు ఆడటం. విద్యార్థులతోపాటు వాలీబాల్, కబడ్డీ, ఒంటి క్రీడలను ఆడి విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఎంపీ, ఎమ్మెల్యే స్వయంగా



మైదానంలోకి దిగి వాలీబాల్ ఆడటంతో విద్యార్థులు కేరింతలు కొట్టారు. కబడ్డీలో కూడా వారు పాల్గొని విద్యార్థులతో సరదాగా ఆడారు. "సార్, మీరు కూడా ఆడతారా?" అని విద్యార్థులు ఆశ్చర్యపోగా, "మేము కూడా మీలాగే స్కూల్లో ఆడిన వాళ్లమే" అని నవ్వుతూ సమాధానం చెప్పినట్లు తెలుస్తోంది. దీంతో మైదానంలో నవ్వులు, కేరింతలు మిన్నంటాయి. ప్రజా ప్రతినిధులు ఇలా విద్యార్థులతో కలిసి ఆడటం చూసి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా సంతోషం వ్యక్తం చేశారు. ఇది పిల్లలకు ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తుందని వారు అన్నారు.

560 మంది విద్యార్థులు.. 6 రోజుల క్రీడా సమరం

ఈ పాఠశాలలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 560 మంది విద్యార్థులు పాల్గొననున్నారు. ఈ క్రీడలు ఆరు రోజులపాటు కొనసాగనున్నాయి. మొదటి రోజు కేవలం ప్రారంభోత్సవం చేసుకుని వాలీబాల్, కబడ్డీ, టెన్నికాయిట్ క్రీడలను ఆడడం జరిగింది. మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల నుంచి విద్యార్థులు ఈ పోటీలకు వచ్చినట్లు తెలుస్తోంది. వాలీబాల్, కబడ్డీ, టెన్నికాయిట్‌తో పాటు రాబోయే రోజుల్లో ఖో ఖో, అథ్లెటిక్స్, లాంగ్ జంప్, హై జంప్, రన్నింగ్ వంటి అనేక క్రీడలు జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మొదటి రోజు జరిగిన వాలీబాల్, కబడ్డీ పోటీల్లో విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. టెన్నికాయిట్‌లో బాలికలు అద్భుతంగా ఆడి అందరినీ ఆకట్టుకున్నారు. ప్రతి మ్యాచ్‌లోనూ విద్యార్థులు గెలవాలనే పట్టుదలతో ఆడటం చూసి ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు.

పాఠశాలలో అన్ని ఏర్పాట్లు

పోటీల కోసం పాఠశాల యాజమాన్యం అన్ని ఏర్పాట్లు చేసింది. దూర ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులకు వసతి, భోజన సదుపాయాలు కల్పించారు. మైదానాన్ని చక్కగా తీర్చిదిద్దారు. వైద్య సదుపాయాలు కూడా అందుబాటులో ఉంచారు. ప్రిన్సిపాల్ డాక్టర్ నాగమణి, పీడీ సింధూజ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పోటీలను విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నారు. క్రీడల్లో గెలిచిన విద్యార్థులకు రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్లే అవకాశం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఆరు రోజుల పాటు కల్వకుర్తి పట్టణం క్రీడా సందడితో నిండిపోనుందని స్థానికులు అంటున్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.